ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

21-4-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 80, పేజీలు : 12 వెల : 6.50


అన్నాడిఎంకె ప్రధాన కార్యదర్శిగా పళనిసామికి ఇసి గుర్తింపు

ప్రపంచానికి బుద్ధుని బోధనలే మార్గదర్శకం: ప్రధాని

# మెరుగైన అంగన్‌వాడీ కేంద్రాలు

● చిన్నారుల భవిష్యత్తుకు దిక్సూచులుగా రూపకల్పన ● ఈ స్కూళ్లనుంచే వారి విద్యకు పునాది ● ప్రతి కేంద్రంలో గ్రోత్ మానిటరింగ్ ఎక్విప్‌మెంట్: సిఎం జగన్



**విజయవాడ,ఏప్రిల్20,ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీలు చిన్నారులకు భవిష్యత్తు దిక్సూచులుగా రూపొందించినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. చిన్న వయస్సు లోనే పిల్లలు అత్యున్నత,నాణ్యమైన విద్యా అవగాహనకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈక్రమంలోనే రాష్ట్రంలోని అంగన్‌వాడీలను ఫౌండేషన్ స్కూళ్లగా రూపొందించామన్నారు. ఈ క్రమంలో 10వేలకుపైగా అంగన్‌వాడీల్లో మౌలిక సదుపాయాలు, విద్యాంశాలను అందుబాటులోకి తీసుకుని రావడంతో పాటుగా శాశ్వత భవనాలుండే విధంగా చర్యలు చేపట్టామన్నారు.సుమారు 45వేల అంగన్‌వాడీ కేంద్రాలను ప్రాధాన్యతాక్రమంలో అన్ని పనులను ముందుకుకెళ్లాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు.

రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్తి స్థాయి సిబ్బంది కావాలన్నారు.ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పోస్టులను భర్తీ చేయాలన్నారు. మహిళాభివృద్ధి,శిశుసంక్షేమంపై సిఎం జగన్ తన మజిలీ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచి పిల్లలకు తెలుగు, ఇంగ్లీషు మాధ్యమాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా వారికి విద్య అందాలన్నారు.వర్తమాన సమాజంలో అంగన్‌వాడీ విద్యార్థులు ప్లే స్కూళ్లలో చదివే స్టూడెంట్స్ కన్నా మంచి అవగాహన కలిగి వుండాలన్నారు.వారికి తదనుగుణంగా పాఠ్యంశాలు అందుబాటులో ఉంచాలన్నారు.అంగన్‌వాడీలపై అధికారుల, ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ ఉండాలన్నారు. పర్యవేక్షణ అనగానే పెత్తనం కాదని,ఆ కేంద్రాల్లో ఎటువంటి అవసరతలు ఉన్నాయో గుర్తించాలన్నారు.ఏయే సదుపాయాలు ఉన్నాయి?, కల్పించాల్సినవి ఏమిటీ? అన్న దానిపై గ్రామ సచివాలయాల ద్వారా సమాచారం తెప్పించుకోవాలన్నారు. ఫ్యాన్లు, లైట్లు, ఫర్నిచర్, టాయిలెట్లు ఇలాంటి సౌకర్యంపై సమాచారం తెప్పించుకోవాలన్నారు. కీలకంగా మంచినీటి అవసరతలపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రాల్లో చేపట్టాల్సిన పనులపై ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు.వాటిని తనకు నివేదికగా పంపాలన్నారు.పిల్లల ఎదుగుదలను పర్యవేక్షించే పరికరాలను అంగన్‌వాడీల్లో ఉంచుకోవాలన్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో గ్రోత్‌మానిటరింగ్ ఎక్విప్‌మెంట్‌ను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. మహిళా శిశు సంక్షేమశాఖలో పనితీరుపై పర్యవేక్షణ అవసరమన్నారు.పిల్లల్లో,బాలింతలు, చూలింతల్లో, ఇతర గ్రామీణ శ్రామిక స్త్రీలల్లో విరివిగా ఉండే రక్తహీనత సమస్యను పూర్తిగా నియంత్రించే దిశలో చర్యలుండాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్య ≫2



మంత్రివర్గ ఉపసంఘం భేటీలో మంత్రులు ధర్మాన, బొత్స, పెద్దిరెడ్డి

# భూ హక్కు పరిరక్షణ 2వేల గ్రామాల్లో పూర్తి

మంత్రివర్గ ఉపసంఘం సమీక్ష

పాల్గొన్న మంత్రులు ధర్మాన, బొత్స, పెద్దిరెడ్డి

ఏ రాష్ట్రంలోనూ ఇంత భారీగా భూసర్వే చేపట్టలేదన్న మంత్రులు

**విజయవాడ,ఏప్రిల్20,ప్రభాతవార్తప్రతినిధి:** జగనన్న శాశ్వత భూ హక్కు పరిరక్షణ మొదటిదశ కార్యక్రమం రెండువేల గ్రామాల్లో పూర్తి కావొచ్చింది.ఈ గ్రామాల్లో సిఎం జగన్ ఆదేశాలకనుగుణంగా మే నెలల్లో హక్కుదారులకు సంబంధిత పత్రాలను అందిస్తారు.జగనన్న శాశ్వత భూహక్కు,భూరక్షణ అమలుపై మంత్రివర్గ ఉప సంఘం (కేబినేట్ సబ్ కమిటీ) ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ కమిటీలో మంత్రులు ధర్మాన ప్రసాదరావు,బొత్స సత్యనారాయణ,పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సభ్యులుగా ఉన్నారు. సచివాలయంలో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు,భూరక్ష ,సమగ్రభూసర్వే పథకంపై ఏర్పాటైన ఈ కమిటీ గురువారం సమావేశమైంది.మంత్రులతో పాటు ప్రభుత్వ ముఖ్య సలహదారులు అజేయ్‌కల్లం ఈ సమావేశంలో పాల్గొన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన ఉన్నత ≫2



## ఆర్మీ ట్రక్కుపై గ్రెనేడ్ దాడి

మంటల్లో చిక్కుకొని ఐదుగురు సైనికులు మృతి

పూంఛ్‌లో ఉగ్ర కుట్ర

**శ్రీనగర్, ఏప్రిల్ 20:** జమ్ముకాశ్మీర్‌లోని పూంచ్ సెక్టార్‌లో హైవేపై వెళుతున్న మిలిటరీ వాహనంపై ఉగ్రవాదులు దాడులుచేయడంతో ఐదుగురు సైనికులు చనిపోయారు. ఉగ్రవాదులు గ్రేనేడ్లువిసిరి వాహనాన్ని దగ్ధంచేయడం వల్లనే ఐదుగురు సైనికులు చనిపోయినట్లు ఆర్మీ అధికారులు చెపుతున్నారు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో భీంబర్‌గాలి ప్రాంతంలో ఈ గ్రేనేడ్లు విసిరారని, వెను వెంటనే ఆర్మీట్రక్కు మంటల్లో చిక్కుకున్నది. ఈ మంటల్లోనే ఐదుగురు సైనికులు చనిపోయినట్లు ఆర్మీ ఉన్నతాధికారులు తెలిపారు. గుర్తుతెలీని మిలిటెంట్లు ఆర్మీవాహనాన్ని దగ్ధంచేసారని, భారీ వర్షం సాకుగా తీసుకుని తక్కువస్థాయిలో వాతావరణం కనిపిస్తున్నందున ఇదే అదునుగా ఉగ్ర మూకలు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తేలింది. ఉగ్రవాదులు గ్రేనేడ్లు విసరడంవల్లనే ఆర్మీట్రక్కు మంటల్లో దగ్ధం అయిం ≫2

అధికారంలోకి రాగానే

# వెలిగొండ పూర్తి చేస్తా

మార్కాపురం జిల్లా ఇచ్చి పశ్చిమప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతా: టిడిపి అధినేత చంద్రబాబు



**ఒంగోలు, ఏప్రిల్ 20, ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి అధికారంలోకి రాగానే వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి కరువును పారద్రోలి సస్యశ్యామలం చేస్తామని టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టంచేశారు. ఎస్‌వీకేపీ కళాశాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. పశ్చిమ ప్రాంత ప్రజలు కరువుకాటకాలతో అల్లాడిపోతున్నారని అటవీశాఖ అనుమతి తీసుకువచ్చి 1996లో వెలుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. టిడిపి హయాంలో 95శాతం పనులు పూర్తయ్యాయని, ఆతరువాతవచ్చినప్రభుత్వాలు వెలుగొండను పట్టించుకోలేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామన్న వైఎస్సార్సీ ప్రభుత్వం నాలుగేళ్లు గడుస్తున్నా పనుల్లో పురోగతి లేదన్నారు. పశ్చిమ ప్రాంత ప్రజల ఓట్లు దండుకుని హామీ ఇచ్చిన వెలుగొండ ప్రాజెక్టును గాలికొదిలేశారని అన్నారు. ప్రాజెక్టును పూర్తిచేయలేని దద్దమ్మ ప్రభుత్వం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వమని, తాను అధికారంలోకి వచ్చిన ఏడాది లోపు నీరిచ్చి శాశ్వితంగా కరువు పారద్రోలతామన్నారు. గుక్కెడుమంచినీటి కోసం అల్లాడిపోతున్న పశ్చిమ ప్రాంత ప్రజలకు వెలుగొండ ప్రాజెక్టు వరప్రదాయిని అని అన్నారు.

నీటిసౌకర్యంఉంటే పరిశ్రమలు వస్తాయని, తద్వారా ఆదాయ వనరులు పెంచుకోవడం ద్వారా సంపన్నులు కాగలరని అన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడిన మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తామని ఇక్కడ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడం తన కర్తవ్యంగా భావిస్తున్నానని అన్నారు. పశ్చిమ ప్రాంత ప్రజల మధ్య జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరుపుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని, పశ్చిమప్రాంత ప్రజల రుణం తీర్చుకోలేనన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వంతో రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని అన్నారు. తన హయాంలో 64వేల కోట్లతో 25ప్రాజెక్టులు పూర్తి చేయడం వల్ల ఆంధ్రరాష్ట్రం కొంతమేరకు తాగునీటిసౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. సైకో జగన్‌మోహన్‌రెడ్డి పిచ్చోడిచేతిలో రాయిమాదిరిగా ఉందని, ఆ రాయిని ఎటువిసురుతాడో తెలియని అయోమయంలో ఉన్నారని అన్నారు. నాలుగేళ్లుగా రాజధాని మూడు ముక్కలాటతో సరిపెట్టాడని, రాజధాని లేకపోవడం సిగ్గుచేటనిఅన్నారు. తనహయాంలో అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవడం జరిగిందని, పిక్క శంకరయ్య పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని అన్నారు. రానున్న ఎన్నికల్లో పిక్కశంకరయ్యను చిత్తుచిత్తుగా ఓడించి శాశ్వితంగా ఇడుపులపాయకు పంపడం ఖాయమని అన్నారు. బోగాపురం, బందర్ ఏయిర్ ఫోర్టులకు తాను శంకుస్థాపన చేస్తే తిరిగి వాటికి మళ్లీశంకుస్తాపన చేస్తూ ప్రజలను ≫2



సిఎం జగన్‌తో భేటీ అయిన ఉద్యోగ సంఘాల నాయకులు

# డిఎ బకాయిలపై ఈ నెలలోనే జీవో

ప్రభుత్వ ఉద్యోగులకు సిఎం జగన్ హామీ


**విజయవాడ,ఏప్రిల్20,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగుల డిఎ బకాయిలపై ఏప్రిల్ నెలలోనే జీవో జారీచేస్తామని సిఎం జగన్ హామీఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి ఈ విషయం స్పష్టం చేసారు.ఉద్యోగుల సమస్యలను విన్నవించి పరిష్కరించే దిశలో చర్యలను తీసుకోవాలని సిఎం జగన్ కలుసుకుని అభ్యర్థించామన్నారు. పెండింగ్ డిఎలు విడుదల చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఉద్యోగుల సాధారణ బదిలీలకు కుడా అనుమతించాలని కోరామని తెలిపారు,ఇప్పటికే ప్రోబేషన్ పూర్తి చేసుకున్న గ్రామవార్డు సచివాలయ ఉద్యోగులకు బదిలీ ఉత్తర్వులు ఇవ్వాల్సిందిగా విజప్తి చేసినట్లు స్పష్టం చేసారు. ≫2



## రాహుల్‌కు మరో షాక్

పరువు నష్టం కేసులో స్టే పిటిషన్ కొట్టివేత

**గాంధీనగర్, ఏప్రిల్ 20:** గుజరాత్ కోర్టులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఎదురు దెబ్బ తగిలింది. పరువు నష్టం కేసులో తనకు విధించిన శిక్షను నిలిపివేయాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సూరత్ సెషన్స్ గురువారం కోర్టు కొట్టివేసింది. దీంతో ఇదే కేసులో రాహుల్ గాంధీ గుజరాత్ హైకోర్టును ఆశ్రయించనున్నారు. కాగా 2019 కర్ణాటక ఎన్నికలసమయంలో ప్రధాని మోడీ ఇంటిపేరుపైవివాదాస్పద వ్యాఖ్యలు ≫2



## ఒక్క రోజులో 12 వేలు పైగా కొత్త కేసులు

మరో 40 మంది మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 20:** దేశంలో కరోనా కొత్త కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 12,591 మందికి కరోనాసోకినట్లు తేలింది. ఎనిమిదినెలల నాటి గరిష్టస్థాయిలో కేసులు నమోదయ్యాయి. దీనితో కరోనా క్రియాశీలకేసులు 65,286కి పెరిగాయని కేంద్ర ఆరోగ్యశాఖ బులిటెన్‌లో వెల్లడించింది. మరణాలుకూడా 40వరకూ నమోదయ్యాయి. అత్యధికంగా 11 మంది కేరళలో చనిపోయారు. దీనితో మరణాల సంఖ్యకూడా 5,31,230కి పెరిగాయి. ప్రస్తుతం దేశంలో కరోనా కేసులు 4.48 కోట్లకు పెరిగినట్లు ఆరోగ్య ≫2



## పిఎస్‌ఎల్‌వి సి-55 రాకెట్ ప్రయోగానికి సర్వం సిద్ధం

కోర్ అలాన్ తరహాలో 16వ ప్రయోగం

ఇది పరిశోధనాత్మక ఉపయోగ రాకెట్ ప్రయోగం

నేటి మధ్యాహ్నం నుంచి కౌంట్‌డౌన్

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ రాకెట్ల అనుసంధానంలో సమాంతర ఇంటిగ్రేషన్ ప్రక్రియ ప్రారంభించిన తర్వాత తొలి రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ థవన్ అంతరిక్ష కేంద్రం ఇందుకు వేదికయ్యింది. షార్‌లోని ఫస్ట్ లాంచ్ ప్యాడ్ నుంచి ఈ నెల 22న మధ్యాహ్నం 2.19 గంటలకు పిఎస్‌ఎల్‌వి సి-55 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఇందుకు సంబంధించి శుక్రవారం మధ్యాహ్నం 12.49 గంటలకు కౌంట్ డౌన్ ప్రారంభించనున్నారు. గురువారం షార్‌లో లాంచ్ రిహార్సల్స్ వంటివి విజయవంతంగా పూర్తి చేశారు. సింగపూర్ ఉపగ్రహాల ప్రయోగం కారణంగా ఆ దేశానికి చెందిన శాస్త్రవేత్తలు, ఇస్రో శాస్త్రవేత్తలు షార్‌లో ఉండి ఈ రాకెట్ ప్రయోగ ఏర్పాట్లలో పాలుపంచుకుంటున్నారు. శ్రీహరికోట నుంచి పదేపదే రాకెట్లు ప్రయోగించుకోవడానికి సమాంతర ఇంటిగ్రేషన్ ప్రక్రియను ప్రస్తుతం మొదలుపెట్టారు.

మునుపటి ప్రయోగాల మాదిరి కాకుండా పిఎస్‌ఎల్‌వి రాకెట్‌లోని వివిధ దశలను అనుసంధానం చేసి ఏకీకృతం చేయడానికి ఉపయోగించిన ప్యారలల్ ఇంటిగ్రేషన్ ప్రాసెస్ పిఎస్‌ఎల్‌వి సి-55 నుంచే కొనసాగుతోంది. పిఎస్‌ఎల్‌వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటి అనే నూతన అనుసంధాన భవనాన్ని షార్‌లో నిర్మించారు. అక్కడ రాకెట్‌లోని మొదటి మరియు రెండవ దశలను అనుసంధానం చేశారు. గతంలో ఈరాకెట్‌లోని నాలుగు ≫2

# హత్యా! గుండెపోటా?

వివేకా హత్యకేసును గుండెపోటుగా చిత్రించిందెవరని ప్రశ్నించిన సిబిఐ

అవినాష్‌రెడ్డిని మళ్లీ 8 గంటలపాటు ప్రశ్నించిన అధికారులు

అతడికి ముందస్తు బెయిలు వద్దంటూ 'సుప్రీం'ను ఆశ్రయించిన సునీత

కొనసాగిన భాస్కరరెడ్డి, ఉదయ్ రెడ్డి విచారణ




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఏప్రిల్20:** వివేకానందరెడ్డి హత్యకేసును గుండెపోటుగా చిత్రీకరించింది ఎవరు అంటూ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డిని గురువారంనాడు సిబిఐ 8 గంటల పాటు విచారించినట్లు సమాచారం.సిబిఐ అధికారులు హైదరాబాద్‌లో అవినాశ్‌రెడ్డిని రెండు రోజు కూడా విచారించారు. ఎంపీ నుంచి ఏయే విషయాలు రాబట్టాలన్న దానిపై సిబిఐ అధికారులు ఇప్పటికే ప్రశ్నావళిని రూపొందించుకున్నారు. బుధవారం కొన్ని ప్రశ్నలు అడగ్గా, గురువారం వాటికి కొనసాగింపుగా మరిన్ని ప్రశ్నలు సంధించింది. అందులో వివేకా హత్య కేసును గుండెపోటుగా చిత్రీకరించింది ఎవరు అనే ప్రశ్నను ప్రధానంగా సంధించినట్లు తెలుస్తోంది. ఓవైపు సిబిఐ కస్టడీలో భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి విచారణ... మరోవైపు దస్తగిరిని అప్రూవర్‌గా అనుమతించొద్దని సహ నిందితులు... ఎర్రగంగిరెడ్డి బెయిల్ పిటీషన్ రద్దుపై సిబిఐ దాఖలు చేసిన పిటీషన్లపై తెలంగాణ హైకోర్టులో ఇరు వర్గాల వాదన... ఇంకో వైపు అవినాష్‌రెడ్డికి ముందస్తు బెయిల్ ఇవ్వకూడదని సుప్రీంకోర్టును ఆశ్రయించిన వైఎస్ వివేకానంద కూతురు సునీత... ఇలా వివేకా హత్యకేసులో అనూహ్య పరిణామాలు గురువారం మరింత వేగంగా చోటు చేసుకున్నాయి. వివేకా హత్య కేసును త్వరగా ముగించాలన్న సిబిఐ సిట్... తనదైన శైలిలో దూకుడు ప్రదర్శిస్తోంది. దస్తగిరిని అప్రూవర్‌గా మార్చవద్దని భాస్కర్‌రెడ్డి,కృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. పిటీషన్‌పై విచారణ జూన్ మూడోవారానికి వాయిదావేసిన న్యాయ మూర్తి.... కౌంటర్ దాఖలుచేయాలని దస్తగిరికి నోటీ సులు ఇచ్చింది. ఎర్రగంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలన్న సిబిఐ పిటీషన్‌పై విచారణను తెలంగాణ హైకోర్టు ఈనెల 25కి వాయిదా వేసింది. వివేకా హత్య కేసులో గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని సిబిఐ పిటీషన్ దాఖలు చేయగా, సిబిఐ తరఫున ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నాగేంద్ర,అనిల్ వాదనలు వినిపించారు. గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని తెలంగాణ హైకోర్టును కోరిన సిబిఐ... వివేకా హత్య కేసులో గంగిరెడ్డి కీలకం అని తెలిపింది. హత్యకు కుట్ర చేయడంతో పాటు హత మార్చడంలో గంగిరెడ్డిది కీలక పాత్ర అని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ చార్జిషీట్ వేయనందునే గంగిరెడ్డికి బెయిల్ వచ్చిందని సిబిఐ తరఫు న్యాయవాదులు వాదించారు. దర్యాప్తు కీలక దశలో ఉన్నందున గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని కోర్టును కోరారు. హత్య వెనుక దాగి ఉన్న భారీ కుట్రను ఛేదించేందుకు దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. ఇక... గంగిరెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది శేషాద్రి నాయుడు తన వాదనలు వినిపిస్తూ అన్నీ పరిశీలించాకే ఎపి హైకోర్టు బెయిల్ రద్దుకు నిరాకరించిందని అన్నారు. సాక్షులను ప్రభావితంచేసే అవకాశాలు ఉన్నాయన్న అనుమానంతో బయిల్ రద్దు చేయడం తగదని అన్నారు. గంగిరెడ్డి బెయిల్ రద్దు ≫2



గురువారం న్యూఢిల్లీలో జరిగిన ప్రపంచ బౌద్ధ సమ్మేళనంలో ఆచార్యులకు అభివాదం చేస్తున్న ప్రధాని మోదీ

# 2వేల గ్రామాల్లో పూర్తి

≫ స్థాయి సమీక్షలో దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్దస్థాయిలో సర్వే చేపట్టడం లేదని మంత్రులు అభిప్రాయపడ్డారు. సిఎం జగన్ ఆదేశాలకు తమ ప్రభుత్వం ఈ పథకానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుంద న్నారు. ప్రజలకు అత్యంత ఉపయోగకరమైన కార్యక్రమం అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటి టాంపర్ చేయలేని విధంగా పత్రాలు అందిస్తున్నామన్నారు. ఇది ఇప్పటి వారికే కాకుండా భవిష్యత్తు తరాల వారికి కూడా చాలా ఉపయోగపడుతుందన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలమేరకు సర్వే ప్రక్రియను పూర్తి చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జాప్యానికి తావులేకుండా కావాల్సిన సాంకేతిక పరికరాలు తెప్పించుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు. రెవెన్యూ శాఖ పరిధిలో తొలి దశలో చేపట్టిన 2000 గ్రామాల సర్వే ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే చాలా వరకు పత్రాల పంపిణీ జరుగుతోందని అధికారులు వివరించారు. మే 20 నాటికి సర్వే రాళ్లు వేసే పనితో పాటు అన్ని రకాలు సర్వే ప్రక్రియ పూర్తిచేయాలని మంత్రులు ఆదేశించారు. సర్వే పూర్తయిన తరువాత సరిహద్దుల వద్ద వేసేందుకు 31 లక్షల సర్వే రాళ్లను సిద్ధం చేసామన్నారు. తరువాత జరిగే సర్వేకి రాళ్ల కొరత లేకుండా జాగ్రత్తలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైనంతమేర రోవర్లను అర్డరింగ్ చేయాలని సూచించారు. దీనివల్ల అనుకున్న సమయానికే సర్వే ప్రక్రియ పూర్తయ్యే విధంగా చర్యలుండాలన్నారు. భూహక్కుదారుల తరతరాలు పాటు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఈ పథకం సహకరిస్తుందన్నారు.

## వివేకా హత్యకేసులో అప్రూవర్
# దస్తగిరికి భద్రత పెంపు

**కడప, ఏప్రిల్ 20 ప్రభాతవార్త బ్యూరో :** మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యకేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరికి భద్రత పెంచారు. ప్రస్తుతం ఉన్న వన్ ప్లస్ టూ భద్రత స్థానంలో వన్ ప్లస్ ఫైవ్ రక్షణ కల్పించారు. తనకు ప్రాణహాని ఉందని దస్తగిరి బుధవారం ఎస్పీ అన్బురాజన్‌ను కలసి భద్రత పెంచాలని కోరారు. ఇందుకు స్పందించిన పోలీసు యంత్రాంగం దస్తగిరికి భద్రత పెంచారు. కడప ఎంపి వై.ఎస్.అవినాష్‌రెడ్డి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నుంచి తనకు ప్రాణహాని ఉందంటూ ఇటీవల మీడియా ఎదుట చెప్పడంతో పాటు భద్రత పెంచాలని అటు సిబిఐని ఇటు జిల్లా ఎస్పీని కోరిన నేపథ్యంలో దస్తగిరికి అదనపు భద్రత కేటాయించడం ప్రాధాన్యత సంతరించుకొంది. సిఎం, ఎంపిపై ఆరోపణలు చేయడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

# మెరుగైన అంగన్‌వాడీ కేంద్రాలు

≫ క్రమం జరగాలన్నారు. సంపూర్ణ పోషణ కింద పౌష్టికాహారం పంపిణీ ప్రక్రియకు సంబంధించి సమర్థవంతమైన ఎసిఓపీ రూపొందించాలని సిఎం జగన్ ఆదేశించారు. పెన్షన్లు ఎంత పకడ్బందీగా పంపిణీ చేస్తున్నామో, సంపూర్ణ పోషణ్ పంపిణీ కూడా అంతే సమర్థవంతంగా చేయాలన్నారు. క్రమం తప్పకుండా అంగన్‌వాడీలపై పర్యవేక్షణ ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలిస్తూ అక్కడి పరిస్థితులను మెరుగుపర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ సూపర్ వైజర్లు మెరుగైన పనితీరును మెరుగుపర్చుకోవాలన్నారు. కేంద్రాల పనితీరుపై వారికి ఒక అవగాహన ఉండాలన్నారు. పనితీరుపై కచ్చితమైన పర్యవేక్షణ, అక్కడి పిల్లలు ఎలా స్పందిస్తున్నారనే అంశాలపై దృష్టిని పెట్టాలన్నారు. సూపర్‌వైజర్లపైన కూడా పర్యవేక్షణ అవసరమన్నారు. అధికారులు వారి పనివిధానం, ప్రగతిపై ఆరా తీయడంతో పాటుగా, అంగన్‌వాడీలపై నివేదికలు తెప్పించుకోవాలన్నారు. అంగన్‌వాడీల్లో నాడు, నేడు పనులు లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి కావాలన్నారు. బాల్య వివాహాలను పూర్తి స్థాయిలో నియంత్రించాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామాలకు అనుగుణంగా ఎటువంటి పోటీనైనా తట్టుకునే సృజనాత్మకత, నిపుణత చిన్నతనం నుంచే అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వరంగ విద్యాసంస్థల విద్యార్థులు అత్యున్నతస్థాయిలో నిర్వహించే కార్పొరేట్ విద్యాసంస్థలకన్నా మెరుగైన విద్యాపరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని పటిష్ఠంగా ఉంటాయన్నారు. అంగన్‌వాడీల్లో నాడు, నేడు కార్యక్రమం విషయంలో అధికారులు అత్యంత అంకితభావంతో వ్యవహరించాలన్నారు. రక్తహీనత, పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలు 6 నుండి 72 నెలలలోపు పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామని, చదువు, ఆరోగ్యంలో బలహీనులుగా ఉండకూడదనే ఈ పథకాలు తీసుకువచ్చామన్నారు. గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడిపాలు, అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గుడ్డు అందజేస్తారు. టేకోహోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల వేరుసెనగ చిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్ధిదారులపై నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87.12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రు.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6 నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేకోహోమ్ న్యూట్రిషనల్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు. ఒక్కొక్కరిపై నెలకు రు.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్‌ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రు.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా 47,287 అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలుచేస్తున్నామన్నారు. 5.80లక్షలమంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అన్నం, పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగుడ్డు సరఫరా చేస్తారు. టేకోహోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుసెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారు.అంగన్‌వాడీల్లో కొత్తగా ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేసామన్నారు. అంగన్‌వాడీల్లో పిల్లలకు ఇచ్చే ఆహారంలో నాణ్యత, పౌష్టికత విషయంలో కచ్చితంగాఉండాలని సిఎం జగన్ అధికారులకుఆదేశించారు. ఈ సమావేశంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ మంత్రి కెవి ఉషశ్రీచరణ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, ఆర్థికశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కెవివి సత్యనారాయణ, పాఠశాల విద్యాశాఖ కమిషనర్(మౌలిక సదుపాయాలు) కాటమనేని భాస్కర్ ఏపీ స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ లిమిటెడ్ విసి అండ్ ఎండీ వీరపాండియన్, ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ ఎండీ అహ్మద్‌బాబు, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ ఎం.విజయ సునీత ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గ్రెనేడ్ దాడి

≫ దని ఆర్మీ ఉత్తరకమాండ్ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదలచేసింది.
రాష్ట్రీయ రైఫిల్స్ దళానికి చెందిన ఐదుగురు సిబ్బంది ఉగ్రవాదుల ఏరివేతకు నియమితులైన దళంలో ఉన్న సభ్యులు స్పాట్‌లోనే చనిపోయారని ఆర్మీ ప్రకటించింది. మరోసైనికుడు తీవ్ర గాయాలతో బయటపడ్డారని, వెనువెంటనే ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఉగ్రవాదుల కోసం ముమ్మర గాలింపు చర్యలుచేపట్టారు. పూంచ్‌లో జరిగిన ఈ ఘోర దుశ్చర్యలో భారత సైనికులు దుర్మరణం పాలుకావడం దురదృష్ట కరమని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌ప్రగాఢ సంతాపం ప్రకటించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్‌లు ప్రస్తుతం అక్కడి పరిస్థితిపై సమీక్షనిర్వహించారు.

## ఈ నెలలోనే జీవో

≫ సాధారణ బదిలీల్లో భాగంగా గ్రామ/ వార్డు సచివాలయాల ఉద్యోగులకు కుడా అవకాశం కల్పిస్తామని సీఎం జగన్ వాగ్దానం చేసారన్నారు. ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలరీతిలో స్పందించిన ముఖ్యమంత్రికి వెంకట్రామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# కొట్టివేత

≫ చేసిన కేసులో మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించిన విషయం విదితమే. ట్రయల్ కోర్టు ఈ కేసులో పారదర్శకంగా విచారణ చేపట్టకుండా కఠినంగా వ్యవహరించిందని, రెండేళ్ల జైలు శిక్ష విధించాల్సిన కేసు కాదంటూ రాహుల్ గాంధీ సెషన్స్ కోర్టును ఆశ్రయించారు. శిక్షను నిలిపివేయకపోతే తన ప్రతిష్టకు నష్టంకలుగుతుందని పేర్కొన్నారు. రాహుల్ పిటిషన్‌పై గత గురువారం వాదనలు విన్న అదనపు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఆర్‌పి మొగేరా తీర్పును గురువారానికి రిజర్వు చేశారు. తాజాగా రెండేళ్ల జైలు శిక్షను రద్దు చేయాలన్న రాహుల్ అభ్యర్థనను సెషన్స్ కోర్టు తోసిపుచ్చింది.



తన పుట్టినరోజు సందర్భంగా కార్యకర్తలకు ప్రసాదం వడ్డిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు

# వెలిగొండ పూర్తి చేస్తా

≫ మభ్యపెడుతున్నారనిఅన్నారు. మానవత్వం, వక్తిత్వ విలువలు లేని జగన్‌మోహన్‌రెడ్డిపై తాను పోరాటం సాగిస్తున్నాని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 108 నియోజకవర్గాల్లోని పట్టభద్రులు టిడిపి అభ్యర్థులను గెలిపించి టిడిపి జెండాను ఎగురవేశారని అన్నారు. పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం తాను నిరంతరం కష్టపడుతున్నానని స్పష్టం చేశారు. వైఎస్సార్సీ ప్రభుత్వం అరాచక పాలనసాగిస్తూ టిడిపి నాయకులను భయ భ్రాంతులకు గురిచేస్తుందని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ధ్వజమెత్తారు. వెలుగొండ ప్రాజెక్టు పనులను టిడిపి హయాంలోనే చేపట్టడం జరిగిందని, తరువాత వచ్చిన ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన ఏడాది లోపు పూర్తిచేస్తామని చెప్పిన ప్రభుత్వం నాలుగేళ్లుగా పశ్చిమ ప్రాంత ప్రజలను మభ్యపెడు తుందని, టిడిపి అధికారంలోకి రాగానే చంద్రబాబునాయుడు నీరివ్వడం ఖాయమని అన్నారు. వెలుగొండ, జిల్లా ఏర్పాటుతో పాటు పలు అంశాలపై చంద్రబాబు స్పష్టమైన హామీ ఇచ్చారు.

# హత్యా! గుండెపోటా?

≫ చేయాలన్న సిబిఐ వాదనను సునీత తరపున సీనియర్ న్యాయవాది ఎల్.రవిచందర్ సమర్థించారు. తెలంగాణ హైకోర్టులో ఈనెల 25న వాదనలు కొనసాగనున్నాయి.

**రెండో రోజు ముగిసిన విచారణ**

వైఎస్ వివేకా హత్య కేసులో భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌రెడ్డి రెండో రోజు కస్టడీ ముగిసింది. చంచల్‌గూడ జైలు నుంచి తమ కార్యాలయానికి తరలించిన సిబిఐ అధికారులు... సుమారు ఆరు గంటల పాటు విచారించారు. విచారణ ముగిసిన అనంతరం భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌రెడ్డిని తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈనెల 19 నుంచి 24 వరకు సిబిఐ అధికారులు ఈ ఇద్దరు నిందితులను తమ అదుపులోనే ఉంచుకోవచ్చు. అంటే కోఠి సిబిఐ కార్యాలయంలో నిందితులను ఉంచ సెల్‌లో ఉంచవచ్చు. కస్టడీ ముగిసిన తర్వాత అంటే 24వ తేదీన న్యాయస్థానంలో హాజరుపరిచి జైలుకు తరలించాల్సి ఉంటుంది. కానీ అనారోగ్యంతో ఉన్న భాస్కర్‌రెడ్డిని తమ వద్ద ఉంచుకోవడం శ్రేయస్కరం కాదన్న ఉద్దేశంతో ఏరోజుకారోజు జైలుకు తరలించి మళ్లీ మర్నాడు ఉదయం విచారణ కోసం సిబిఐ కార్యాలయానికి తీసుకొని రావాలని అధికారులు నిర్ణయించారు.

**సుప్రీంలో సవాలు చేసిన సునీత...**

వివేకా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్‌రెడ్డిని అరెస్ట్ చేయవద్దంటూ తెలంగాణ హైకోర్టు సిబిఐని ఆదేశించడం విషయం తెలిసిందే. ఈనెల 25న తుది తీర్పు ఇవ్వనున్నట్లు వెల్లడించగా... హైకోర్టు నిర్ణయాన్ని సునీత సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అవినాష్‌రెడ్డిని ఈనెల 25 వరకు అరెస్ట్ చేయవద్దన్న తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేస్తూ వివేకా కూతురు సునీత సుప్రీంలో పిటీషన్ దాఖలు చేశారు. అవినాష్ ముందస్తు బెయిల్ వ్యవహారంపై సుప్రీం ధర్మాసనం ముందు సునీత తరఫు న్యాయవాదులు ప్రత్యేకంగా ప్రస్తావించారు. పిటీషన్‌పై ఈనెల 21న విచారణ చేపడతామని ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం వెల్లడించింది.

# 12 వేలు పైగా కొత్త కేసులు

≫ శాఖ బులిటెన్‌లో వివరించింది. రోజువారి పాజిటివిటీరేటు 5.46శాతంగా ఉంది. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.67శాతంగా ఉంది. ఇక కరోనా రికవరీలు కూడా ఆశాజనకంగాపెరుగుతున్నాయి. దేశంలో ఇప్పటివరకూ 4,42,61,476వరకూ పెరిగాయి. మరణాలు 1.18శాతంగా ఉన్నట్లు వెల్లడించింది. దేశం మొత్తంగా 220.66 కోట్లమందికి కరోనా టీకాలు వేసినట్లు ఆరోగ్యశాఖ బులిటెన్‌లో వెల్లడించింది. అలాగే గడచిన 24 గంటల్లో 2,30,419 మందికి పరీక్షలునిర్వహిస్తే వారిలో 12వేలమందికిపైగా వైరస్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. కరోనా ప్రభలడానికి కారణం ఒమిక్రాన్ ఉపవేరియంట్ ఎక్స్‌బిబి.1.16అని నిపుణులు చెపుతున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో పాజిటివిటీరేటు సుమారు 29శాతంగా ఉంది. గత 24 గంటల్లో ఢిల్లీలో 6127 మందికి పరీక్షలునిర్వహిస్తే 1767 మందికి వైరస్ పాజిటివ్ వచ్చింది. అలాగే వైరస్‌కారణంగా ఆరుగురుచనిపోయారు. మంగళవారం నాటికి 26.5శాతం ఉన్న పాజిటివిటీరేటు బుధవారానికి మరింతపెరిగింది.

# ప్రయోగానికి సర్వం సిద్ధం

≫ దశలు రాకెట్ ప్రయోగ వేదిక మీదే మొబైల్ సర్వీస్ టవర్ సహాయంతో అనుసంధానం చేసేవారు. ఇప్పుడు రెండు దశలు వేరేచోట అమర్చి మొబైల్ లాంచ్ ఫెడస్టల్‌పై ఏకీకృతం చేశారు. పిఐఎఫ్‌లో తొలి రెండు దశలు అనుసంధానింపబడే సమయాన మొదటి ప్రయోగ వేదికపై ఇతర సాంకేతిక కార్యక్రమాలను నిర్వహించుకొని రాకెట్‌ను వడివడిగా సిద్ధం చేశారు. ఈ దశలను పిఐఎఫ్ నుంచి రైలుపట్టాలపై మొదటి ప్రయోగ వేదికకు చేర్చారు. అనంతరం మూడు, నాలుగు దశల మాడ్యూల్‌ను అమర్చి చివరిగా హీట్ షీల్డ్‌ను బిగించారు. ఈ కారణంగా రాకెట్ అనుసంధానం సమయం బాగా తగ్గింది. ఈ తరహా ప్రయోగాలు పిఎస్ఎల్‌వి రాకెట్ల ప్రయోగాల సంఖ్య పెరగడానికి మార్గం చూపించింది.

**ఉపగ్రహాలు ఇవే**

సింగపూర్ దేశానికి చెందిన టెలియోస్-2 ఉపగ్రహం సింగపూర్ ప్రభుత్వ విభాగం డిఫెన్స్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఏజన్సీ మరియు సింగపూర్ టెక్నాలజీస్ ఇంజనీరింగ్ లిమిటెడ్‌ల సమష్టి భాగస్వామ్యంతో అభివృద్ధి చేయబడింది. సింగపూర్ ప్రభుత్వంలోని వివిధ విభాగాల యొక్క ఉపగ్రహ చిత్రాల అవసరాలను టెలియోస్-2 తీరుస్తుంది. ఈ ఉపగ్రహంలో ఒక సింథటిక్ ఎపార్చర్ రాడార్ (ఎస్ఎఆర్) అనే ఉపకరణాన్ని అమర్చారు. అన్ని వాతావరణ స్థితులలో పగలు రాత్రి తేడాలేకుండా ఈ ఉపగ్రహం సేవలను అందిస్తుందని అక్కడి శాస్త్రవేత్తలు తెలిపారు. ఒక మీటరు పూర్తి పోలార్ రిమెట్రిక్ రిజల్యూషన్‌లో ఛాయాచిత్రాలను ఈ ఉపగ్రహం అందించే సామర్థ్యం కలిగి ఉంది. ఈ ఉపగ్రహం బరువు 741 కిలోలు. లుమిలైట్-4 అనే ఉపగ్రహం సింగపూర్‌కు చెందిన ఏజన్సీ ఫర్ సైన్స్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ మరియు నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ శాటిలైట్ టెక్నాలజీ మరియు రీసెర్చ్ సెంటర్‌ల సమష్టి భాగస్వామ్యంతో అభివృద్ధి చేయబడింది. హై పర్‌ఫార్మెన్స్ సాంకేతిక ప్రదర్శన కోసం ఈ ఉపగ్రహాన్ని రూపొందించారు. సింగపూర్‌లోని ఈ-నావిగేషన్ సముద్ర భద్రతలను పెంపొందించడం మరియు ప్రపంచ షిప్పింగ్ కమ్యూనిటీకి ప్రయోజనం చేకూర్చడం లక్ష్యంగా ఈ ఉపగ్రహం పనిచేస్తుంది. ఇది 16 కిలోల బరువు ఉన్న ఉపగ్రహం. న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ ద్వారా ఇస్రో జరుపుతున్న వాణిజ్య రాకెట్ ప్రయోగం కావడంతో పిఎస్ఎల్‌వి సి-55ను కమర్షియల్ ప్రయోగంగా చెప్తున్నారు. ఈ రెండు వాణిజ్య ఉపగ్రహాలతో పాటు పిఎస్ఎల్‌వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్ (పిఓఇఎం)ను కూడా ఈ రాకెట్ ద్వారా ప్రయోగిస్తున్నారు. ఇది అంతరిక్షంలోని ఒక పరిశోధనాత్మక ఉపకరణంగా శాస్త్రవేత్తలు పరీక్షించే అవకాశం ఉంది. పిఎస్ఎల్‌వి సిరీస్‌లో ఈ ప్రయోగం 57వది కాగా, స్ట్రాపాన్ బూస్టర్లు లేకుండా కోర్ అలాన్ తరహాలో రూపొందించిన 16వ ప్రయోగంగా శాస్త్రవేత్తలు తెలిపారు. తక్కువ బరువు ఉన్న ఉపగ్రహాలను అంతరిక్షంలోకి మోసుకెళ్లేటప్పుడు కోర్ అలాన్ తరహా పిఎస్ఎల్‌విలను ఇస్రో తయారు చేస్తోంది.

## వారం - వర్జ్యం

**21-4-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తె అశ్వని
పాడ్యమి ఉ.08-36; భరణి రా.11-19
వర్జ్యం ఉ.08-56 ల 10-31
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ధన లాభం. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం లభిస్తుంది.

**వృషభం:** భాగస్వామ్య వ్యాపారులు విడిపోతారు. రుణాలు చేస్తారు.

**మిథునం:** శుభ యోగం. పాత బాకీలు తీర్చి ఊరట పొందుతారు.

**కర్కాటకం:** కుటుంబ సమస్యలు తీరుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

**సింహం:** విద్యార్థులకు అధిక శ్రమ. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**కన్య:** సాహస యాత్రలు చేస్తారు. కుటుంబ సౌఖ్యం. క్రయ-విక్రయాలు యథాతథం.

**తుల:** ఉద్యోగులకు స్థానచలనం/పదోన్నతి. సంతానాభివృద్ధి సంతృప్తికరం.

**వృశ్చికం:** ఆరోగ్య సమస్యలుంటాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**ధనుస్సు:** మనస్పర్థలకు ఆస్కారం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మకరం:** వాహన యోగం. ప్రయాణం లాభిస్తుంది. చర్చలు ఫలిస్తాయి.

**కుంభం:** ప్రతికూలతలుంటాయి. స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి.

**మీనం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:20/04/23

DAY - SINGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 183265
2nd Prize Rs.7000/- 89025
3rd Prize Rs.3500/-
13616 29084 37571 54412 55245
61533 67419 80201 91876 92893
4th Prize Rs.200/-
0512 0746 0942 1463 2934 4911 5241
7436 8300 9005
5th Prize Rs.100/-
0211 2064 3741 4231 4858 6058 6325
7349 8058 8271
6th Prize Rs.50/-
0024 2050 3264 4501 5969 7689 9471
0350 2163 3294 4531 6098 7852 9529
0565 2208 3382 4572 6153 8006 9554
0813 2236 3421 4809 6270 8055 9649
0814 2317 3471 4841 6285 8111 9651
0835 2543 3516 5062 6300 8228 9817
1187 2560 3620 5084 6472 8295 9821
1284 2697 3780 5151 6730 8337 9854
1361 2767 3914 5153 6837 8634 9943
1414 2786 3947 5191 6862 8685 9997
1422 2791 4100 5352 6942 8980
1620 2833 4109 5366 7064 9108
1670 2912 4317 5393 7210 9120
1762 3054 4319 5537 7405 9157
1847 3185 4337 5808 7530 9296

DAY - KUIL SERIES Dr No:183
1st Prize Rs.100000/- 554454
2nd Prize Rs.7000/- 59805
3rd Prize Rs.3500/-
09581 11974 27856 33963 51115
72234 75627 92280 94259 99922
4th Prize Rs.200/-
0465 0509 0518 1177 2833 2917 2986
3435 4707 5720
5th Prize Rs.100/-
0634 0905 2087 2944 4889 4893 5914
7287 7790 8854
6th Prize Rs.50/-
0914 2877 4364 5143 6224 7653 9083
0928 2905 4431 5263 6276 7678 9087
1108 3021 4556 5318 6335 7691 9161
1579 3037 4562 5323 6369 7743 9340
1599 3085 4639 5337 6627 8038 9597
1954 3135 4788 5381 6746 8079 9712
2276 3201 4792 5406 6850 8084 9757
2343 3226 4925 5694 6866 8130 9820
2348 3322 4934 5945 7014 8622 9951
2403 3374 4941 5986 7040 8644 9961
2441 3730 4982 6026 7151 8737
2563 3782 5021 6030 7325 8764
2564 3813 5087 6122 7466 8945
2640 4222 5107 6141 7503 9016
2809 4226 5124 6180 7574 9068

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:20/04/23

DAY - ROSA SERIES Dr No:183
1st Prize Rs.100000/- 721396
2nd Prize Rs.7000/- 04015
3rd Prize Rs.3500/-
06633 19070 54767 54983 62249
64111 64378 65693 93745 99011
4th Prize Rs.200/-
1566 2944 4041 5858 6724 7012 7056
7411 8007 9439
5th Prize Rs.100/-
0475 1220 1757 3203 4768 5031 5569
6266 7134 8232
6th Prize Rs.50/-
0031 2186 3706 4618 6238 7391 8911
0068 2212 3894 4863 6254 7400 8926
0193 2335 3968 5082 6317 7424 9019
0237 2345 3980 5140 6359 7438 9219
0312 2366 3981 5259 6397 7474 9221
0464 2506 4005 5526 6557 7813 9343
0565 2648 4120 5535 6630 7900 9398
0622 2831 4121 5609 6719 8021 9516
1224 2935 4200 5774 6869 8205 9541
1299 2972 4363 5779 6872 8222 9884
1327 3216 4387 5820 7067 8664
1376 3443 4422 5879 7085 8685
1989 3451 4450 6014 7100 8698
2118 3595 4600 6052 7137 8763
2151 3606 4617 6211 7150 8811

DAY - DEAR SERIES Dr No:183
1st Prize Rs.100000/- 239249
2nd Prize Rs.7000/- 00207
3rd Prize Rs.3500/-
07281 31432 42562 46790 50209
50610 85853 89536 91107 97961
4th Prize Rs.200/-
0332 1243 2179 2199 3668 3746 5596
6268 6764 7436
5th Prize Rs.100/-
0119 0196 0541 0821 2620 2691 3144
4073 5763 6913
6th Prize Rs.50/-
0045 1274 2342 3707 5191 7356 9076
0189 1284 2359 3708 5195 7679 9138
0327 1418 2535 3725 5256 7927 9368
0399 1421 2629 3750 5471 7940 9477
0594 1547 2731 3908 6197 8008 9478
0608 1612 2917 4015 6214 8107 9800
0652 1686 2995 4182 6237 8193 9866
0657 1691 3034 4226 6455 8207 9893
0662 1809 3049 4324 6486 8219 9952
0743 1941 3170 4927 6527 8351 9954
0829 2020 3202 5005 6634 8557
0866 2021 3350 5088 6747 8743
0916 2070 3389 5175 6757 8860
1028 2225 3610 5180 7284 8902
1053 2334 3662 5183 7299 9029

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:20/04/23

DAY - THANGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 596942
2nd Prize Rs.7000/- 65237
3rd Prize Rs.3500/-
05011 08023 20332 29784 30049
43551 47632 49625 63974 76582
4th Prize Rs.200/-
0518 0623 2603 2720 5063 5098 6883
7561 8156 9830
5th Prize Rs.100/-
0145 2903 3301 3405 3871 5340 6376
6849 7537 9352
6th Prize Rs.50/-
0001 2277 3253 5037 6059 7364 9032
0025 2365 3256 5046 6115 7424 9059
0252 2447 3292 5148 6263 7437 9389
0530 2500 3304 5186 6280 7659 9396
0685 2537 3356 5212 6327 7795 9464
0758 2613 3414 5288 6332 7933 9467
1079 2656 3422 5292 6407 8045 9538
1097 2832 3469 5335 6608 8180 9687
1228 2921 3729 5404 6880 8287 9846
1240 3008 4143 5720 6910 8499 9973
1261 3055 4159 5872 6972 8655
1798 3121 4282 5907 7021 8659
2083 3135 4824 5983 7111 8872
2188 3138 4840 5991 7286 8873
2261 3220 4937 6048 7354 9008

DAY - VAIRAM SERIES Dr No:42
1st Prize Rs.50000/- 629583
2nd Prize Rs.7000/- 59541
3rd Prize Rs.3500/-
03040 15202 18018 32312 38008
46158 48959 68205 69106 76067
4th Prize Rs.200/-
0038 0293 0530 1325 4819 5468 7586
8695 9732 9992
5th Prize Rs.100/-
0935 1317 1398 1868 2873 4888 9593
9651 9800 9834
6th Prize Rs.50/-
0301 1730 3144 4570 5856 7048 8891
0349 1751 3183 4574 5960 7050 8916
0378 1756 3583 4588 5975 7195 8917
0662 1833 3723 4635 6009 7226 8930
0772 1882 3752 4748 6022 7459 8935
0834 2051 3777 4902 6068 7559 9221
1047 2126 3969 4988 6204 7649 9620
1181 2137 3988 5134 6209 7663 9752
1297 2389 4062 5184 6517 7689 9901
1323 2406 4281 5467 6618 7755 9994
1340 2626 4293 5478 6701 7986
1440 2639 4354 5540 6718 8049
1447 2660 4428 5650 6828 8374
1458 2922 4452 5658 6842 8670
1546 2961 4548 5661 6895 8677

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:20/04/23

DAY - NALLANERAM SERIES Dr No:183
1st Prize Rs.50000/- 954110
2nd Prize Rs.7000/- 44913
3rd Prize Rs.3500/-
06911 38443 42910 47794 64772
67329 67572 71432 86523 87773
4th Prize Rs.200/-
0147 0853 2145 3602 5602 5980 6864
7783 7996 8613
5th Prize Rs.100/-
0973 3451 4179 5243 5716 6817 7176
7368 7871 9127
6th Prize Rs.50/-
0076 1504 3034 4327 6333 7334 9024
0222 1538 3447 4359 6372 7478 9033
0231 1717 3526 4540 6385 7508 9465
0263 1803 3622 4763 6435 7597 9493
0316 2090 3660 4890 6649 7631 9554
0497 2269 3662 5010 6719 7695 9593
0500 2327 3724 5465 6761 7749 9634
0580 2405 3794 5539 6875 7760 9643
0658 2438 3880 5678 7040 7775 9663
0804 2451 3910 5715 7052 7916 9879
0905 2482 4068 5813 7125 8036
0916 2774 4111 5899 7137 8308
1106 2775 4176 6016 7227 8322
1231 2819 4227 6069 7246 8632
1384 2902 4301 6195 7290 8969

DAY - MANI SERIES Dr No:42
1st Prize Rs.50000/- 234713
2nd Prize Rs.7000/- 26343
3rd Prize Rs.3500/-
09460 15692 24887 35092 41709
52823 62695 65542 75243 83477
4th Prize Rs.200/-
0553 1263 1296 1994 2370 2634 5253
6822 8913 8944
5th Prize Rs.100/-
1603 2240 2774 3522 4073 6599 7463
8858 9830 9905
6th Prize Rs.50/-
0077 1405 2694 4878 6220 7721 9002
0081 1425 2866 4992 6258 7890 9428
0168 1449 2935 5034 6353 7938 9471
0627 1467 3032 5048 6442 7975 9472
0651 1831 3209 5124 6593 8160 9520
0728 2297 3385 5130 6725 8217 9588
0730 2302 3419 5397 7000 8297 9682
0817 2373 3599 5665 7077 8330 9758
0943 2432 3815 5734 7150 8390 9908
0944 2499 4080 5766 7166 8453 9914
1038 2534 4103 5825 7274 8595
1043 2588 4189 5851 7319 8733
1156 2602 4322 5979 7322 8790
1273 2654 4621 5981 7355 8892
1388 2692 4681 6038 7611 8932

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:20/04/23

DAY - KUMARAN SERIES Dr No:183
1st Prize Rs.50000/- 463819
2nd Prize Rs.7000/- 54310
3rd Prize Rs.3500/-
07974 12630 15736 27445 27668
54894 57679 60630 65366 74866
4th Prize Rs.200/-
0287 0722 3984 5511 5914 6346 7267
7292 8255 9847
5th Prize Rs.100/-
1271 1666 2472 4002 5522 6198 6265
6391 7866 9226
6th Prize Rs.50/-
0007 0647 1818 3810 5952 7645 8787
0114 0688 1882 3890 6380 7680 9004
0222 0912 2081 4005 6510 7790 9289
0224 0928 2194 4027 6539 7799 9347
0285 1001 2253 4098 6566 7975 9488
0288 1073 2349 4185 6626 7982 9507
0295 1125 2506 4605 6707 8009 9524
0358 1379 2623 4842 6720 8083 9600
0457 1402 2770 4904 6977 8115 9644
0460 1446 2800 5004 6981 8325 9820
0499 1542 2915 5133 7360 8410
0571 1559 3101 5251 7375 8495
0580 1637 3117 5347 7386 8596
0615 1695 3622 5708 7530 8644
0618 1784 3633 5737 7568 8758

DAY - VISHNU SERIES Dr No:183
1st Prize Rs.50000/- 542754
2nd Prize Rs.7000/- 63795
3rd Prize Rs.3500/-
29079 42905 46889 52241 57871
58869 61908 72477 99590 99698
4th Prize Rs.200/-
0969 1144 1571 1808 1855 2327 2972
3774 7434 8719
5th Prize Rs.100/-
0408 1230 2275 2960 3389 5066 6175
8304 8445 9198
6th Prize Rs.50/-
0088 2043 3371 4753 6466 7541 8906
0353 2106 3505 4885 6608 7554 9247
0459 2269 3725 5005 6641 7608 9391
0574 2450 3777 5026 6772 7767 9496
0698 2455 3860 5029 6807 7796 9510
0715 2604 3878 5084 6808 7805 9616
0721 2681 3929 5088 6874 7950 9737
0936 2758 4189 5093 6917 7991 9780
1023 2802 4329 5111 7010 8016 9832
1385 2869 4469 5668 7209 8055 9947
1493 2876 4483 5831 7372 8104
1508 2930 4535 5845 7392 8137
1812 3076 4547 5936 7405 8162
1873 3119 4627 6171 7417 8376
1947 3261 4678 6296 7471 8591

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:20/04/23

SWARNALAXMI SERIES Dr No:183
1st Prize Rs.50000/- 913448
2nd Prize Rs.7000/- 46839
3rd Prize Rs.3500/-
13309 13787 24632 35845 46135
57563 68410 79906 81749 92210
4th Prize Rs.200/-
0572 1652 2090 3468 4259 4488 4618
6443 8362 9972
5th Prize Rs.100/-
0336 0654 1437 1524 2693 5416 5539
6112 7469 9893
6th Prize Rs.50/-
0004 1822 3675 5248 7364 8015 9274
0789 1897 4020 5355 7374 8066 9358
0968 2006 4124 5611 7399 8161 9422
1040 2384 4129 5728 7439 8256 9645
1186 2615 4156 5818 7517 8325 9675
1290 2633 4215 5912 7656 8391 9703
1332 2733 4400 5931 7691 8411 9835
1356 2845 4433 6203 7695 8494 9880
1408 2875 4598 6213 7762 8631 9936
1433 2941 4678 6449 7764 8837 9982
1551 3012 4679 6484 7776 8843
1614 3062 4828 6667 7809 8970
1730 3108 4939 6705 7888 9037
1787 3244 4993 7047 7985 9085
1794 3385 5001 7137 7991 9246

DAY - LION SERIES Dr No:42
1st Prize Rs.50000/- 389386
2nd Prize Rs.7000/- 91543
3rd Prize Rs.3500/-
12383 23210 23746 34288 45978
56611 67705 78192 78717 89841
4th Prize Rs.200/-
1974 2319 2915 4568 5501 5712 5782
6338 7514 9801
5th Prize Rs.100/-
1365 1898 3446 4809 7472 8512 8901
9063 9568 9949
6th Prize Rs.50/-
0004 1683 3467 5112 6399 7716 8865
0082 1704 3496 5188 6496 7741 8949
0146 2005 3722 5308 6516 7766 9024
0369 2045 3733 5353 6740 7791 9027
0414 2094 3801 5438 6787 7845 9093
0609 2110 3850 5439 6809 8060 9250
0870 2279 3914 5627 6837 8090 9675
0938 2783 3935 5637 6850 8295 9827
1053 2928 3981 5745 6913 8336 9854
1186 2991 4262 5759 6997 8493 9919
1199 3095 4282 5916 7111 8529
1261 3162 4345 5967 7158 8600
1272 3298 4680 6194 7513 8718
1340 3366 4700 6207 7579 8785
1673 3385 4801 6277 7600 8823

# నన్నయలో పిహెచ్‌డి పూర్తి చేసిన నైనా జైస్వాల్



గవర్నర్ చేతులమీదుగా పిహెచ్‌డి అవార్డును అందుకుంటున్న నైనా

● గవర్నర్ అబ్దుల్ నజీర్ అభినందనలు ● పిన్న వయస్సులోనే పిహెచ్‌డి పూర్తి చేయడం ఆనందం: నైనా జైస్వాల్

**రాజమహేంద్రవరం బ్యూరో, ఏప్రిల్ 20, (ప్రభాతవార్త):** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం నుండి అంతర్జాతీయ టేబుల్ టెన్నీస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ 22 సంవత్సరాల వయస్సులో పిహెచ్‌డి డీగ్రీ పూర్తి చేసి భారతదేశంలోనే మొదటి వ్యక్తిగా నిలిచారు. గవర్నర్ కార్యాలయంలో పిహెచ్‌డి అవార్డును ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఛాన్సలర్ అబ్దుల్ నజీర్ అందజేసి నైనా జైస్వాల్‌ను అభినందించారు. ఈ సందర్భంగా నైనా జైస్వాల్ మాట్లాడారు. భారతదేశంలో 22 సంవత్సరాల వయస్సులో డాక్టరల్ డీగ్రీ, పిహెచ్‌డి పొందిన అతి పిన్న వయస్కురాలిగా మొట్ట మొదటి అమ్మాయిని అయినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. 'తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్ నగర్‌జిల్లాకు సంబంధించి మహిళా సాధికారతలో మైక్రో ఫైనాన్స్ పాత్రపై అధ్యయనం' అనే అంశంపై నన్నయ విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలు నాయుడు మార్గదర్శకంలో విజయవంతంగా పరిశోధనను పూర్తి చేసానని అన్నారు. పిహెచ్‌డి అవార్డుకు సహకరించిన గవర్నర్ అబ్దుల్ నజీర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ ఆచార్య కె.హేమచంద్ర రెడ్డి, నన్నయ విసి ఆచార్య జివిఆర్ ప్రసాదరాజు, గైడ్ ఆచార్య ముర్రు ముత్యాలునాయుడు, కోగైడ్ ఆచార్య ఎస్ టేకి, రిజిస్ట్రార్ ఆచార్య టి అశోక్ నన్నయ విశ్వవిద్యాలయ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి విజయ ప్రస్థానం తనకు 8 సంవత్స రాల వయస్సులో ప్రారంభమైందన్నారు. లండన్ లోని కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం నుండి 8 సంవత్సరాల వయస్సులో 10వ తరగతి పూర్తి చేసిన ఆసియాలో అతి పిన్న వయస్కురాలుగా, 10 సంవత్సరాల వయస్సులో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, 13 సంవత్సరాల వయస్సులో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి భారతదేశంలో పిన్న వయస్సులో పట్టభద్రుడయ్యానని తెలిపారు. ఆ తర్వాత ఏంఏ పూర్తి చేసి ఆసియాలోనే అతి పిన్న వయస్కురాలిని అయ్యానని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ పరిశోధన చేశానని, స్వయం సహాయక బృందాలు మరియు మైక్రోఫైనాన్స్‌కు సంబంధించిన అంశా లపై ప్రత్యేక దృష్టి సారించానని చెప్పారు. చిన్నప్పటి నుంచి మంచి పౌరుడిని కావాలని కోరుకునే దాన్ని, చదువు పరంగా ఇప్పుడు పిహెచ్‌డి పూర్తి చేసినందున సివిల్ సర్వీసెస్‌కి వెళ్లాలన్నది నా తదుపరి ఆశయమని అన్నారు. క్రీడలకు సంబంధించి, నేను ప్రస్తుతం నా క్రీడా కెరీర్‌పై ఎక్కువ దృష్టి సారిస్తున్నాను. నేను అనేక అంతర్జాతీయ టోర్నమెంట్‌లు మరియు కామన్వెల్త్ గేమ్స్‌లో కూడా పాల్గొనాలను కుంటున్నానని తెలియ జేశారు. నైనా జైస్వాల్ పిహెచ్‌డికి గైడ్ పూర్వ ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలు నాయుడు మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్‌గా పని చేస్తున్నప్పుడు ఒక మీటింగ్‌లో నైనా జైస్వాల్‌ని కలిశానని, అప్పటికే ఆమె చాలా చిన్న వయస్సులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిందని ఆమె చెప్పినప్పుడు ఆశ్చర్య పోయా నన్నారు. ఆమె ఇంకా పరిశోధన చేయాలనే ఆశక్తిని వ్యక్తం చేసిందని వెంటనే ఆమెకు నన్నయ యూనివర్సిటీలో చేరమని ప్రతిపాదన చేశాను. పరిశోధనకు గైడ్ మరియు సూపర్‌వైజర్‌గా ఉండి దాదాపు నాలుగు లేదా ఐదు సంవత్సరాలు ఆమెకు మార్గనిర్దేశం చేసానని చెప్పారు. తన మార్గ దర్శకంలో భారతదేశంలోనే అతిపిన్న వయస్సులో పరిశోధన పూర్తి చేసిన తొలి అమ్మాయి నైనా జైస్వాల్ కావడం, ఆమెకు తాను గైడ్‌గా ఉండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెంకె శ్రీహరిసాయి ప్రసాద్

## క్లాస్‌రూమ్‌లో విద్యార్థిపై మరో విద్యార్థి కత్తితో దాడి

### గాయాలపాలైన విద్యార్థి ఆసుపత్రికి తరలింపు

**రాజమహేంద్రవరం బ్యూరో, ఏప్రిల్ 20, (ప్రభాత వార్త):** ప్రేమ వ్యవహారంలో తొమ్మిదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిపై అదే తరగతి చదువుతున్న మరో విద్యార్థి క్లాస్ రూమ్‌లోనే ఉపాధ్యాయుడు, విద్యార్థులు చూస్తుండగానే కత్తితో దాడి చేసిన సంఘటన సంచలనం కలిగించింది. రాజానగరం జిల్లా పరిషత్‌హైస్కూల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న పెంకే శ్రీహరి సాయి ప్రసాద్ గురువారం పరీక్ష రాసేందుకు క్లాస్ రూమ్‌కి వెళ్లాడు. తరగతి గదిలో పరీక్ష రాస్తున్న శ్రీహరి సాయి ప్రసాద్‌పై 9వ తరగతి చదువుతున్న ఉదయ శంకర్ తనతో తెచ్చుకున్న చాకుతో తరగతిగదిలో అందరూ చూస్తుండగానే దాడికి పాల్పడ్డాడు. తోటి విద్యార్థులు, క్లాస్ రూమ్‌లో విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు అడ్డుకుంటున్నప్పటికీ వారిపైకూడా దాడి చేసేందుకు శంకర్ ప్రయత్నించాడని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ దాడిలో గాయాలు పాలైన శ్రీ హరి సాయి ప్రసాద్‌ను చికిత్స నిమిత్తం రాజానగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరానికి తరలించారు. ఆసుపత్రి వైద్యులు విద్యార్థికి వైద్య సేవలు అందిస్తున్నారు. విద్యార్థి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి.

విద్యార్థి దాడిలో గాయాలు పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెంకె శ్రీహరిసాయి ప్రసాద్‌ను పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిజేసి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి వైద్యులకు సూచించారు. తన కుమారుడు రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆదేశాల మేరకు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సాయి ప్రసాద్‌ను పరామర్శించేందుకు వచ్చానని తెలిపారు. బాలుడు కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న కేంద్రమంత్రి

**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్20, ప్రభాతవార్త:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను గురువారం యూనియన్ మినిస్టర్ ఫర్ సోషల్ జస్టిస్ ఎంపవర్‌మెంట్ మంత్రి వీరేంద్రకుమార్ దంపతులు మల్లన్న దర్శనార్థం శ్రీశైలంకు చేరుకున్నారు. ఆలయ దర్శనార్థం చేరుకున్న వారికి రాజగోపురం వద్ద ఆలయ ఎఇఒలు హరిదాసు, మోహన్‌లు, అర్చక స్వాములు సాదర స్వాగతం పలికారు. అనంతరం రత్నగర్భగణపతిస్వామి వారిని దర్శించుకున్నారు. తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకస్వాములు, వేదపండింతులు వేదశీర్వాచనాలు వల్లించి తీర్థప్రసాదాలను అందజేసారు. తదుపరి ఆలయ ఏఈఓ హరిదాసు శేషవస్త్రలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసారు.

## క్షేత్ర పాలకునికి విశేషాభిషేకాలు



### కిటకిటలాడిన ఆలయం

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తి అంటారు. ఎవరైనా సరే శ్రీకాళహస్తీశ్వరాలయంలో అడుగుపెట్టడానికి వచ్చినపుడు కంచుగడప ఎదురుగా చిన్మయ ముద్రతో దర్శనమిచ్చే స్వామి గురుదక్షిణామూర్తి. చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు, అభిషేకాలతో అలరారుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో నాలుగైదు రోజులుగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచిపోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్య క్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయంవద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చ కులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేద మంత్రాలనుపఠిస్తూ హోమాలు నిర్వహించారు. తరువాత స్వామికి కలశ స్థాపన జరిపారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనే, నారికేళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభరణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వతహారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఒ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, ఎపిఆర్‌ఓ శ్రీనాథ్, స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు. పూజలు, అభిషేకాలను ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

## రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసరం

### ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఎన్టీఆర్‌రాజు కుటుంబం మొక్కులు

**తిరుమల,ఏప్రిల్ 20ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధివైపు నడిపించే నాయకుడు టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు ఎన్టీఆర్‌రాజు కుటుంబం. చంద్రబాబు జన్మదినం సందర్భంగా గురువారం తిరుమలలో తెలుగుయువత నాయకుడు, టిడిపి రాష్ట్రమీడియా కోఆర్డినేటర్ బి.శ్రీధర్‌వర్మ, భాస్కర్‌వర్మ, రూపేష్‌వర్మ, మధు, వెంకటస్వామి, సుబ్బు, గౌతం తదితరులతో కలసి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం ముందు అఖిలాండం వద్ద 74కొబ్బరికాయలు కొట్టారు. 7.40కిలోల కర్పూరంవెలిగించారు. చంద్రబాబు జన్మదినంసందర్భంగా ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, రాష్ట్రం అభివృద్ధిచేయడంతోబాటు సంక్షేమ పథకాలు అందించే శక్తిని చంద్రబాబుకు ప్రసాదించాలని స్వామివారిని వేడుకున్నట్లు శ్రీధర్‌వర్మ తెలిపారు.

## చంద్రబాబుకు బర్త్‌డే శుభాకాంక్షలు చెప్పిన విజయసాయి

**విశాఖపట్నం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** ఏప్రిల్ 20 నిత్యం విమర్శలు చేస్తూ టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడుపై ధ్వజమెత్తు తుంటారు. వైఎస్సార్సీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అయితే అనూహ్యంగా ఆయన చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలపడం సర్వతా ఆసక్తి నెలకొంది. టిడిపి అధ్యక్షుడు ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబునాయుడుకు శుభాకాంక్షలు తెలపడం సర్వత్రా ఆసక్తినెలకొంది. టిడిపి అధ్యక్షుడు ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడుకు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయుష్యుతో మరెన్నో ఆనందకరమైన పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నా అని విజయసాయి ట్వీట్ చేశారు. ఇటీవల కాలంలో సోషల్ మీడియాకు విజయసాయి దూరంగా ఉంటున్నారనే చెప్పాలి ముఖ్యంగా చంద్రబాబు టిడిపికి వ్యతిరేకంగా ఆయన ట్వీట్లు చేయడాన్ని దాదాపుగా ఆపేశారు. ఈ తరుణంలో చంద్రబాబుకు ఆయన శుభాకాంక్షలు తెలపడం అందరినీ ఆకట్టుకుంటోంది.

## మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో మూడేళ్లు జైలు రూ.5వేలు జరిమానా

**కడప క్రైం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** రిమ్స్ పోలీసు స్టేషన్ పరిధిలో 13 ఏళ్ల మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో నేరం నిర్ధారణ కావడంతో ముద్దాయి బండారు చంద్రమోహన్‌రావు (38)కి మూడేళ్ల జైలు శిక్ష, రూ.5వేలు జరిమానా విధిస్తూ పోక్సో ప్రత్యేక కోర్టు ఇన్‌ఛార్జి జడ్జీ ఫస్ట్ ఏడిజె కోర్టు జడ్జీ సి.ఎస్.మూర్తి గురువారం తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించకుంటే అదనంగా మరో మూడు నెలలు శిక్ష అనుభవించాలని జడ్జీ తీర్పులో పేర్కొన్నారు. కేసువివరాలు.. ప్రకాశం జిల్లా వేట పాలెంకు చెందిన బండారు చంద్రమోహన్‌రావు రిమ్స్ పీఎస్ పరిధిలో త్రైక్వాండో కోచ్‌గా ఓ స్కూలులో పని చేసేవాడు. 2019 మార్చి 21న స్కూలుకు చెందిన ఓ మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లు బాధిత బాలిక ఫిర్యాదు మేరకు అప్పటి రిమ్స్ పీఎస్ ఎస్సై ఎ.విద్యాసాగర్ కేసు నమోదు చేశారు.

## గుండెమార్పిడి శస్త్రచికిత్సకోసం ముగ్గురు చిన్నారుల ఎదురుచూపు



### అవయదానంపై అవగాహనకు నిర్ణయం

**తిరుమల,ఏప్రిల్ 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీపద్మావతి చిన్నపిల్లల గుండె చికిత్సల ఆస్పత్రిలో మరో ముగ్గురు చిన్నారులు గుండెమార్పిడి శస్త్రచికిత్సలకోసం వేచివున్నారు. వీరికి గుండెను అమర్చి వారి జీవితాల్లో నిండునూరేళ్ల ఆయుష్షుతో జీవించేందుకు వీలు కల్పించేందుకు పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం వైద్యులు కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఈ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఇద్దరు చిన్నారులకు గుండెమార్పిడి శస్త్రచికిత్సలను పద్మావది హృదయాలయం వైద్యులు విజయవంతం చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో తిరుపతిలోని పలు ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యం, జిల్లా అధికారయంత్రాంగంతో కలసి అవయదానం చేయడంపై అవగాహన కల్పించేందుకు టిటిడి అధికారులు నిర్ణయించారు. ఇదే విషయంపై గురువారం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, పద్మావతి చిన్నపిల్లల గుండె చికిత్సల ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి, బర్డ్ ప్రత్యేక అధికారి డాక్టర్ రెడ్డప్పరెడ్డి, ఇన్‌ఛార్జి చీఫ్‌మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నర్మదలతో కలసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ అవయవదానంపై టిటిడి ఉద్యోగులు ప్రజలకు అవగాహన కల్పించి ప్రోత్సహించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. తిరుపతిలోని ప్రైవేటుఆస్పత్రుల యాజమాన్యాలతో త్వరలోనే సమావేశం నిర్వహించి తగిన సహకారం అందించేందుకు చూస్తామన్నారు. తిరుపతిలోని పద్మావతి చిన్నపిల్లల గుండెశస్త్రచికిత్సల ఆస్పత్రిలో అడ్మిషన్‌లో ఉన్న ముగ్గురు చిన్నారులకు గుండె అవసరమని, ఎక్కడైనా ఎవరైనా బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి గుండె సేకరించగలిగే అవకాశం లభిస్తే భవిష్యత్తులో ఎక్కువమంది చిన్నారులకు గుండె మార్పిడి శస్త్రచికిత్సలు చేయవచ్చని ఇఒ తెలిపారు.

## బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### జూన్ 30 వరకు గ్రామ స్థాయి అవగాహనా సదస్సులు: జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరం, ఏప్రిల్20 (ప్రభాత వార్త):** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలైన పి.ఎం.జీవన్ జ్యోతి బీమా యోజన, పి.ఎం.సురక్ష బీమా యోజన పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకునేలా అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. బ్యాంకు ఖాతాలు ఉన్న వారంతా ఈ బీమా పథకాలకు అర్హులేనని, జిల్లాలో ఉన్న హైరిస్క్ ప్రజలంతా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారంబ్యాంకర్లతో కేంద్ర ప్రభుత్వ బీమా పథకాల నమోదుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పిఎం జీవన్‌జ్యోతి పథకం క్రింద 18 నుండి 50 సంవత్సరాల వయసు గలిగినవారు సంవత్సరానికి 436 రూపాయలను చెల్లిస్తే 2 లక్షల రూపాయలు ఇన్సురెన్సు వస్తుందని తెలిపారు. అదేవిధంగా పిఎం సురక్షా బీమా క్రింద 18 నుండి 70 సంవత్సరాల వయసు వారు 20 రూపాయలు చెల్లిస్తే ప్రమాద బీమా క్రింద 2 లక్షలు వరకు చెల్లిస్తారని, ప్రమాదంలో అంగవైకల్యం కలిగిన వారికీ కూడా వర్తిస్తుందని పథకం వివరాలను వెల్లడించారు. ఈ పథకాలలో నమోదు చేయడానికి ఈ నెల 1 నుండి జూన్ 30 వరకు ప్రతి గ్రామంలో ప్రత్యేక అవగాహనా సదస్సులు నిర్వహించాలని బ్యాంకర్లకు తెలిపారు. లక్ష్యాలతో సంబంధం లేకుండా జిల్లాలో ఉన్న ఉపాధి కూలీలను, ఆటో డ్రైవర్లను, డ్వాక్రా మహిళలను, కల్లు గీత కార్మికులను, భవన కార్మికులను హైరిస్క్ ఉన్న రంగాల్లో పని చేస్తున్న వారందరిని ఈ పథకం క్రింద నమోదు చేయాలనీ సూచించారు. పథకంలో చేరడానికి కావలసిన డాక్యుమెంట్ల వివరాలు, ఫోటోలు, అర్హతలు తదితర అంశాల గురించి ముందు రోజే గ్రామాల్లో వాలంటీర్ల ద్వారా తెలియజేయాలని, మరుసటి రోజు నమోదు చేసుకోవాలని తెలిపారు. మండలస్థాయిలో ముందుగానే ఒకషెడ్యూల్ తాయారు చేసుకోవాలని, సచివాలయాల్లో, బ్యాంకులలో ఈ షెడ్యూల్‌ను ప్రదర్శించాలని తెలిపారు. మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి సిబ్బందికి పూర్తిగా అవగాహన కలిగించాలని, తర్వాత గ్రామ స్థాయిలో క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. ప్రతి వారం ఈ నమోదు వివరాల నివేదికను తనకు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాల్లో బ్యాంకర్లే కాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. దీనితో పాటు బ్యాంకు అధికారులు జగనన్న తోడు, పంట రుణాల మంజూరు, పరిశ్రమలకు ప్రోత్సహించే రుణాల లక్ష్యాలపై కూడా దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో ఎల్.డి.ఎం.శ్రీనివాసరావు, నాబార్డ్ డిడి నాగార్జున, డి.ఆర్.డి.ఎ పిడి కళ్యాణ చక్రవర్తి, జిల్లా పరిషత్ సిఈఓ డాక్టర్ అశోక్ కుమార్, డిపిఓ శ్రీధర్‌రాజు, డిఎల్‌డిఓ నిర్మలా కుమారి, పలు బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 'మేము చదవడానికి ఇష్టపడతాం'

### వేసవి సెలవుల్లో విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం

**విజయవాడ,ఏప్రిల్20,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునే దిశలో విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. విద్యార్థులో సృజనాత్మక శక్తిని పెంచేందుకు మే 1 నుంచి 40 రోజులకు పైగా ఈ కార్యక్రమం జరుగుతుంది, 'మేము చదవడానికి ఇష్టపడతాం' పేరిట ఈ కార్యమ్రాన్ని ఎపి విద్యాశాఖ అమలు చేస్తోంది. ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. మే 1 నుంచి జూన్ 10వ తేది వరకు ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని సూచించింది. ఉపాధ్యాయులు, అధికారులు భాగస్వాములు కావాలని ఆదేశించింది. పాఠశాలలోని విద్యార్థులను బృందాలుగా విభజించి ఉపాధ్యాయులు దత్తత తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసి రోజు వారికథలను ఈ గ్రూపుల్లో పోస్ట్ చేయాల్సివుంటుంది. ఆ కథలు చదివాక విద్యార్థుల అభిప్రాయాలను ఉపాధ్యాయులు సేకరించాల్సి ఉంటుంది. తరగతుల వారిగా గ్రంథాలయం పుస్తకాలను విభజించి, ప్రదర్శించాలని వెల్లడించింది. పుస్తకాలు చదవడం, కథలు రాయడంపై పోటీలను నిర్వహిస్తారు. 1 నుంచి 5 తరగతుల విద్యార్థులు కథ చదువుతూ రికార్డు చేసి పంపించాలి. 6నుంచి 8తరగతులవారు స్వయంగా కథలు రాసి, పంపించాలి. 9నుంచి 12 తరగతులు, డైట్ విద్యార్థులు రెండుకథలు రాసి ఈ-మెయిల్ చేయాలి.

## ఐసర్‌కు కొత్త డైరెక్టర్ నియామకం



కొత్తగా నియమితులైన ఐసర్ డైరెక్టర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐసర్ విద్యాసంస్థలకు కొత్త డైరెక్టర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసారు. ఇండియన్ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ రిసర్చ్ సెంటర్ డైరెక్టర్‌గా ప్రొఫేసర్ సంతాను భట్టాచార్యను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసారు. భట్టాచార్య ఇక్కడ ఐసర్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు గతంలో ఇక్కడ పని చేసిన ఇప్పటి వరకు ఇక్కడ పని చేసినడైరెక్టర్ ప్రొఫేసర్ కె.ఎన్.గణేష్ నుంచి బాధ్యతలు చేపట్టారు. భట్టాచార్య బెంగుళూరు, కలకత్తాలో లోనిరెండు పేరు మోసిన ఐఐఎస్‌సి, ఐఏసిఎస్‌లలో పని చేసారు.

**పుణ్యక్షేత్రం విద్యాక్షేత్రం:**

శ్రీకాళహస్తి ఓ వైపు ఆధ్యాత్మిక దివ్యక్షేత్రంగా విరాలజిల్లుతూ పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తిలో కేంద్ర విద్యాసంస్థలు రాణిస్తున్నాయి. శ్రీకాళహస్తికి సుమారు 15కిలో మీటర్ల దూరంలో ఓ వైపు ఐఐటి, మరో వైపు ఐసర్ విద్యాసంస్థలు ఏర్పడి ఈ ప్రాంత కీర్తి ప్రతిష్టలను మిక్కిలి ఇనుమడింపజేస్తున్నాయి. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండల కేంద్రం సమీపంలో 2016లో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రెండు విద్యాసంస్థలను మంజూరు చేసింది, వీటిని అప్పటి మంత్రులు, ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, స్థానిక నాయకుడు మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సారధ్యంలో ప్రారంభించారు. ఐఐటి, ఐసర్ విద్యాసంస్థలను ప్రారంభించారు. అయితే భవనాల నిర్మాణాల పరిస్థితి ఆలస్యం కావటంతో ఐఐటిని తిరుపతిమార్గంలోని ఓ కార్పొరేట్ కళాశాల ఆవరణలో ప్రారంభించారు. అలాగే ఐసర్‌ను తిరుపతికి సమీపంలోని మంగళంలో ప్రారంభించారు. అక్కడ తరగతులు నిర్వహిస్తూ భవనాలనిర్మాణాలను చేపట్టారు. అయితే నిర్మాణాలు ఆలస్యం కావటంతో తరగతులను ఇతర ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఐసర్‌భవనాల నిర్మాణాలు పూర్తి కావస్తున్నాయి. కీలక దశలో భట్టాచార్య బాధ్యతలు చేపట్టారు. రాబోవురోజుల్లో మంగళంలోని విద్యాసంస్థను కూడా ఇక్కడకు తరలింపు చేయాల్సి ఉంది.

**భట్టాచార్య గమనం:**

ఐసర్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన భట్టాచార్య 1958లో జన్మించారు. ఇండియన్‌బయో ఆర్గనిక్ కెమిస్ట్రిను మలకూలర్‌డిజైన్‌లో నిష్ణాతులు. ఆయన 2000 సంవత్సరం ఇండియన్ ఆకాడమి ఆఫ్‌సైన్స్‌లో ఫేలోషిఫ్ తీసుకున్నారు. 2007లో ఇండియన్ నేషనల్ సైన్సు అకాడమి2012లో ప్రపంచ అకాడమి సైన్స్‌లో పని చేసారు. ఆయన సిఎస్ఐఆర్ నుంచి శాంతి స్వరూప్ భట్‌నాగర్ అవార్డును సైన్స్ అండ్ టెక్నాలజీ (2003), టావాస్ కెమికల్ సైన్సు అవార్డును 2009లో అందుకున్నారు. ఆయన బియస్‌సి హానర్స్‌ను కలకత్తా యూనివర్శిటిలో చేసారు. గ్రాడ్యుయేట్ కెమిస్ట్రి చేసారు. మాస్టర్‌డిగ్రిని రాజబజార్ సైన్స్‌కాలేజ్ యూనివర్శిటి నుంచి తీసుకున్నారు. కాగా 1988లో బయో ఆర్గానిక్ కెమిస్ట్రిలో పిహెచ్‌డి తీసుకున్నారు. ఆయన 1991-96 మధ్య ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సులో అసిస్టెంట్ ప్రొఫేసర్‌గా, 1996- 2001లో అసోసియేట్ ప్రొఫేసర్‌గా 2001లో ప్రొఫేసర్‌గా పనిచేసారు. 2012- 15 మధ్య జవహర్‌లాల్ నెహ్రూ సెంటర్ అడ్వాన్సుడ్ సైంటిఫిక్ రిసెర్చ్‌ను గౌరవ ప్రొఫేసర్‌గా రాణించారు.

ఆయన 2015-2021 వరకు ఐఏసిఎస్‌లో పని చేసారు. ఆయన సారధ్యంలో ఐసర్ సంస్థ ప్రతిష్టాత్మక పరిశోధనలతో తిరుపతి ఐసర్ పేరు ప్రఖ్యాతులను ఇనుమడింపజేస్తారని సుమారు 7 సంవత్సరాల పాటు డైరెక్టర్‌గా పని చేసిన ప్రొఫేసర్ గణేష్, ఐసర్ ఆఫీసర్ అన్ స్పెషల్‌డ్యూటి డాక్టర్ సిపి మోహన్ కుమార్‌లు అభిప్రాయపడ్డారు.

## విజయవాడలో మే 12 నుంచి చండీ రుద్ర మహాయజ్ఞం

**విజయవాడ,ఏప్రిల్20,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా సంక్షేమం కోసం ఏపీ ప్రభుత్వం దేవాదాయశాఖ ఆధ్వర్యంలో మే నెలల్లో చండీ రుద్ర రాజశ్యామల సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం నిర్వహిస్తోంది. ఈ యజ్ఞం నగరంలోని ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ క్రీడా మైదానంలో జరుగుతుంది. యజ్ఞం ఏర్పాట్లు పర్యవేక్షణకు 13 కమిటీలను నియమించింది. వచ్చే నెల 12 నుంచి 17 వరకు ఈ యజ్ఞం జరుగనున్నది, ఆ మేరకు దేవాదాయశాఖా కమీషనర్ ఎస్.సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేసారు. రిసెప్షన్ కమిటీ, యజ్ఞవాటిక, ఇతర నిర్మాణాలు, ద్రవ్యాల కొనుగోళ్ళు, బోజనాల ఏర్పాట్లుకు కొనుగోళ్ళు, యజ్ఞశాల పర్యవేక్షణ, రుత్వికులు, పరిచారకులు, సహాయకుల డిప్యుటేషన్, రవాణా, భోజన ఏర్పాట్లు. వివిధ పరిపాలన అనుమతులు, ఇతర సిబ్బంది డిప్యుటేషన్. రోజు పూజ సామాగ్రి పంపిణీ, ప్రచార కార్యక్రమాలకు కమిటీలను ఏర్పాటు చేసారు. మహాయజ్ఞానికి సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లును ఈ కమిటీలు పర్యవేక్షిస్తాయి. వివిధ పీఠాధిపతులను ఆహ్వానించడం, ఏడు నదుల జలాలు, మూడు సము ద్రాల జలాలు తీసుకుని రావడం, అయిదు ప్రధాన ఆలయాల తరపున ఒక్కో రోజు, ఒక్కో ఆలయం ద్వారా కళ్యాణోత్సవం నిర్వహిస్తారు. అయిదు రోజుల పాటు సంప్రదాయక సాంస్కృతిక కార్యక్రమాలు తదితరాలను ఈ కమిటీలు సమన్వయం చేస్తాయి. ఈ కమిటీలతో దేవాదాయశాఖా కమీషనర్ సమన్వయం చేసుకుంటూ పరిస్థితులపై ఎప్పటి కప్పుడు సమీక్షలు నిర్వహిస్తారు. ప్రజాసంక్షేమం కోసం విజయవాడలో చండీ రుద్ర రాజశ్యామల సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం నిర్వహి స్తున్నట్లు దేవాదాయ మంత్రిత వ్యశాఖను నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ నిన్న వెల్లడించారు. ప్రజా సంక్షేమం, అభ్యున్నతిని ఆశించి చండీ రుద్ర రాజశ్యామల సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం నిర్వహిస్తున్న విషయం ఆయన తెలిపారు.

వార్త

చాలా మందికి పొగడటం అంటే తెలుసు
కానీ, ప్రశంసించడం మాత్రం తెలియదు.
-వెండెల్ ఫిలిప్స్

# ఇంకెన్నాళ్లీ కాకిలెక్కలు?

విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్నిఅడ్డంకులు వచ్చినా ఎదుర్కొంటారు. అదేవిశ్వాసం సన్నగిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బ తగిలినా తట్టుకోలేడు. తనకుతానుగా సమిధైపోతాడు. అందుకే విశ్వాసం అనేది మానవజీవన పోరాటంలో ఎంతో ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతినే దేశంలో లక్షలాది మంది తమను ఆదుకునేవారు లేరని నిరాశా నిస్పృహలతోతమలో తాము కృంగికృశించిపోతున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టినా మరెన్నో కార్యక్రమాలు చేపట్టినా రైతుల జీవనం ఏమాత్రం మెరుగుపడడం లేదు. భారత దేశంలో రైతుల్లో అధికశాతం వర్షాధారంపైనే ఆధారపడి సాగు చేస్తున్న విషయం తెలియందికాదు.కానీ ఆ వర్షాలు ఎప్పుడు వస్తాయో, ఏమేరకు కురుస్తాయో సరైన సమాచారం అందించడంలో విఫలమవుతున్నారని చెప్పక తప్పదు. వాతావరణశాఖ అధికారులను ఇందుకు నిందించి ప్రయోజనం లేదు. ఎంతో అనుభవజ్ఞులైన నిపుణులు మరెంతో సాంకేతిక పరిజ్ఞానం ఉందని చెప్పుకుంటూ ఎందుకు సరైన సమాచారాన్ని ఇవ్వలేకపోతున్నారని రైతులనే కాదు అందరిని వేధిస్తున్న ప్రశ్న. తాజాగా ప్రస్తుతం రాష్ట్రంలో గత రెండు, మూడు నెలలుగా వదలకుండా కురుస్తున్న వర్షాలు ఎంతటి భారీనష్టాన్ని తెస్తున్నాయో,అందువల్ల రైతులు పడుతున్న కష్టనష్టాలు గూర్చి వర్ణించలేం.చేతికందిన పంట నీటిపాలుకావడంతో రైతులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. కొందరు గుండెపగిలి కన్నుమూస్తున్నారు. ఎందుకోఏమోకానీ ప్రకృతి పచ్చగా ఉన్న రైతుపై పగబట్టి పిచ్చిబట్టి వ్యవహరిస్తున్నదేమోన పిస్తున్నది. రుతువులతో సంబంధం లేకుండా ఎప్పుడు బడితే అప్పుడు ఎక్కడపడితే అక్కడ కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ యేడాది ఫిబ్రవరి నుంచే వర్షాలు ఆరంభమయ్యాయి. వదలకుండా కురుస్తున్న ఈ వర్షాలతో పత్తి, మిర్చి లాంటి మెట్టపంటలకే కాదు వరి పంటకు కూడా భారీగానే దెబ్బతగిలింది. పండ్లతోటలు ముఖ్యంగా మామిడి పంటరైతులకు భారీగానే నష్టం వాటిల్లింది. వర్షాల కంటే వడగండ్ల వానలు రైతులను మరింత కృంగదీస్తున్నాయి. ఈ రుతువనాల గమనం కానీ, వర్షపాతం విషయంలో భారత వాతావరణ విభాగం ఖచ్చితమైన అంచనాలు అందించలేకపోతున్నది. కేంద్రమంత్రులు కూడా పలుసార్లు సాక్ష్యాత్తు పార్లమెంటులో అంగీకరించారు. మొన్న ఉగాది నాడు పంచాగ కర్తలు, మరికొందరు వేద పండితులు సకాలంలో వర్షాలు కురుస్తాయని వారు యధావిధిగానే చెప్తున్నారు. ప్రభుత్వం, పార్టీలు ఏర్పాటు చేసే పంచాగశ్రవణ కార్యక్రమాల్లో పోటీలు పడి నేతలను పొగడ్తలతో ఆకాశానికి ఎత్తడమే కాదు వారి నాయకత్వంలో నెలకు మూడు వర్షాలు కురుస్తాయని సెలవివ్వడం ఆనవాయితీగా మారిపోతున్నది. పంచాగాలపై చాలా మందికి విశ్వాసం ఉండకపోవచ్చు. సాంకేతికంగా అభివృద్ధిచెందామని చెప్పుకుంటున్న దశలోవర్షాలు సృష్టించి కురిపించకపోతే పోయారు కానీ ఎప్పుడు వస్తాయో అటు,ఇటుగా అంచనాలు వేయలేని పరిస్థితుల్లో ఉన్నట్లు ఎన్నోసార్లు రుజువు అయింది. 1988 నుంచి మొన్నటి వరకు వాతావరణశాఖ అంచనాలను పరిగణనలోకి తీసుకొని పరిశీలిస్తే సగం శాతం కూడా సరైన సమాచారం ఇవ్వలేకపోయారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం మూడురకాల వాతావరణ పద్ధతులు అనుసరిస్తున్నారు. సంగ్రహ, సంఖ్యాత్మక గణాంకాల విధానాల్లో జోస్యాలు చెప్తున్నారు. సంగ్రహ విధానం 1950 నాటిది. కొన్నివేల వాతావరణ కేంద్రాల నుంచి విశ్లేషణ సేకరించి క్రోడీకరించి వాతావరణాన్ని అంచనా వేసే పద్ధతి ఇది. గణితశాస్త్రం ఆధారంగా ప్రస్తుత వాతావరణాన్ని బట్టి భవిష్యత్ వాతావరణాన్ని అంచనావేసే సంఖ్యాత్మక పద్ధతిని 1940నుంచి అమలు చేస్తున్నారు. అయితే ఈ విధానాన్ని అనుసరించడానికి ఎన్నో ఇబ్బందులు ఉన్నాయి. ఏ చిన్న పొరపాటు జరిగినా ఫలితాలు తారుమారు అవుతాయి. గణాంకాల పద్ధతిలోనే సంఖ్యాత్మక పద్ధతిని అనుసంధానించి ఉపయోగించడం ద్వారా దీర్ఘకాలిక వాతావరణ పరిస్థితులను అంచనావేయడంతో మంచి ఫలితాలు వస్తాయనేది నిపుణుల వాదన. ఈ పద్ధతిని అనుసరించి అభివృద్ధి చెందిన సాంకేతిక పరికరాలను ఉపయోగిస్తూ అమెరికా లాంటి దేశాలు చాలావరకు ఖచ్చితమైన అంచనాలు అందించడంలో ముందుకు దూసుకువెళుతుంటే భారత్ కాలంచెల్లిన పరికరాలతో కాలం వెళ్లబుచ్చుతుందనే విమర్శలను తోచిపుచ్చలేం. ఆ దేశాలు వాస్తవానికి అత్యంత చేరువగా వాతావరణాన్ని అంచనా వేయగలుగుతున్నాయి. మన దేశానికి సంబంధించి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం పరికరాలు సమకూర్చడంలో పాలకులు శ్రద్ధచూపకపోవడం వల్లనే ఈ పరిస్థితి దాపురిస్తుందని కొందరు శాస్త్రజ్ఞుల ఆవేదన. అభివృద్ధిచెందిన సాంకేతిక పరికరాలు, పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు ఖచ్చితమైన సమాచారాన్ని అందిస్తూ ప్రజల విశ్వాసాన్నిపెంచుకుంటూ ఆయా దేశాలు పురోగమిస్తుంటే మనదేశంలో కాలంచెల్లిన పరికరాలతో తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. వ్యవసాయానికి మూలాధారమైన ఈ వాతావరణ పరిశోధన, పరిశీలనపై ఇప్పటికైనా పాలకులు దృష్టిపెట్టాలి. రుతుపవనాల గమనాన్ని,వర్షపాతాలను ఎంతోముందుగా అంచనా వేయగలిగే సాంకేతిక పరిజ్ఞానపరికరాలను శాస్త్రజ్ఞులకు అందుబాటులోకి తేవాలి. పాలకుల మెప్పుకోసం కొందరు పంచాంగ పండితుల చిలుకజోస్యం,మరికొందరు శాస్త్రజ్ఞుల కాకిలెక్కలతో రైతుల జీవితాలతో ఆటలాడుకోవడం ధర్మంకాదు.

మానవుని చొరవను, స్వేచ్ఛను హరించడం ద్వారా అతని ప్రవర్తనను, నడవడిని తీర్చిదిద్దలేం.



అబ్రహం లింకన్

మనపట్ల ఎదుటివారు మంచిగా ప్రవర్తించేదీ లేనిదీ మన వైఖరిపై ఆధారపడి ఉంటుంది.



నెహ్రూ

## ప్రజావాక్కు



### గోప్యత అవసరమా?

ఒక ప్రత్యేక విమానంలో వచ్చిమరీ ముఖ్యమంత్రి గారికి ఆశీస్సులు ఇచ్చిన స్వామీజీ వ్యవహారంపై టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి గారి వివరణ మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. ఈ స్వామీజీ గారినేపథ్యం చూస్తేవారికి లాబీయింగ్ తప్పితే ప్రత్యేక అద్భుత శక్తులేమీ లేనట్లు అర్థమవుతున్నది. అసలు వారిని టిటిడిప్రత్యేక ఆహ్వానితునిగా నియమించడానికి ఎవరు సిఫార్సు చేశారు.ఇప్పుడు వారికి ఆహోదా లేకపోయినావారు తిరుమలలో నిబంధనలకు విరుద్ధంగా ప్రముఖులతోపాటు స్వామివారి దర్శనం కార్యక్రమాల్లో ఎలా పాల్గొంటున్నారు. వారు విజయవాడ ఎందుకు వచ్చారు. ముఖ్యమంత్రి గారిని ఆరు గంటలపాటు ఆశీర్వదించారంటే నమ్మశక్యంగా లేవు. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం సవివరంగా ఒకప్రకటన చేయాలి. లేకుంటే లాబీయింగ్ కోసమే వచ్చారని ప్రజలు భావిస్తారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### వలంటీర్‌లకు ఎవరు జీతాలివ్వాలి?

రాష్ట్రంలో వలంటీర్ల అధికారిక విధులేంటని న్యాయస్థానం ప్రశ్నిస్తోంది.ముఖ్యమంత్రి ఇప్పటికేవారు ఉద్యోగులే కాదని స్పష్టంగా చెప్పారు.అయితే పలువురు మంత్రులు, అధికారపార్టీ శాసనసభ్యులు వలంటీర్లను అధికార పార్టీ కోసం పని చేయాలని సమావేశాలు పెట్టి మరీ ఆదేశిస్తున్నారు. వారు అధికారపార్టీ ప్రయోజనాల కోసమే నియమించబడ్డారు అనేదిసుస్పష్టం.అలాగే నియమితులైన వలంటీర్లు అందరూ అధికార పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులే. మరి వారికి ఎలనెలా వేతనాలు ప్రభుత్వం చెల్లించడమేమిటి?వారి వేతనాలు పార్టీ చెల్లించాలి కానీ ప్రభుత్వం కాదు కదా? రాష్ట్ర గవర్నర్ ఈ మేరకు ప్రభుత్వానికి స్పష్టంగా ఆదేశించాలి. ఇప్పటి వరకు చెల్లించిన మొత్తాన్ని అధికార పార్టీ నుంచి రాబట్టాలి.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### అసత్యప్రచారం

ఇటీవలకాలంలో మనదేశంలో ఆత్మహత్యలు ఎక్కువైపోయాయి. కారణం ఏదైనా మనిషి మానసికంగా కృంగిపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇది పిరికివాళ్లు చేసేపని. మనం పుట్టినప్పుడు ఏమి తెచ్చుకోలేదు. పోయేటప్పుడు ఏదిరాదు. అటువంటప్పుడు ఉన్నప్పుడు అహంకారపడరాదు. లేనప్పుడు బాధపడరాదు. అన్నవస్త్రాలకు లోటులేకుండా ఉంటే చాలు. ప్రభుత్వాలు కూడా పేదలకు అనేక సంక్షేమ పథకాలు ఇస్తున్నాయి. మరి ఆత్మహత్యలెందుకు?

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### వేడిమి తీవ్రం

ఈయేడు వేసవి తీవ్రత దేశమంతా ఎక్కువగా ఉంది. అత్యధిక వేడిమి నమోదవుతుంది. మహారాష్ట్రలో జరిగిన ఒక భారీ బహిరంగ సభలో 13 మంది మరణించడం, మరో ఎనిమిది మంది ఆసుపత్రిపాలవ్వడం వేసవి తీవ్రతను తెలియబరుస్తోంది. నడి వేసవిలో పూర్తిస్థాయి జాగ్రత్తలుతీసుకోకుండా మిట్టమధ్యాహ్నం లక్షలాది మందితో సభనిర్వహించడం అనుచితం అయినప్పటికీ ఈ నివారింపదగ్గ మరణాలు అందరికీ కనువిప్పుకావాలి. ముఖ్యంగా ఉదయం11గంటల నుండి మధ్యాహ్నం మూడుగంటల వరకూ ఎండలో తిరగరాదు. వీలైనంత మేరకు నీడపట్టున ఉండాలి. అధికార వర్గాలు, రాజకీయ పార్టీలు ఆ సమయంలో సభలు,ప్రచార కార్యక్రమాలు నిర్వహించకుండా ఉండాలి. తప్పనిసరిఅయితే మంచినీళ్ల అందుబాటు,నీడ,గాలి వీచే ఏర్పాట్లు, ప్రాథమికచికిత్స అందుబాటులో ఉండేలా జాగ్రత్త తీసుకోవాలి.

-డా.డి.వి.జి శంకరరావు, పార్వతీపురం

### బలవుతున్న సామాన్యులు

ప్రభుత్వం పేరుతో కొన్ని రాజకీయ పార్టీలు వాటిని స్థాపించిన అధినేతలు సంక్షేమంపేరు చెప్పి శాశ్వత అధికారం కోసం ఎన్నికల్లో ఉచిత పథకాలకు శ్రీకారం చుట్టి ప్రభుత్వ ఏర్పాటుకి తమ బెర్తునుముందే ఖాయం చేసుకుంటున్నారు.అమాయక జనానికి పచ్చనోట్లను ఎరగా వేసి తమ సమీప ప్రత్యర్థిని ఓడించడానికి పరోక్షంగా రాజకీయ హత్యలకు పాల్పడుతున్నారు. ఒకవేళ ప్రజా బలంతో గెలిచిన అభ్యర్థులను అదే ప్రజాధనాన్ని ఎరగా వేసి, ఫిరాయింపుల పేరుతో తమ పార్టీలో కలుపుకుని ప్రజాస్వామ్యాన్ని, అసెంబ్లీ, పార్లమెంట్ వేదికగా ఖూనీ చేస్తూ ఎన్నికలను అపహాస్యం చేస్తున్నారు. సామాన్యులు పన్నులు కట్టే బానిసలుగా మాత్రమే మిగిలిపోతున్నారు.

-ఆర్.బి.రెడ్డి, వెంపల్లి

### పెరుగుతున్న కొవిడ్ కేసులు!

రాష్ట్రంలో కొవిడ్‌కేసులు, మరణాలు క్రమంగా పెరుగుతున్నాయి. అయినా రాష్ట్ర ప్రభుత్వం కావలసిన జాగ్రత్త చర్యలు చేపట్టినదాఖలాలు మృగ్యం.ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆక్సిజన్ ప్లాంట్లు పనిచేయడం లేదు. మెడికల్ కిట్లు లేని పరిస్థితి. మందులు, సిబ్బంది కొరత చెప్పనవసరంలేదు. 108అంబులెన్స్ వాహనాలు మొరాయిస్తున్నాయి. మహాప్రస్థానం అంబులెన్స్ సేవలు ఎప్పుడో నిలిపివేశారు.కేంద్రం నిధులు ఇచ్చినా కొవిడ్ వైరస్‌తో మరణించిన వారి కుటుంబాలకు ఇంకా పూర్తిస్థాయిలో చెల్లింపు జరగలేదు.వేతనాలు,పెండింగ్ బిల్లుల చెల్లింపులు అస్తవ్యస్తం.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

# పుడమి ఒడికి దూరమవుతున్న పచ్చని ప్రకృతి

**సైన్స్ సమస్యలకు కారణం కారాదు. ఆధునిక జీవనం పేరుతో మన పూర్వీకులు అపారమైన అనుభవ అందించిన అపారమైన అలనాటి జీవన సారాంశాన్ని జీవన విధానాన్ని హేళన చేసి,అనేక కష్టాలను కొనితెచ్చుకొన్నాం. ఇకనైనా సహజ సిద్ధమైన జీవనానికి అలవాటుపడాలి. జీవవైవిధ్యాన్ని కాపాడాలి. నాగాలాండ్, మిజోరం,మేఘాలయ వంటిప్రాంతాల్లో జీవవైవిధ్యం ఇంకా పరిరక్షించబడుతున్నది. ప్రకృతి సిద్ధమైన జీవన విధానం వలన గిరిజనులు ఇతర కొండప్రాంత ప్రజలు జీవించేచోట పలు జీవరాశుల మనుగడ కొనసాగుతున్నది. జీవవైవిధ్యమే ప్రకృతిలో చోటుచేసుకుంటున్న పలుసమస్యలకు పరిష్కారం. తాత్కాలిక ఉపశమన మార్గాలు శాశ్వత పరిష్కారం కాజాలవు. పర్యావరణ సమస్యలకు సత్వర పరిష్కార మార్గాలు కనుగొనాలి.**



సుంకవల్లి సత్తిరాజు

ఇతర గ్రహాల్లో జీవం ఉందో లేదో ఈనాటికీ శాస్త్రీయంగా నిరూపణకాలేదు. ఇప్పటివరకు మనకు తెలిసిన గ్రహాల్లో భూగ్రహ మొక్కటే జీవరాశుల మనుగడకు అనుకూలమైన గ్రహం. భూమికున్న ప్రత్యేక లక్షణాలు జీవజాలం వృద్ధి చెందడానికి తోడ్పడిన మాట వాస్తవం. ఇప్పటివరకు ఎన్నో జీవరాశులు భూమిపై అవతరించాయి. అనుకూల పరిస్థితుల నేపథ్యంలో మరికొన్ని అంతరించిపోయాయి. ప్రస్తుతం భూమిపై ఉన్న జీవరాశుల్లో సుమారు 800 కోట్ల మంది మానవులే.వీరి మనుగడ భూవాతావరణంపై, భూమిపైన, భూమిలోపల నిక్షిప్తమైన వనరులమీద ఆధారపడి ఉంది. భూమిపై నివసిస్తున్న మనకు భూమితో గల సన్నిహిత సంబంధాన్ని కాదనలేం. అలాంటి భూమిని, భూమికోసం పర్యావరణాన్ని పరిరక్షించవలసిన బాధ్యత మనపై ఉంది. మొక్కలను నాటడం, పర్యావరణాన్ని రక్షించడం హానికరమైన వ్యర్థాలను తగ్గించడం, పునరుత్పాదకేతర శక్తి వనరులపై ఆధారపడే పరిస్థితులను అధిగమించి,కాలుష్యానికి అడ్డుకట్ట వేయడం తక్షణ కర్తవ్యం.ధరిత్రి పరిరక్షణ కోసం ప్రపంచస్థాయిలో అవగాహన కలిగించడం, ప్రపంచ భూ పరిరక్షణ దినోత్సవం ప్రధాన ధ్యేయం. పరిశ్రమల వలన, మోటారు వాహనాల వలన వాయు కాలుష్యం పెరిగి పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి పెను ప్రమాదం పొంచి ఉందని అంతర్జాతీయ సమాజం ఏనాడో గుర్తించింది. పర్యావరణ సమస్యల వలన భూగ్రహానికి ఎదురయ్యే ప్రమాదాన్ని నివారించడానికి అనేక ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. 1969వ సంవత్సరంలో శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగిన యునెస్కో సమావేశంలో భూమి ప్రాధాన్యతను గుర్తించి, భూమి కోసం ఒక ప్రత్యేక దినోత్సవం కేటాయించాలని ప్రతిపాదించడం జరిగింది. తర్వాత జరిగిన అనేక చర్చల అనంతరం భూసంరక్షణ కోసం 1970వ సంవత్సరం నుండి ప్రతియేటా ఏప్రిల్ 22వ తేదీన 'ప్రపంచ ధరిత్రీ' దినోత్సవం జరుగుతున్నది. గతంలో జరిగిన ప్రపంచ ధరిత్రీ దినోత్సవాలకు కొనసాగింపుగా జరుగుతున్న ఈ సంవత్సరంపు వరల్డ్ ఎర్త్‌డే ఇన్వెస్ట్ ఇన్ అవర్ ప్లానెట్ అనే అంశంతో ప్రాధాన్యత సంతరించుకుంది. అడవులను నరికి వేయడం,శిలాజ ఇంధనాల వినియోగం ముఖ్యంగా బొగ్గు వినియోగం పెరగడం, గృహాల్లో వినియోగించే ఎలక్ట్రిక్, ఎలక్ట్రానిక్ పరికరాల వాడకం వలన భూతాపం పెరుగుతున్నది. భూగోళంలో వాతావరణ మార్పులు సంభవిస్తున్నాయి. గ్రీన్‌హౌస్ వాయువుల వలన భూగోళం వేడెక్కుతున్నది. కార్బన్ డై ఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ క్లోరోఫ్లోరో కార్బన్లు, హైడ్రోకార్బన్లు, మిథేన్ తదితర వాయువులను గ్రీన్‌హౌస్ వాయవులు అంటారు. పరిశ్రమల వలన రసాయనాల వ్యర్థాల వలన ప్లాస్టిక్ వినియోగం వలన భూగోళం పెను ముప్పు ఎదుర్కోవడం జరుగుతున్నది. భూతాపం వలన భారత్‌వంటి దేశాలతోపాటు చైనా, బంగ్లాదేశ్ వంటి పలు దేశాలు పలు సమస్యలను ఎదుర్కోబోతున్నాయి. న్యూయార్క్ లండన్ బ్యాంకాక్, ముంబై వంటి అనేక సముద్రతీర నగరాలకు పెను ముప్పు ఏర్పడబోతున్నది. కోట్లాది సంవత్సరాల క్రితం మహా విస్ఫోటనం ఫలితంగా భూమి ఏర్పడిందనే వాదన ప్రచారంలో ఉంది. భూమి ముందు ఏర్పడిందా, ఇతర గ్రహాలు ముందు ఏర్పడ్డాయా అనే సందేహానికి ఈనాటికీ స్పష్టమైన సమాధానం దొరకలేదు. భూమికి సంబంధించిన ఎన్నో ప్రశ్నలను చేధించడానికి శాస్త్రవేత్తలు నిరంతరం తపిస్తున్నారు. భూమి ఏర్పడినతర్వాత భూమిపై జీవించడానికి అనేక వనరులు ఏర్పడ్డాయి. దీనితో జీవజాలం ఏర్పడింది. మానవులతోపాటు వివిధ రకాల జీవరాశులు ఉద్భవించి మనుగడ సాగిస్తున్నాయి. ఇతర జీవరాశుల కంటే మానవ జాతి అత్యంత శక్తివంతమైనదిగా రూపాంతరం చెందింది. మానవుని తెలివితేటల నుంచి ఆలోచనా జ్ఞానం నుంచి సైన్స్ ఆవిర్భవించింది. శాస్త్రీయ ఆలోచనల ఫలితంగా ఎన్నో మార్పులు




రేపు ప్రపంచ 'భూ'సంరక్షణ దినోత్సవం

భూగోళంపై సంభవించాయి. కాలక్రమంలో మానవ జాతిలో ఇతర జీవరాశులపై ఆధిక్యత, ఆధిపత్యం పెరిగింది.మానవుల్లో దూరదృష్టి, విచక్షణ నశించి, స్వార్థం పెరగడం వలన సువిశాలమైన భూగ్రహం ప్రమాదంలో పడింది. ఒకప్పుడు అందమైన ప్రకృతిలో ఆరోగ్యకరమైన పర్యావరణంలో జీవించే పరిస్థితులు నేడు తలకిందులైనాయి.జనాభా విపరీతంగా పెరిగింది. అవసరం లేకపోయినా ఇబ్బడిముబ్బడిగా సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. పెరిగిన విలాసవంతమైన జీవన విధానం ప్రకృతిని విధ్వంసం చేస్తున్నది. నగర జీవనం అస్తవ్యస్తంగా మారింది. అడవులు నశించిపోతున్నాయి. పచ్చదనంతో వికసించిన ప్రకృతి నేడు దీనావస్థను చవిచూస్తున్నది.మానవ జీవన విధానంలో సహజ సిద్ధమైన పద్ధతులు నశించి పోయాయి. విషవాయువుల వలన వాతావరణం కలుషితమైపోయింది. గాలి,నీరు, ఆహారం కలుషితంగా మారింది. మానవ అవసరాల కోసం సృష్టించుకున్న అనేక విధానాలు మానవ విధ్వంసానికి దారితీస్తున్నాయి. పెరిగిన అవసరాలు భూమిపై సహజసిద్ధమైన వాతావరణాన్ని విచ్ఛిన్నం చేశాయి. పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యం, వ్యవసాయరంగంలో వినియోగిస్తున్న రసాయనాలు,పెరిగిన అభివృద్ధి మానవమనుగడకు ముప్పుగా మారింది. ప్లాస్టిక్ వినియోగం నిత్య జీవితంలో పెనవేసుకుపోయింది. వందల కోట్ల టన్నుల ప్లాస్టిక్ భూమిలోను, సముద్రాల్లోను పేరుకుపోయింది. ప్లాస్టిక్ భూమిలో కరగడానికి వేలాది సంవత్సరాల కాలం పడుతుంది. ప్లాస్టిక్ తగలబెట్టడం వలన కాలుష్యం మరింత పెరుగుతున్నది. స్వల్పస్థాయిలో జరుగుతున్న ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ వలన పెద్దగా ప్రయోజనం లేదు. ప్లాస్టిక్ తయారీ యూనిట్లను మూసివేయకుండా ప్లాస్టిక్ వాడుతున్న ప్రజలపైన, వ్యాపార సంస్థలపైన కొరడా ఝుళిపించడం వలన ప్రయోజనం లేదు.ప్లాస్టిక్ వినియోగం ఇలాగే కొనసాగితే భూగోళం ప్లాస్టిక్ నిలయంగా మారి, అనేక దుష్పరిణామాలు సంభవిస్తాయి. బొగ్గు, పెట్రోలు, సహజ వాయువు వంటివి శిలాజ ఇంధనాలు. కార్బన్ డై ఆక్సైడ్ ప్రధానంగా ఉండే ఇంధనాల వాడకం వలన పర్యావరణం దెబ్బతింటున్నది. వాహనాల్లో వినియోగించే ఇంధనాలు వాతావరణాన్ని నాశనం చేస్తున్నాయి. సహజమైన వనరుల ద్వారా లభ్యమయ్యే ఇంధన వనరులను వినియోగంలోకి తీసుకురావాలి. పునరుత్పాదక ఇంధన శక్తి వినియోగం పెరగాలి. బయోఎనర్జీ సూర్యరశ్మి, గాలి వలన లభించే శక్తి వనరులను శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా వినియోగించాలి. భూమిపై అనేక జీవరాశులు నివసిస్తున్నాయి.అయితే వాటిలో చాలా జీవరాశులు అంతరించిపోతున్నాయి. పంటపొలాల్లో ఉండే సహజమైన జీవజాతి మనం వినియోగించే పురుగు మందులు, ఇతర రసాయనాల వలన నశించిపోతున్నది. కాలుష్య కారకాల వలన మనతో మమేకమై జీవించే జీవజాతులు అంతర్ధానమై పర్యావరణానికి శాపంగా మారుతున్న పరిస్థితులు ఏర్పడు తున్నాయి. భూ ఉపరితలం వేడెక్కిపోవడం, సముద్రజలాలు కలుషితం కావడం వలన జరుగుతున్న పరిణామాలు భయంకరం గా ఉండబోతున్నాయి. ప్రపంచ జనభా 8 బిలియన్లకు చేరుకుం దని కొన్ని గణాంకాలు సూచిస్తున్నాయి. భారత జనాభా 140 కోట్లకు పెరిగిందనే అంచనాలున్నాయి. జనాభా విస్ఫోటనం ప్రకృ తిపైన, పర్యావరణంపైన పెను ప్రభావం చూపుతున్నది. జనావా సాల కోసం అడవులను నరికివేస్తున్నాం. రవాణా సౌకర్యాల కోసం పచ్చని భూములు హరించుకుపోతున్నాయి. ఆధునిక నాగరికత పేరుతో మానవ ప్రేరిత కాలుష్యాలు పెరిగిపోతున్నాయి. మనం వినియోగించే ప్రతీ వస్తువు కాలుష్యానికి కారణమవుతున్నది. ప్లాస్టిక్ వినియోగం పెరిగిపోతున్నది. కేవలం రీసైక్లింగ్ ప్లాస్టిక్ వ్యర్థాల సమస్యకు పరిష్కారం కాదు.ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించి, కాలుష్యరహితమైన వస్తువుల వినియోగానికి దోహదం చేయాలి. ప్రజలను సహజసిద్ధమైన జీవనశైలికి సంసిద్ధం చేయాలి. భోగాలు పెరిగితే రోగాలు పెరుగుతాయన్న నానుడి అక్షరసత్యం. మానవ సుఖసౌఖ్యాల కోసం ఏర్పడిన సైన్స్‌పరిశోధనల ద్వారా అనేక ఆవిష్కరణలు వెలువడ్డాయి. విచక్షణతో సైన్స్‌ను వినియోగించుకోవడమే ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న పలు సమస్యలకు మూలకారణం. సైన్స్ సమస్యలకు కారణం కారాదు. ఆధునిక జీవనం పేరుతో మన పూర్వీకులు అపారమైన అనుభవ అందించిన అపారమైన అలనాటి జీవన సారాంశాన్ని జీవన విధానాన్ని హేళన చేసి,అనేక కష్టాలను కొనితెచ్చుకొన్నాం. ఇకనైనా సహజ సిద్ధమైన జీవనానికి అలవాటుపడాలి. జీవవైవిధ్యాన్ని కాపాడాలి. నాగాలాండ్, మిజోరం,మేఘాలయ వంటిప్రాంతాల్లో జీవవైవిధ్యం ఇంకా పరిరక్షించబడుతున్నది. ప్రకృతి సిద్ధమైన జీవన విధానం వలన గిరిజనులు ఇతర కొండప్రాంత ప్రజలు జీవించేచోట పలు జీవరాశుల మనుగడ కొనసాగుతున్నది. జీవవైవిధ్యమే ప్రకృతిలో చోటుచేసుకుంటున్న పలుసమస్యలకు పరిష్కారం. తాత్కాలిక ఉపశమన మార్గాలు శాశ్వత పరిష్కారం కాజాలవు. పర్యావరణ

# హింసకు చరమగీతం ఎప్పుడు?


ఐ.పి.రావు

చరిత్ర పుటల్లో అనేక చీకటి అధ్యాయాలు, కన్నీటి గాధలు, అంధకార సంఘటనలు మనం అందరం ఏదో సమయంలో అధ్యయనం చేసిన వాళ్లమే. ముఖ్యంగా మత మారణహోమాలు క్రూసేడులు, జాత్యహంకారంతో హిట్లర్ చేసిన మారణకాండ, దక్షిణ ఆఫ్రికా, అమెరికా వంటి దేశాల్లో జాతివివక్షత, భారత్‌లో అగ్రకులాల దాడులు, పేదలపై ధనికుల దాడులు, గోద్రా అల్లర్లు, స్వేచ్ఛ కోసం పోరాడితే మరణశిక్షలు, ప్రశ్నిస్తే ప్రాణాలు తీసేయడం, వలసపాలకుల దౌర్జన్యాలు, జలియన్ వాలాబాగ్ ఉదంతం ఇలాఒకటేమిటి అనేక చీకటికోణాలు. అందుకే శ్రీశ్రీ ' ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం, నరజాతి సమస్తం పరపీడన పరాయత్వం' అన్నారు. దీనికంతటికి కారణం మానవుని స్వార్థం, ఆధిపత్యమే. ఒక వ్యక్తిపై లేక సమూహంపైన కొందరి ఆర్థిక,రాజకీయ, సామాజిక ఆధిపత్యమే అని సూక్ష్మంగా గ్రహించవచ్చు. సాటి మానవులను తోటి వారిగా (అందరూ సమానమే) అనుకోలేనంత కాలం ఈ అమానుష సంఘటనలు జరుగుతూ చీకటి చరిత్రకి పునాదులు వేస్తూనే ఉంటారు. ఇక ఇటీవల కాలంలో మయన్మార్‌లో జుంటా ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో సమావేశమైన 100 మందిపై ఆకాశమార్గాన వారిపై బాంబులు కురిపించి హతం చేయడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన సంఘటన మనం చూశాం. దక్షిణ సూడాన్‌లో దాడులు, నిత్యం అట్టుడుకుతున్న ఇజ్రాయెల్, పాలస్తీనా గొడవలు, ఆఫ్రికా, అఫ్ఘనిస్థాన్, పాక్ వంటి ప్రదేశాల్లో తరచూ జరుగుతున్న దాడులు.మానవ మారణకాండకు నిలువెత్తు నిదర్శనంగా మన అందరినీ ప్రశ్నిస్తున్న సంఘటనలు. మానవత్వమా నీవెక్కడ? అనే ప్రశ్న. ఈ పరిణామాలు పూర్తిగా కాలగర్భంలో కలిసిపోవాలంటే ముందుగా పాలకుల విధానాలు, స్వభావాలు మారాలి. కుల,మత, జాతి లింగ ప్రాంతీయ భాషా వంటి ఆధారంగా చేసే పాలనకు చరమగీతం పాడాలి. ముఖ్యంగా మనలాంటి దేశంలో రాజకీయాలను మతానికి ముడిపెట్టే ధోరణికి స్వస్తిపలకాలి. లౌకిక విధానాన్నిఅమలు చేయాలి. మతమౌఢ్యంతోనే దాదాపు ఈ ప్రపంచంలో జరుగుతున్న దాడులు అధికంగా నమోదు అవుతున్నాయి. మనదేశంలో కూడా వివిధ మైనారిటీ వర్గాల వారి మీద, అట్టడుగున ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజల మీద జరిగిన దాడులు కోకొల్లలు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్బైఐదు సంవత్సరాలు పూర్తయినా భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 72 సంవత్సరాలు అయినా, అందరికీ సమానమైన హక్కులు లభించకపోవడం గమనార్హం. అనేక మంది పాలకులు పార్టీలు రాజ్యాంగ బద్ధంగా ప్రమాణం చేసినా, పరిపాలనలో మాత్రం కొన్నిఉన్నత వర్గాల ప్రజలకు అనుకూలంగా పాలన అందించడం జరుగుతుంది. ఇది వాస్తవం. ఇకనైనా పాలకుల విధానాలు, స్వభావాలు మారాలి. ముఖ్యంగా యువత నేటి పాలకుల విధానాలపై విశ్లేషణ చేయాలి. ముఖ్యంగా ఈ ఆధునిక కాలంలో శాస్త్ర సాంకేతిక విజ్ఞానంతో ముందుకు సాగాలి. మధ్యయుగాల సంకుచిత భావాలకు స్వస్తిపలకాలి.శాంతియుతంగా సామ్యవాద భావాలతో కదలాలి. అమెరికా వంటి దేశాల్లో గన్‌కల్చర్ పెరుగుతూ అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. కుటుంబ సభ్యుల మధ్య అవగాహన పెరగాలి. ముఖ్యంగా అమెరికా తన ఆధిపత్య ధోరణులకు స్వస్తిపలకాలి. ప్రపంచం అంతానా గుప్పిట్లో ఉండాలనే తపననుంచి బయటపడాలి. పరోక్షంగాయుద్ధాన్ని ప్రోత్సాహిస్తున్న 'నాటో' తన ఆలోచనలను సమీక్షించుకోవాలి. ఐక్యరాజ్యసమితి పనితీరు మెరుగుపరుచుకోవాలి. వివిధ దేశాల మధ్య సమస్యలను చర్చల ద్వారానే పరిష్కారం అందివ్వాలి. శరణార్థులు, వలసలు అరికట్టేందుకు చర్యలు చేపట్టాలి. ప్రతీ దేశం ప్రజాస్వామ్య పాలన పాటించడం ద్వారానే ఈఅమానుష మానవ మారణకాండకు స్వస్తిచెప్పగలరు. ప్రపంచంలోనే మొట్ట మొదటి మానవ హక్కులను ప్రకటించి మాగ్నాకార్ట ప్రస్తుతం ఉన్న ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల ప్రకటన, వివిధ దేశాల రాజ్యాంగాలు ఆయా దేశాల ప్రజలకు ఇచ్చిన హక్కులు, భద్రత ఈ యావత్ ప్రపంచంలో ఉన్న మానవాళికి అందించిన సమానంగా జీవించే హక్కుకు రక్షణగా ఉంటాయి. అన్నిటికంటే ముఖ్యంగా అందరికీ విద్యఅందించుటకు ప్రయత్నాలు చేయాలి. అప్పుడు మాత్రమే ప్రతీ ఒక్కరూ కులం,మతం,ప్రాంతం, వర్గం భాష లింగ వంటి సంకుచిత భావాలకు స్వస్తిచెప్పి సర్వేజనా సుఖినోభవంతు అనే భావనతో ఈ ధరణిపై విరాజిల్లుతారు. ●

# పాలనాయంత్రాంగానికి వెన్నెముక పౌర సేవలు

రామ కిష్టయ్య సంగనభట్ల

జాతీయ పౌర సేవల దినోత్సవం ఏప్రిల్ 21న దేశ వ్యాప్తంగా ప్రతియేటా నిర్వహిస్తారు. భారత పౌర సేవలు, (సివిల్ సర్వీసెస్) అంటే ప్రభుత్వ అధికారులు దేశానికి, ప్రజలకు చేసే సేవలు. భారత పరిపాలనా వ్యవస్థలో ఈ భారత పౌర సేవలు అతిముఖ్యరంగం. భారతీయ పార్లమెంటరీ ప్రజాతంత్ర వ్యవస్థలో పరిపాలనా బాధ్యతలను నిర్వర్తించే గురుతర బాధ్యత ఈ రంగానిది. ప్రజాస్వామ్యంలో ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రతినిధులు ప్రభుత్వంలో ఉంటూ మంత్రులుగా వ్యవహరిస్తారు. అలా కొద్దిమంది ప్రజాప్రతినిధులు పరిపాలన సాగించడం సాధ్యం కాని విషయం. సేవారంగంలో గల సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనే బాధ్యతను పౌరసేవల అధికారులు నిర్వర్తిస్తారు. ప్రభుత్వ ప్రతినిధులుగా శాసనకర్తలుగా, మంత్రులు పాలసీలను తయారు చేస్తే, సేవారంగం వాటిని అమలుపరుస్తుంది. పౌర సేవల వ్యవస్థ పరిపాలన యంత్రాంగానికి వెన్నుముక లాంటిది. ఇది రిపబ్లిక్ ఆఫ్‌ఇండియా శాశ్వత కార్యనిర్వాహక శాఖ.ప్రభుత్వం రూపొందించిన విధానాలను, పథకాలను క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు జరిపే బాధ్యత పౌర సేవకులదే. పౌర సేవల విభాగాలు మూడుగా విభజింపబడ్డాయి. ఇవి రాజ్యాంగ అధికారాలచే ఏర్పాటు చేయబడ్డాయి. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఎఎస్), ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్), ఇండియన్ ఫారెన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్)లతోపాటు సెంట్రల్ గ్రూప్ ఏ అండ్ గ్రూప్‌బి తదితర సర్వీసులు. ప్రస్తుతం అమలులో ఉన్న భారత పౌరసేవారంగం (ఇండియన్ సివిల్‌సర్వీసెస్) పూర్వ బ్రిటిష్ ఇండియా భారత ప్రజాసేవ విధానాలపై ఆధారపడి భారత విభజన జరిగిన 1947 తరువాత నుండి అమలులోకి వచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, తద్వారా ప్రజలు వారి వారి ప్రాథమిక హక్కులను పొందేలా చూడాలన్న ఉద్దేశ్యంతో జాతీయపౌర సేవల సంస్థ 2016 ఏప్రిల్ 21ఈ పౌర సేవల దినోత్సవాన్ని ప్రారంభించింది. పౌర సేవల అధికారుల పనుల కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు, ప్రశంసించేందుకు పౌర సేవల దినోత్సవాన్ని ప్రతియేడాది నిర్వహిస్తున్నారు. బ్రిటిష్ కాలంలోనే పౌర సేవలు అనే పదం పుట్టింది. వారన్ హెస్టింగ్స్, చార్లెస్ కార్న్ వాలిస్, ఈ సేవలకు పునాదులు వేశారు. బ్రిటిష్ రాజ్ నుంచి పూర్తిగా స్వేచ్ఛ విముక్తులై తర్వాత




అడ్మినిస్ట్రేటివ్ విధానాన్ని పరిపాలనా విభాగం చూసుకునేది. భారతీయుల పౌర సేవల స్థానంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులను తీసుకొచ్చారు. బ్రిటిష్ పాలనలో ఉన్న ఇండియన్ సివిల్ సర్వీస్ భారత స్వతంత్ర ప్రతిపత్తి అనంతరం ఆల్ ఇండియా సివిల్ సర్వీస్‌గా మారింది. ఏప్రిల్ 21, 1947న స్వదేశీ పార్లమెంటు సభ్యుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అఖిల భారత సేవలను ప్రారంభించారు.1947లో ఢిల్లీలోని మెట్‌కాల్ఫ్ హౌస్‌లో స్వతంత్ర భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ ఆఫీసర్ల ప్రొబేషనర్లను ఉద్దేశించి ప్రసంగించిన రోజు జ్ఞాపకార్థం ఈ తేదీని ఎంచుకున్నారు. అతను సివిల్ సర్వెంట్లను స్టీల్ ఫ్రేం (ఉక్కు చట్టం) ఆఫ్ ఇండియాగా పేర్కొన్నాడు. అటువంటి మొదటి కార్యక్రమం 21 ఏప్రిల్ 2006న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగింది. పౌర సేవల అధికారులు కేంద్రప్రభుత్వం, రాష్ట్రాలు, పబ్లిక్ రంగసంస్థలలో పట్టున్న, వ్యూహాత్మక స్థానాలున్నవారు. ఈ అధికారులు ప్రభుత్వ విధానాలను అమలు పరచి పర్యవేక్షిస్తారు. ప్రభుత్వం వారు చేపట్టే పనులకు, విధానాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఉన్నతమైన సేవలందించిన వ్యక్తులకు బృందాలకు పురస్కారాలను ప్రదానం చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన చాలా మంది అధికారులకు వారి అసాధారణమైన సేవలకు గుర్తింపుగా ప్రధానమంత్రి పురస్కారాన్ని ఇస్తారు. అత్యుత్తమ సేవలను అందించిన వారికి 'ప్రధాన మంత్రి' అవార్డును ఇస్తారు. పౌర సేవల విషయంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి భవిష్యత్తులో ఎలాంటి ప్రణాళికలు రూపొందించాలోనన్న అంశంపై పౌరసేవల ఉద్యోగులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడతాయి. పౌరసేవల గురించి, పౌరుల హక్కుల గురించి గ్రామస్థాయిలో గ్రామస్తులకు, విద్యార్థులకు అవగాహన కలిపిస్తారు. విశ్వవిద్యాలయ పట్టభద్రులు, పైబడి విద్యగల వారిని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఒక ప్రత్యేక పరీక్షా విధానం ద్వారా సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్, ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీసెస్ పరీక్షలు నిర్వహించి అర్హత పొందినవారిని ఆయా సేవా రంగాలలో నియమిస్తారు. ముఖ్యమైన కార్యక్రమాలకు వినూత్న ఆవిష్కరణలకు చెందిన కేటగిరిలలో పురస్కారాలను ఇస్తుంటారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, దీన్‌దయాల్ ఉపాధ్యాయ కౌసల్ యోజన, నమామిగంగే యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛభారత్, డిజిటల్ చెల్లింపుల వంటి కీలక కార్యక్రమాల అమలు ప్రాతిపదికన అవార్డుల ప్రదానం చేస్తారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాలు నవీన భారతానికి ఎంతో కీలకంగా ఉంటున్నాయి. నూతన భారత కలలను సాకారం చేసేందుకు ఈ అవార్డులను ప్రోత్సాహకంగా అందిస్తున్నారు. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## పల్నాట ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుక

**చిలకలూరిపేట,ఏప్రిల్20,ప్రభాతవార్త:** టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు మాజీమంత్రి ప్రత్తిపాటి ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో గురువారం వైభవంగా నిర్వహించారు. ఐటిడిపి ఆధ్వర్యంలో ఎర్పాటుచేసిన భారీ కేక్‌ను ప్రత్తిపాటి కట్‌చేసి పార్టీ శ్రేణులకు తినిపించారు. అనంతరం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహనికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రత్తిపాటి



మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సుకై నిరంతరం తపించే నిత్య కృషీవలుడు నారా చంద్రబాబు నాయుడు అని ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నానని తెలిపారు. ఈ రాష్ట్ర పురోభివృద్ధికోసం మరలా ఈ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా నడిపించేందుకు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకొని నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నానని ప్రత్తిపాటి వివరించారు.

**'సిఎం జగన్ మాటలను ప్రజలు విశ్వసించటం లేదు'**

అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ పాలన చూసిన తరువాత చంద్రబాబు నాయుడు పాలన కావాలని ఇప్పటివరకు సైకిల్‌కు ఓటు వేయని వారుకూడా కోరుకుంటున్నారని ప్రత్తిపాటి అన్నారు. అదికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అయినా ఒక్క ఇటుక బిళ్ల కూడా పెట్టి కట్టడం చేతకాని ముఖ్యమంత్రి మూడు రాజధానులు కడతానంటే ప్రజలు నమ్ముతారని ప్రశ్నించారు. పరిపాలనా రాజధాని విశాఖపట్నం మారుస్తానని చెప్పినా అక్కడి ప్రజలు జగన్‌మాటలు నమ్మటంలేదన్నారు. అందుకే మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో ఆ ప్రాంతంలో టిడిపి అభ్యర్ధి చిరంజీవిని భారీ మెజారిటీతో గెలిపించడమే అందుకు నిదర్శనం అన్నారు. అయినా ఆగస్టునాటికి విశాఖపట్నాన్ని పరిపాలనా రాజధానిగా మారుస్తానంటూ జగన్ ప్రకటించి అక్కడి ప్రజలను మోసం చేస్తున్నారని ప్రత్తిపాటి విమర్శించారు. పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ముఖ్య నాయకులు, మూడు మండలాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, టిడిపి కౌన్సిలర్లు, మహిళా నాయకులు, అనుభంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన దర్గా ఉరుసు

**పెదకాకాని, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :**

హజరత్ ఖాజాషహీద అవులియా దర్గా 535వ ఉరుసు మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఉరుసు సందర్భంగా రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కిలారి రోశయ్య లు దర్గానందు ప్రత్యేక ప్రార్ధనలు



నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ దర్గా ఉరుసు మహోత్సవం జరుపుకోవడం కులమతాలకు అతీతంగా ఉరుసు మహోత్సవంలో భక్తులు వేలాదిగా పాల్గొనడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. స్థానిక ఎమ్మెల్యే కిలారి రోశయ్య మాట్లాడుతూ దర్గా అభివృద్ధికి కావాల్సిన అన్ని కార్యక్రమాలు ప్రభుత్వ సహకారంతో పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఉరుసు మహోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యల తీసుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి తుల్లిమిల్లి శ్రీనివాసరావు, వైకాపా ఉదయశంకర్, జాకీర్, రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు నుండి తమకు ప్రాణహాని

### : సిఎం జగన్‌కు విన్నవించుకుంటున్న వైసిపి నేతలు

**విజయవాడ, ఏప్రియల్ 20, ప్రభాతవార్త**

కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు నుండి తమ కుటుంబానికి ప్రాణహాని ప్రమాదముందని వైసిపి మహిళా నేత యలవర్తి భవానీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. గురువారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతు రియల్టర్‌గా తన భర్తను 2021లో కలిదిండికి సర్పంచ్‌గా నిలబెడతానని చెప్పి తరువాత వేరొకరితొ సర్పంచ్‌గా పొటీ చేయించారన్నారు. దాంతో తన భర్త ఇండింపెండెంట్‌గా పోటీ చేసినప్పటినుండి తన భర్తను ఎమ్మెల్యే పలుమార్లు దాడులు చేయిస్తుండడంతో తాము పోలీసులకు ఫిర్యాదు చేశామని కానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. తమకు వారినుండి ప్రాణహాని వుందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, సిఐ, ఎస్ఐలపై చర్యలు తీసుకోవాల్సిందిగా ముఖ్యమంత్రిని తాము వేడుకుంటున్నామన్నారు.

# గుంటూరు వార్త

## మంగళగిరి నుంచే సిట్టింగ్ ఎమ్మెల్యే ఆర్కే పోటీ

### --లోకేష్‌కు సరిజోడి ఆర్కేనే--రాజ్యసభ సభ్యుడు ఆళ్ళ ఆయోధ్య రామిరెడ్డి

**మంగళగిరి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :**

సీఎం జగన్మోహనరెడ్డి ఆలోచనే ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి ఆలోచన అని,మంగళగిరి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దాలన్నదే ఎమ్మెల్యే ఆర్కే ధ్యేయమని రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి పేర్కొన్నారు.గురువారం నగర పర్యటనకు విచ్చేసిన ఆయన విలేకరులతో మాట్లాడారు.ఎమ్మెల్యే ఆర్కే మాములు వాడు కాదని..సూపర్..డూపర్ హిట్ అని,ఆయనకు డబ్బులు అవసరం లేదన్నారు.నియోజకవర్గ ప్రజలే ఆయనకు ఆయుధమని,వారే ఎమ్మెల్యే ఆర్కేకు అండగా నిలుస్తారని చెప్పడంలో తనకు ఎటువంటి సందేహాం లేదన్నారు.తన సోదరుడు,ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ప్రజలకు అండగా నిలిచే మనిషి అన్నారు.నీతి,నిజాయితీ,ముక్కుసూటి తనంతో వైఎస్సార్‌సీపికి మా నాయకుడికి అండగా నిలిచిన వ్యక్తి ఆర్కే అన్నారు.2014అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్కే పోటీ చేసినప్పుడు కొన్ని అనివార్య కారణాల వల్ల అండగా నిలబడలేకపోయామని,ఈ సారి ఎమ్మెల్యే ఆర్కే కు ఖచ్చితంగా తాను,తన కుటుంబం అండగా ఉంటుందన్నారు.ఇప్పటికే సిట్టింగ్ ఎమ్మెల్యే ఆర్కే ఎంతో కష్టపడి పని చేస్తున్నాడని,మంచిపేరు తీసుకొస్తున్నాడని చెప్పారు.రానున్న ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆర్కేనే మంగళగిరిలో ఖచ్చితంగా పోటీ చేస్తాడన్నారు.అయినా సీట్లు కేటాయింపు అనేది పార్టీ వ్యవస్థాగత





నిర్ణయమన్నారు.పేదవారికి,కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉండాలనే ఆలోచన కమ్యూనిస్టు భావమని,అలాంటి భావన సీఎం జగన్మోహనరెడ్డికి ఎమ్మెల్యే ఆర్కేకు ఉన్నాయన్నారు.సీఎం విద్య,వైద్య రంగాలపై ఫోకస్ పెట్టారని గుర్తుచేశారు.పేదలకు కడుపు నించి సంక్షేమ కార్యక్రమాలు...కాళ్ళమీద నిలబడే సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు.పేదల ఫిజికల్ ఎసర్ట్స్ పై దృష్టి సారించారని, అందులో భాగంగా జగనన్న కాలనీలను నిర్మించారన్నారు.రానున్న 5-10ఏళ్ళల్లో జగనన్న కాలనీలు విప్లవాత్మకమైన ఆస్తులను క్రియేట్ చేయనున్నాయని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా పేదలకు 34లక్షల పట్టాలు మంజూరు చేయడంతోపాటు కొన్ని లక్షల ఇళ్ళు నిర్మిస్తే ప్రతిపక్షాలు ప్రభుత్వం రెండు మూడు లక్షల కోట్లు అప్పులు చేసిందని విమర్శించడం సరికాదన్నారు.రానున్న 5-10సంవత్సరాల కాలంలో జగనన్న కాలనీ ఆస్తులే రూ.25లక్షల కోట్ల నుంచి రూ.30లక్షల కోట్లకు చేరుకోనున్నాయని గుర్తుచేశారు.రాష్ట్ర ప్రజలకు ఇంత పెద్ద మొత్తంలో ఆస్తులను కూడబెట్టే ప్రయత్నంతోపాటు పారదర్శక పరిపాలన చేస్తూ పేద,మధ్య,తరగతి ప్రజలకు అండగా నిలబడిన సీఎం జగన్మోహనరెడ్డి కి రానున్న ఎన్నికల్లో ప్రజలు కూడా అండగా నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## బత్తుల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

**గుంటూరు కలెక్టరేట్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించాలని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ అన్నారు.గురువారం హ్యాపీ డెంటల్ క్లినిక్ ఆధ్వర్యంలో చైర్మన్ బత్తుల దేవానంద్ నేతృత్వంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చైర మ్‌న్ బత్తుల దేవానంద్ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిత్యం బిజిగా ఉండే భాధ్యతగల ఉద్యోగుల



శ్రేయస్సుకే ఈ వైద్యశిబిరం ఏర్పాటుచేసినట్లు తెలిపారు.ఉచిత వైద్య సేవలతోపాటు మందులు పంపిణీ చేసిన హ్యాపీ డెంటల్ క్లినిక్ సిబ్బందిని దేవానంద్ అభినందించారు.కార్యక్రమంలో కార్యదర్శి ఝూనీస్,సిబ్బంది పాల్గొన్నారు.

## పార్క్‌లో కొత్తగా ఫుడ్ కోర్టును,ప్లే ఎక్విప్‌మెంట్‌ను ఏర్పాటు చేయాలి

### : కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 20,ప్రభాతవార్త**

కెఎల్ రావు పార్క్ లోపల నూతనంగా నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం,కొత్తగా ఫుడ్ కోర్టును,ప్లే ఎక్విప్‌మెంట్స్‌ను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనర్ సప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా గురువారం ఆయన నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మిలు అధికారులతో కలిసి 46వ డివిజన్ పరిధి లోని కెఎల్ రావు పార్క్,కొండ ప్రాంతాల్లో,పలు వీధుల్లో పర్యటించారు. కెఎల్ రావు పార్క్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి



చేపట్టిన ఆధునీకరణ పనులన్నీ త్వరగా పూర్తి చేయాలన్నారు. కెఎల్ రావు పార్క్‌ను వాటర్ థీం పార్క్‌గా రూపొందించాలని, దానిలో భాగంగా పార్క్ లోపల నూతనంగా నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియంతో పాటు కొత్తగా పుట్ కోర్టు,ప్లే ఎక్విప్‌మెంట్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం కొండ ప్రాంతాల్లో,పలు వీధుల్లో పర్యటించి సివిఆర్ ఫ్లైఓవర్ దిగువున రోడ్డు పక్కన ఉన్న నగరపాలక సంస్థ స్థలాన్ని పరిశీలించి అక్కడ శానిటరీ ఆఫీసు బిల్డింగు నిర్మాణం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్)కెవి సత్యవతి,చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకరరావు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు నారాయణమూర్తి,ఏఎస్ఎన్ ప్రసాద్,ఎస్ఇ(వర్క్స్)నర్సింహమూర్తి,ఏడిహెచ్ శ్రీనివాస్,హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**ఎ కొండూరు, ఏప్రియల్ 20, ప్రభాత'వార్త' :**

తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదినోత్సవాన్ని ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు పట్టణంలో తెలుగు యువత ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు పాల్గొని మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ గల నాయకుడని, చంద్రబాబు లాంటి ప్రజా సేవకుడు నేటి తరానికి ఎంతైనా అవసరం ఉందని, చంద్రబాబు 2024లో



ఎన్నికల్లో రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలసిన అవసరం ఉందని, చంద్రబాబు ద్వారానే రాష్ట్ర అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, అందువల్ల ప్రజలు, ముఖ్యంగా యువత, మహిళలు చంద్రబాబు పాలన కోసం రాష్ట్రంలో అరాచక పాలన సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని ఎదురు చూస్తున్నారని స్వామిదాసు పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ ఎన్.సుధారాణి తిరువూరు ఎఎంసి మాజీ చైర్మన్ తాళ్లూరి రామారావు, హౌసింగ్ బోర్డు మాజీ చైర్మన్ సుంకర కృష్ణమోహన్‌రావు, షేక్ అబ్దుల్ హుస్సేన్ ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపిపి వాసం మునియ్య, బొమ్మసాని మహేష్, వంశీ, బిసి నాయకులు పర్వతం శ్రీనివాసరావు, సింధు, శ్రీను తదితరులు పాల్గొని మాట్లాడుతూ చంద్రబాబు ఆయురారోగ్యాలతో అష్టఐశ్వరాలతో నిండు నూరెళ్లా జీవించాలని దేవుడిని ప్రార్ధించారు. చంద్రబాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఒకరోజు అన్న క్యాంటీన్ నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే స్వామిదాసు స్వయంగా వడ్డించి మాట్లాడుతూ జగన్ సిఎం అయ్యాక పేద ప్రజల అన్నార్తుల ఆకలదప్పులు, క్షుద్బాద తీర్చడం కోసం పెట్టిన అన్న క్యాంటీన్‌లను రద్దు చేయడం దుర్మార్గమని పేదల నోటికాడ అన్నం తీయడం మహాపాపమని సిఎం జగన్ ఈ నిర్ణయంలో మానవత్వాన్ని దాతృత్వాన్ని మండగలిపాడని స్వామిదాస్ ఆక్షేపించారు.

## భగ.. భగ మంటున్న సూర్య భగవానుడు

**కారంపూడి, ఏప్రిల్ 20 ప్రభాతవార్తః** భగభగమంటూ సూర్య భగవానుని ఉగ్ర రూపానికి ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వడగాల్పులతో ప్రజలు ఇంటి నుంచి బయటకు రావాలంటేనే జంకుతున్నారు. మండలంలో గురువారం 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఉదయం 7 గంటల నుంచే ప్రచండ భానుడి ఉగ్రరూపం సాయంత్రం 6 గంటల దాకా ఉండడంతో ప్రజలు ఇళ్లకే పరిమితమవుతున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. వ్యవసాయ కూలీలు పనులకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచనలు జారీ చేశారు. సూర్య భగవానుని ఉగ్రరూపానికి రహదారులు నిర్మానుష్యంగా మారాయి. ఎప్పుడు ప్రజలతో రద్దీగా ఉండే బస్టాండ్ సెంటర్, చెక్‌పోస్టు సెంటర్, ఇందిరా నగర్ కాలనీ, సినిమా హాల్ సెంటర్లు బోసిపోయాయి. పిల్లలు, వృద్ధులు ఎండ వేడికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

**శీతల పానియాలపై దృష్టి**

ఎండవేడికి తట్టుకునేందుకు ప్రజలు శీతల పానియాలపై దృష్టి



పెట్టారు. కొబ్బరి బొండాలు, మజ్జిగ, కూల్‌డ్రింక్స్, పుచ్చకాయలు, తాటి ముంజలు కొనుగోలు చేస్తున్నారు. వేసవి నుంచి తట్టుకునేందుకు శీతల పానియాలు ఉపయోగపడతాయని పలువురు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యాపారులు శీతల పానియాలను అందుబాటులోకి తెచ్చారు. కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు.

**చలివేంద్రాలు ఏర్పాటు**

వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రధాన రహదారుల్లో స్వచ్ఛంద సంస్థలు సేవా దృక్పధంతో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రధాన కూడళ్లలో పాదాచారులకు, వాహనదారులకు అందుబాటులో ఉండేలా చలివేంద్రాలు ఉపయోగకరంగా ఉంటుంది పలువురు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి కార్యాలయానికి వచ్చే వారికి తాగునీటిని అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇందిరా నగర్ కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చలివేంద్రాన్ని ఆ ప్రాంత వాసులు ఏర్పాటు చేశారు. బస్టాండ్ సెంటర్లో బస్‌షెల్టర్ల వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

# పలుచోట్ల ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**గుంటూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:**

**ఎన్నారై తెదేపాసెట్ ఎంపవర్మెంట్ సెంటర్ ఆధ్వరంలో**

దేశం గర్విచదగ్గ ఉత్తమ నాయకత్వం, యువతరాలకు అధినేత కలిగిన నేత చంద్రబాబునాయుడు అని ఎన్నారై టిడిపి సెల్ నేతలు పేర్కొన్నారు. కేంద్రకార్యాలయంలోజరిగిన చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకల్లో ప్రముఖులు పాల్గొన్నారు. ఈసందర్భంగా తెలుగు దేశంపార్టీ ప్రతినిది కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఎన్నారై టిడిపి సెల్ కోఆర్డినేటర్ చప్పిడి రాజశేఖర్, ఎంపవర్‌మెంట్ ఫ్యాకల్టీస్ యామిని, భాను, భవాని, హిమబిందు, ఉమ, అధికారి, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా బాబు బర్త్‌డేకేక్‌ను కట్‌చేశారు. ఈసందర్భగా చంద్రబాబు ఆలోచనా విధానంతో డాక్టర్ వేమూరి రవి ఆధ్వర్యంలో ఎన్నారై టిడిపి సెల్ ఎంపవర్‌మెంట్ సెంటర్ ద్వారా నిరుద్యోగులకు అనేక రకాల కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తూ ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. ఐటిఐ పూర్తిచేసిన వారికి



గల్ఫ్‌దేశాల్లో ఉద్యోగాలకు శిక్షణ, బిటెక్ పూర్తిచేసినవారికి జావా, పైథాన్, డాటా ఎనాలిటిక్స్ వంటి సాఫ్ట్‌వేర్‌కోర్సులు నేర్పి మంగళగిరిలోని యుఎస్‌ఏ అనుబంధ సంస్థల్లోఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా డీగ్రీ చేసినవారికి డిజిటల్ మార్కెటింగ్, టాల్లీ, హెచ్‌ఆర్ రిక్యూట్‌మెంట్ కోర్సులు నేర్పించి పలు కంపెనీల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్టు తెలిపారు.



**గురజాలలో....** గురజాల పట్టణంలోతెదేపా అధినేతచంద్రబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.. చల్లగుండ్ల చారిటబుల్‌ట్రస్టు, తెదేపా సీనియర్ నేత డాక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గంగవరం అక్షర ఫౌండేషన్ వృద్ధాశ్రమం, గుజాల పట్టణంలోని అనిగ్రీస్ వృద్ధాశ్రమంలో వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేశారు.. అనంతరం పెద్దఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.. ఈసందర్భంగా డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చంద్రబాబుకు మళ్లీ ప్రజలు మద్దుతు తెలపాలని కోరారు. కార్యక్రమంలోవృద్ధాశ్రమం నిర్వహకులు యేసయ్య ,మల్లేశ్వరి తెదేపా నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎంపి గల్లా జయదేవ్ కార్యాలయంలో ........**



తెదేపా అధినేత చంద్రబాబు జన్మదిన వేడుకలను గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ కార్లాయంలో గురువారం ఘనంగా నిర్వహించారు.. కార్యక్రమంలో మాజీ మంత్రి సీనియర్ నేత డాక్టర్ మాకినేనిపెద్దరత్తయ్య, గుంటూరు తూర్పు తెదేపా ఇన్‌చార్జి, మహమ్మద్ నజీర్ పాల్గొని కేక్ కట్‌చేశారు.. ఈసందర్భంగా మాకినేని మాట్లాడుతూ, చంద్రబాబు గురించి చెప్పాలటే నాకు ముందు గుర్తుకొచ్చేది ముందుచూపు, క్రమశిక్షణ విషయ పరిజ్ఞానం, అవగాహన, బాధ్యత అన్నారు. కార్యక్రమంలో పోతినేని శ్రీనివాసరావు, ముత్తినేని రాజేష్, కార్పొరేటర్లు బాలాజీ, బాబు , అశోక్, కొమ్మినేనికోటేశ్వర రావు, పోతురాజుసమత, ముప్పవరపు భారతి, గొల్ల ప్రభాకర్, మార్కండేయులు, మద్దిరాల మ్యానీ, తెలుగు యువత హరీష్,జ్యోతుల మురళి, మానం శ్రీనివాస్, వట్టిచెరుకూరు మండల పార్టీ అధ్యక్షుడు పూర్ణచంద్రరావు, విఠల్, రామినేని వెంకటరావు, మైనార్టీ నాయకులు షబ్బీర్, షేక్ బాబు, నజీర్, ఫిరోజ్, పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## డా అచ్చన్న మరణంపై సిబిఐ ఎంక్వైరి చేయించాలి

**విజయవాడ, ఏప్రియల్ 20, ప్రభాతవార్త**

కడప పశుసంవర్ధక శాఖ లో పనిచేస్తున్న డా. అచ్చన్న హత్య ఉదంతంపై సిబిఐ ఎంక్వైరి చేయించాలని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ వెటర్నరీ డాక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా శివరామకృష్ణారావు డిమాండ్ చేశారు. గురువారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతు కుల వివక్షతో తనపై అణచివేసే కుట్రలు జరుగుతున్నట్లు తాను ఎన్నిసార్లు పోలీసులకు , పశుసంవదర్ధ శాఖాధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా వారి నిర్లక్ష్యం వహించడంతో ఆయన హత్యకు గురయ్యారని ఆరోపించారు. కార్యక్రమంలో కుక్కలిగడ్డ జాన్‌బాబు, రాష్ట్రఅధ్యక్షులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర ఘటన అందరికీ ఓ గుణపాఠం

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :**

మహారాష్ట్రలోని నవీముంబైలోని ఖార్‌ఘర్ ప్రాంతంలో 38డిగ్రీల మండుటెండలో 306ఎకరాల్లో ఆరుబయట ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమంలో అసువులుబాసిన 13మంది అమాయకులు అక్షరాల పాలనయంత్రాంగపు నిర్లక్ష్యానికి బలిపశువులే నని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.

ఒకసామాజిక కార్యకర్తకు రాష్ట్రప్రభుత్వ పురస్కారాన్ని ప్రధానం చేసే ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలంతా నీడ పట్టున,చల్లగాలిలో ఉండగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించే పేరిట తీసుకొచ్చిన పదిలక్షల మంది మిట్టమధ్యాహ్నం మండు టెండలో మలమలా మాడిపోయారని అవగాహన సంస్థ ప్రకటించింది.చనిపోయిన వారే కాకుండా 650మంది ఉష్ణతాపం వల్ల అస్వస్థతకు గురికాగా 18మంది ఆస్పత్రి పాలైన ఆ సభావేదిక దృశ్యాలు చూస్తుంటే ఎవరికైనా గుండెమండిపోతుందని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.ఎండవేడి,ఉక్కపోతలతో ఉక్కిరి బిక్కిరై దాహంతో నోరు పిడచకట్టుకుపోయి,కళ్ళు తిరిగి వడదెబ్బకు గుండెపోట్లక జనం మరణిస్తే దురదృష్టకరం అనే ఒక్కమాటతో ముఖ్యమంత్రి షిండే తేల్చేయడాన్ని అవగాహన సంస్థ ఖండిస్తుంది.

## స్పందన అర్జీలకు సంతృప్తకర పరిష్కారం చూపాలి

**- కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి**

**పొన్నూరు, ఏప్రిల్ 20,ప్రభాతవార్త:** స్పందనలో వచ్చే అర్జీలకు సంతృప్తకరమైన పరిష్కారం చూపే విధంగా అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. జిల్లా కార్యాలయం నుంచి గురువారం జరిగిన వీడియో కాన్ఫరెన్సులో ఆయన మాట్లాడారు. స్పందనలో వచ్చే అర్జీలకు సరియైన పరిష్కారం చూపించడం లేదని, అర్జీదారులు అసంతృప్తికరంగా ఉంటున్నారని, అందుకు కారణాలను అన్వేషించి అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా పరిష్కారాన్ని చూపించాలన్నారు. ఎప్పటి అర్జీలను అప్పుడే పరిష్కరించే విధంగా చూడాలన్నారు. మీసేవ, సచివాలయం నుంచి వివిధ సమస్యలపై వచ్చే అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో సంబంధిత అధికారుల నుంచి జరిమానా వసూలు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఉపాధిహామీ ప్రాజెక్టర్ డైరెక్టర్ యుగంధర్ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం లక్ష్యం నెరవేరే విధంగా చూడాలన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు 50శాతానికే పని దినాలను కేటాయిస్తున్నారని, వాటిలో కూడా సగం పనిదినాలే వస్తున్నాయన్నారు. ఎక్కువ మందికి పని కల్పించే విధంగా సంబంధిత అధికారులు చూడాలన్నారు. జాయింట్ కలెక్టర్ గనియ రాజకుమారి మాట్లాడుతూ ఎఫ్‌పిఓఎల్‌ఆర్ పారదర్శకంగా చేయాలన్నారు. సర్వే నెంబర్లు బ్యాలెన్స్ ఉన్నవి కూడా చేయాలన్నారు. అదే విధంగా ల్యాండ్ కన్వర్షన్‌లకు సంబంధించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. పొన్నూరు తహశీల్దార్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్సులో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు, ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, పంచాయితారాజ్ డిఇ కేశవరావు, మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, ఈఓపిఆర్డీ పూషడపు శివ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



## ఛలో విజయవాడ సభను జయప్రదం చేయండి

**- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు**

**పొన్నూరు, ఏప్రిల్ 20,ప్రభాతవార్త:** ఈ నెల 24వ తేదీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన ఛలో విజయవాడ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్థానిక కార్యాలయంలో గురువారం చలో విజయవాడ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జక్కా మాట్లాడుతూ అదానీ-మోడీ బందాన్ని గత 30ఏళ్ళుగా కలిసి ప్రయాణిస్తున్న వారి చీకటి జీవితాన్ని పార్లమెంట్ సాక్షిగా బహిర్గతం చేసిన రాహుల్‌గాంధీని పార్లమెంట్ నుండి అనర్హుడిగా చేయడం, ఉంటున్న ఇంటిని ఖాళీ చేయించిన తీరు దుర్మార్గమైన చర్యగా చెప్పారు. విజయవాడ వేదికగా జింఖానా గ్రౌండ్స్‌లో తలపెట్టిన జై భారత్ సత్యాగ్రహ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గం నుంచి భారీగా తరలి రావాలని కోరారు. దేశవ్యాప్తంగా మోడి-అదాని మైత్రి ద్వారా మోడి రాజకీయంగా, అదానీ వ్యాపారంలో ఇరువురూ ఎదిగిన విధానం ప్రజలకు అవగతమవుతుందన్నారు. వారి రహస్య మైత్రిని బయట పెట్టినందుకే రాహుల్ గాంధీపై కక్షసాధిస్తునా ్నరన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కూరపాటి సతీష్, పట్టణ పార్టీ అధ్యక్షుడు తాటిశెట్టి సాంబయ్య, మండల పార్టీ అధ్యక్షుడు చలికొండ రవిబాబు, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు గౌస్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఫణి, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.



## విజ్ఞాన్స్ యూనివర్శిటీకి లైఫ్ సేవర్ అవార్డు

**పొన్నూరు, ఏప్రిల్ 20,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీకి వరుసగా ఏడవసారి లైఫ్ సేవర్ అవార్డు లభించింది. గుంటూరులోని తలసేమియా నీడ్స్ బ్లడ్ సెంటర్‌కు ఒక ఏడాది కాలంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ నుంచి ఎక్కువ మంది విద్యార్థులు రక్తదానం చేసినందుకుగాను యూనివర్సిటీలోని ఎన్ఎస్ఎస్ విభాగంలోని యూఈఏసి(యూనివర్సిటీ ఎక్స్‌టెన్షన్ యాక్టివిటీ కౌన్సిల్)కు లైఫ్ సేవర్ అవార్డు అందించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్‌కు తలసేమియా నీడ్స్ బ్లడ్ సెంటర్ ప్రెసిడెంట్ శ్రీధర్ ప్రశంసాపత్రంతో పాటు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా తలసేమియా నీడ్స్ బ్లడ్ బ్యాంక్ ప్రెసిడెంట్ శ్రీధర్ మాట్లాడుతూ రక్తదానం చేయండి-జీవితాన్ని కాపాడండి అనే ఉద్దేశంతో విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని యూఈఏసి టీమ్ సభ్యులు, విద్యార్థులందరూ ఆపత్కాలంలో ఎంతో మందికి రక్తదానం చేసి ప్రాణాలను కాపాడుతున్నారని కొనియాడారు. అంతేకాకుండా మరెంతో మందికి రక్తదానం చేయడం వల్ల కలిగే ఉపయోగాలను అందరికీ తెలియజేసి రక్తదానం చేసే దిశగా ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. రక్తదానం చేశాక శరీరం తాను కోలో ్పయిన రక్తాన్ని 48గంటల్లో తిరిగి భర్తీ చేసుకుంటుందని వెల్లడించారు. రక్తాన్ని కృత్రిమంగా తయారుచేయలేమని, ఎవరైనా దానం చేస్తేనే లభిస్తుందన్నారు. ప్రమాదాల సమయంలో బాధితులకు రక్తం అవసరం ఎంతో ఉంటుందని చెప్పారు. రక్తదానం వల్ల నేడు ఎంతో మందిని వైద్యులు బతికించగలుగుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, యూఈఏసి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.



## కబడ్డీ పోటీలో సత్తా చాటిన వివేక విద్యార్థి

**- అభినందించిన కళాశాల యాజమాన్యం-పురప్రముఖులు**

**పొన్నూరు, ఏప్రిల్ 20,ప్రభాతవార్త:** మన దేశం కబడ్డీ జట్టులో స్థానాన్ని దక్కించుకొని జట్టుకే తలమానికంగా నిలిచిన క్రీడాకారుడు డీవిసి వివేక జూనియర్ కళాశాల విద్యార్థి కావడం ఎంతో ఆనందంగా ఉందని వివేకా విద్యాసంస్థల ఛైర్మన్ రావిపాటి వీరనారాయణ అన్నారు. స్థానిక వివేకా జూనియర్ కళాశాలలో సత్తాచాటిన క్రీడాకారుడు బండ్లమూడి పవన్‌కు జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. పట్టుదలతో శ్రమిస్తే నేటి విద్యార్థులు ఏ రంగంలోనైనా సత్తా చాటవచ్చన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. క్రీడల ద్వారా మానసిక వికాసం అభివృద్ధి చెందుతుందన్నారు. పొన్నూరు వివేకా సంస్థల డైరెక్టర్ ఉప్పల సుకుమార్‌బాబు మాట్లాడుతూ బండ్లమూడి పవన్ పట్టుదల కలిగిన విద్యార్థి అని చెప్పారు. ఈ నెల 12,13,14తేదీలలో నేపాల్‌లో యూత్ అండ్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన కబడ్డీ పోటీలలో భారతదేశం జట్టులో స్థానం సంపాదించారు. పోటీలలో భారతదేశంతోపాటు నేపాల్, బూటాన్, బంగ్లాదేశ్, జపాన్ దేశాలు పాల్గొన్నాయి. ఈ పోటీలు నేపాల్‌లోని పోక్రా ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగాయి. ఈ పోటీలలో ఇండియా, నేపాల్ దేశాలు ఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఫైనల్ పోటీలలో కేవలం ఒక పాయింట్‌తో వెనుకబడి ఇండియా రన్నరప్‌గా నిలిచింది. ఇండియా సాధించిన 21పాయింట్లలో 10పాయింట్లు పవన్ సాధించినవి కావడం విశేషంగా ఉందన్నారు. గతంలో కూడా ఈ క్రాడాకారుడు గోవాలో జరిగిన నేషనల్ కబడ్డీ పోటీలలో గోల్డ్‌మెండల్ సాధించాడని చెప్పారు. పవన్‌లోని క్రీడాస్ఫూర్తిని, ప్రతిభను గుర్తించి కళాశాల తరపున ప్రోత్సహించడం జరిగిందన్నారు. తాము విద్యార్థులను చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించే విధంగా తర్ఫీదు ఇస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థికి చదువు-ఆటలు రెండు కళ్ళు అని చెప్పారు. అనంతరం పవన్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భవానిప్రసాద్, డీన్ బోసు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## అసంఘటిత కార్మికులు లేబర్ కార్డు ప్రాధాన్యతను గుర్తించాలి

**తెనాలి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** ప్రభుత్వాల ద్వారా అసంఘటిత కార్మికులకు వనగూరే ప్రయోజనాలను చేరువ చేసేది లేబర్ కార్డు మాత్రమేనని 18సంవత్సరాలు నిండిన అసంఘటిత కార్మికుడు విధిగా లేబర్ కార్డు పొందడం అతని జీవితానికి ప్రయోజనకరమని అసిస్టెంట్ లేబర్ కమీషనర్ డి.వి.శివప్రసాద్ వివరించారు. దళిత బహుజన విశ్వక్ సెంటర్ వర్కింగ్ పీపుల్స్ పోయార్షిన్ ఇండియా లేబర్ లైన్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక కవెవరం పిడబ్ల్యూ కాల్వకట్ట సిడిపిఓ కార్యాలయంలో గురువారం అసంఘటిత కార్మికులైన భవన నిర్మాణ కార్మికులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్మికశాఖ జిల్లా సహాయ అధికారి వినయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం లేబర్ గుర్తింపు పొందిన వారిని సమావేశపరచి వారి ప్రయోజనానికి ఉపయోగపడే అంశాలను వివరించడం జరుగుతుందన్నారు. ఇండియా లైన్ కో ఆర్డినేటర్ మాధవరావు , మికిలి సురేష్ విజయవాడ ప్రతినిధి విశ్వక్, పలువురు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం కెమెరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి

**బాపట్ల.ఏప్రియల్20,ప్రభాతవార్త :** ప్రస్తుత వేసవి కాలంసందర్భంగా రాత్రి సమయాల్లో దొంగతనాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని దాని నివారణ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో గురువారం పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ వేసవి సందర్భంగా దొంగతనాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. అందువలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. రాత్రిసమయాల్లో వేడిని తట్టుకోలేక చాలా మంది ఆరుబయట నిద్రించటం జరుగుతుందని ఇంటి తలుపులు తెరిచి అదమరిచి నిద్రించటం జరుగుతుందన్నారు. ఇదే అవకాశంగా తీసుకుని నేరస్తులు గృహాల్లోకి ప్రవేశించి చోరిలకుపాల్పడే అవకాశం ఉందన్నారు. అందువలన ప్రజలు అప్రమత్తంగా ఉండి చోరిలుజరుగకుండా ప్రత్యేక చర్యలు చెపట్టాలన్నారు. అదే విధంగా ప్రజలు ఎవరైనా విహార యాత్రలకు ,తీర్థయాత్రలకు ,ఇతర ప్రాంతాలకు తాత్కాలికంగా ఇంటికి తాళాలు వేసి వెళ్ళాలి ్స వచ్చిన సమయంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలన్నారు. సంబంధిత పోలీస్‌స్టేషన్ సిబ ్బంది వచ్చి ఆ గృహంలో లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టం కెమెరాలను ఉచితంగా అమర్చుటం జరుగుతుందన్నారు. ఆ ఇంట్లో ఎటువంటి అనుమానస్పద కదలికలు ఉన్నా వెంటనే ఎల్‌హెచ్‌ఎంఎస్ కెమెరా ద్వారా కమాండ్ కంట్రోల్ లో సైరన్ మోగుతుందన్నారు. అ సమయంలో పోలీసులు అప్రమత్తం అయి అ ఇంటిని చేరుకుని దొంగలను పట్టుకునే అవకాశం ఉంటుందన్నారు. చోరీలను అరికట్టడానికి జరుగకుండా చూడడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. గ్రామ,వార్డు సచివాలయాల మహిళా పోలీసుల ద్వారా ప్రతి రోజు పోలీస్ స్టేషన్‌ల పరిదిలో ఉన్న తాళం వేసి ఉన్న గృహాల సమాచారాన్ని సేకరించుకుని రాత్రి గస్తీ తిరగే సిబ్బ ందికి సదరు సమాచారం అందజేసి వారు గృహాలను సందరి ్శంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రి పూట గస్తీ తిరిగేసిబ్బ ంది సైరన్ వేసుకుంటూ తిరగాలన్నారు. అనుమానంగా ఉన్న ప్రతి ఒక్కరిని క్షుణంగా విచారించి ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా వారి వేలిముద్రలు సేకరించాలన్నారు. దాని ద్వారా నేరస్తులను సులువుగా గుర్తించవచ్చునన్నారు. అప్పుడే దొంగతనాలను నివారించగలుతామన్నారు.



## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుక

**బాపట్ల.ఏప్రియల్20,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు జన్మధిన వేడుకలను గురువారం బాపట్ల నియోజకవర్గంలో నియోజకవర్గ ఇన్‌చార్జ వేగేశన నరేంద్రవర్మ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని పిట్టల వానిపాలెం మండలంలో చందోలు గ్రామంలో ఏర్పాటు చేసిన కెక్‌ను వేగేసన నరేంద్రవర్మ కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంచిపెట్టారు. అదే విధంగా వేగేశన అదేశాల మేరకు బాపట్ల పట్టనంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ,కర్లపాలెం మండల ఐలాండ్ సెంటర్ వద్ద పార్టీ నాయకులు,కార్యకర్తలు వేగేశన అదేశాల మేరకు కెక్‌ను కట్ చేసారు. ఈ సందర్భంగా వేగేశ నరేంద్రవర్మ మాట్లాడుతూ నిండు నూరేళ్ల అయురారోగ్యాలతో సుఖసంతోషాల తోజీవించాలని,రాబోయేరోజుల్లో ఆయన న్యాయకత్వంలో రాష్ట్రం అభివృద్ది పధంలో దూసుకుపోవాలని ఆయన అకాంక్షించారు. అనంతరం నియోజకవర్గంలో పేద కుటుంబాలకు బియ్యం,నిత్యవసర సరుకులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సకాలంలో ఉద్యోగులకు వేతనాలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

**బాపట్ల.ఏప్రియల్20,ప్రభాతవార్త :** సకాలంలో ఉద్యోగులకు వేతనాలు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని జెఎసి జిల్లా చైర్మన్ సిహెచ్ సురేష్‌బాబు అన్నారు. ఎపిజెఎసి అమరావతి రా ష్ట్ర కమిటి పిలుపు మేరకు పట్టణంలోని ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్‌కు గురువారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్బంగా జెఎసి చైర్మన్ సురేష్ బాబు మాట్లాడుతూ బ్యాంకు రుణాలు తీసుకున్న ప్రభుత్వ ఉద్యోగులకు, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని నెలనెల ఈఎంఐ విషయంలో వత్తిడి పెట్టవద్దని, పెనాల్టీలు వేయవ్దని బా ్యంకు మెనేజర్‌ను కోరారు. ప్రభుత్వం సకాలంలో జితాలు విడుదల చేయకపోవడం వలన ఉద్యోగులు సమయానికి చెల్లించలేకపోతున్నామన్నారు. ఈ అలస్యానికి కారణం రాష్ట్ర ప్రభుత్వం కావున ఉద్యోగులను ఇబ్బ ంది పెట్టకుండా కొంత సమయం ఇవ్వాలని వడ్డీలు తగ్గించాలని కోరుతున్నామనానౖఉ. ఈ కార్యక్రమంలో జెఎసి ఉపాధ్యక్షులు ఎ.సుమంత్‌రాజ్, రెవిన్యూ సంఘ కోశాధికారి బి.ఒంకార్,ప్రచార కార్యదర్శి డి.ఆర్జున్,జిల్లా నాయకులు,సహాయ కార్యదర్శి జాసన్,ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.





## పదవ తరగతి పరిక్షా పేపర్ మూల్యాంకనంలో ఉపాధ్యాయుడు మృతి

**బాపట్ల.ఏప్రియల్20,ప్రభాతవార్త :** పదవ తరగతి పరిక్ష పేపర్ మూల్యాంకనంలో విధులు నిర్వహిస్తూ ఉపాధ్యాయుడు మృతి చెందిన సంఘటన మున్సిపల్ ఉన్నత పాఠశాల్లో గురువారం చోటు చేసుకుంది. పదవ తరగతి పరిక్ష పేపర్ మూల్యాంకన కార్యక్రమం స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాల్లో నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పరిక్షా పేపర్‌లు దిద్దడానికి వచ్చిన పర్చూరు వైఆర్ హైస్కూల్ స్కూల్ అసిస్టెంట్ మ్యాక్ ్స ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు విదులు నిర్వహిస్తున్న సమయంలో బిపి పెరిగి బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందాడు, విషయాన్ని తెలుసుకున్న బాపట్ల జిల్లా డిఈవో పివిజె రామారావు వెంటనే స్పందించి మృతదేహాన్ని ఉపాధ్యాయుని సొంత గ్రామం పూసపాడుకు తరలించారు. మృతుని కుటుంబానికి తన ప్రగాడ సానుభూతిని తెలియజేసారు. ప్రభుత్వం నుంచి వచ్చే బెన్ఫిట్స్ అన్నింటిని త్వరగా వచ్చే విధంగా కృషి చేసి ఆయన కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

## ఉపాధి పనులను విస్తృతంగా చేపట్టాలి

**బాపట్ల.ఏప్రియల్20,ప్రభాతవార్త :** చిరుదాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్ధాలను కలెక్టర్ కార్యాలయాల్లో జరిగే సమావేశాల్లో వినియోగించాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి జవహార్‌రెడ్డి తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్,జిల్లా సంయుక్త కలెక్టర్లతో గురువారం వీక్షణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల పర్యాటకరంగానికి సంబందించిన రెండు ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. చిరుదాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్ధాలను వినియోగించటం వలన పోదుపు మహిళల జీవనోపాధులు వృద్ధి చెయడానికి దోహదపడుతుం దన్నారు. రీ సర్వేకు సంబందించిన భూ హక్కు పత్రాల జారీ పక్రియ కోసం ముద్రణ కార్యక్రమాన్ని వారంలో చేపడతామన్నారు. దస్త్రాలను పరిశీలించి అయా గ్రామాల్లో భూ హక్కు దారులకు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పధకం కింద వివిధ పనులు విస్తృతంగా చేపట్టాలన్నారు. జగనన్న పాలవెల్లువ పథకం,పంటల సాగు,పక్కా గృహ నిర్మాణాలు,గ్రామీణ నీటి వ్యవస్థ అమృత సరోవర్,సామాజిక మరుగుదోడ్ల భవన నిర్మాణాలపై పలు సూచనలు అందించారు. ఈ వీక్షణ సమావేశంలో జిల్లా కలెక్టర పి.రంజిత్ భాషా,జిలా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్,డిఆర్ఓ కె.లక్ష్మి శివజ్యోతి,,అనుభంద శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## నాన్‌బిపిటి వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**అమృతలూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** నాన్ బిపిటి వరి ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని రైతాంగ సమాఖ్య రాష్ట్ర నాయకుడు మైనేని రత్నప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన అమృతలూరులో రైతులతోకలిసి పొలాల్లో నూర్పిడి చేయకుండా ఉన్న వరి కుప్పలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాన్ బిపిటి రకం వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలుచేయకపోవటంతో రైతులు ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు వి క్రయించాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని నూర్పిడిచేసి కొందరు నిల్వచేశారని, కొందరు పొలాల్లోనే ధాన్యం నూర్పిడి చేయకుండా వరి కుప్పలలో ఉందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ.1545లు(75కిలోలు) చొప్పున బస్తా ధర ఉండాల్సి ఉండగా కేవలం రూ.1300లకు మాత్రమే వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆర్‌బికెలు, మిల్లర్లద్వారా నాన్ బిపిటి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు కొనుగోలుచేసే విధంగా గడువు పొడిగించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి రాపర్ల వెంకటసూర్యనారాయణ, చెకూరి శ్రీను, గోళ ్ళ సీతారామయ్య, శవనంవిష్ణువర్ధన్‌రెడ్డి, షేక్ బాజి, అన్వర్ బాషా, చేకూరి రమేష్, నార్ల వెంకటేశ్వరరావు, ఆలపాటి ధనుంజయ తదితరులున్నారు.



## రామినేని కిషోర్‌బాబును పరామర్శించి వడ్డే శోభనాద్రీశ్వరరావు

**పొన్నూరు, ఏప్రిల్ 20,ప్రభాతవార్త:** రామినేని కిషోర్‌బాబు తండ్రి రామినేని వెంకయ్య చౌదరి ఇటీవల మృతి చెందారు. ఆ సమయంలో శోభనాద్రీశ్వరరావు అందుబాటులో లేకపోవడంతో రాలేకపోయారు. రామినేని కుటుంబ సభ్యులను పరామర్శించాలనే ఉద్దేశంతో గురువారం నిడుబ్రోలులోని కిషోర్‌బాబు ఇంటికి వచ్చారు. వెంకయ్యచౌదరి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. వెంకయ్యచౌదరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగాతో ఉన్న సంబంధాన్ని నెమరువేసుకొన్నారు. రంగా నడిపిన రాజకీయ పాఠశాల గురించి కొద్దిసేపు ముచ్చటించుకొన్నారు. ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో నన్నపనేని ప్రభాకరరావు, గోగినేని రజనీకుమార్, ఆకుల జానకీబాబు తదితరులున్నారు.



## ముగిసిన వారోత్సవాలు

**పొన్నూరు, ఏప్రిల్ 20,ప్రభాతవార్త:** ప్రమాదాల నివారణకు అగ్నిమాపకశాఖ నిర్వహించిన అగ్నిమాపక వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. వారం రోజుల పాటు అగ్నిమాపకశాఖాధికారి కొండపల్లి ప్రసాదరావు నేతృత్వంలో సిబ్బంది వివిధ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. పట్టణ ప్రజలంతా అగ్నిమాపశాఖ చేస్తున్న సేవలను కొనియాడారు. చివరి రోజు అగ్నిమాపకశాఖ కార్యాలయంలో వివిధ ప్రమాదాల నివారణకు అగ్నిమాపకశాఖ చేస్తున్న సేవలను ఎన్‌సీసీ క్యాడెట్లకు, విద్యార్థులకు ప్రయోగాత్మకంగా వివరించారు. అగ్ని ప్రమాదాల సమయంలోనే కాదు, ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు కూడా అగ్నిమాపకశాఖ ద్వారా అందించే సేవలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ తోట శ్రీనివాస్, వాసవిక్లబ్ సభ్యులు ఎవిఎం రూపేష్, కొత్తూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంస్కరణలు ప్రజలకు ఎంతో మేలు

**పొన్నూరు, ఏప్రిల్ 20,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తీసుకొచ్చిన నూతన సంస్కరణలు ప్రజలకెంతో మేలు చేకూర్చే విధంగా ఉన్నాయని, ప్రజలంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఎంపిపి భవనం పద్మలీల అన్నారు. మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో గురువారం జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్షా పథకం పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా పద్మలీల మాట్లాడుతూ పాలనను ప్రజలకు చేర్చేందుకు సచివాలయ, వార్డు వాలంటీర్ వ్యవస్థ తీసుకొచ్చి సత్ఫలితాలను సాధించారన్నారు. ఎన్నో ఏళ్ళుగా అపరిష్కృతంగా వున్న భూ సమస్యల పరిష్కారానికి భూ సర్వే తెచ్చారన్నారు. గ్రామాల్లో ఎంతో మంది స్థలాలకు సరైన పత్రాలు లేకుండా ఉన్న వారికి సర్వే చేయించి జగనన్న భూ హక్కు భూ రక్షా పట్టాలను ఇప్పించడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, వైకాపా నాయకుడు కందుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## సమర్ధవంతమైన పాలన చంద్రబాబుతోనే సాధ్యం

**తెనాలి,ఏప్రియల్ 20, ప్రభాత వార్త :** నేటి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా దివాళా తీస్తుందని ఈ పరిస్థితులను అధిగమించి సవ్యమైన పాలన సాధించే సామర్థ్యం తమ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుకే సాధ్యమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈదర వెంకట పూర్ణచంద్ అన్నారు. చంద్రబాబునాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పెమ్మసాని థియేటర్‌లో గురువారం శకపరుషుని శత జయంతి కమిటీ ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన కేక్‌ను కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కాకుమాను కనక రాంబాబు, ఈదర శ్రీనివాసరావు, సోమరవపు నాగేశ్వరరావు, పెమ్మసాని పోతురాజు, తదితరులు పాల్గొన్నారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేశారు. అదే విధంగా శకపరుషుని శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పెమ్మసాని థియేటర్‌లో డాక్టర్ ఆనంద్ చిత్రాన్ని ప్రదర్శించారు. సత్కారాల పండుగలో భాగంగా పౌరాణిక నాటక కళాకారుడు కంచర్ల బాబురావును కమిటీ తరపున ఎన్టీఆర్ పురస్కారంతో ఘనంగా సత్కరించారు. సత్కార కార్యక్రమాన్ని కవెవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు నిర్వహించగా కార్యక్రమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరారవు కోటేశ్వరరావు దేవరపల్లి భవాని, సోమవరపు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



## చందబ్రాబు జన్మదినోత్సవ వేడుకలు

**తెనాలి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాన్ని పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురు వారం ఘనంగా నిర్వహించారు. పార్టీలోని వివిధ స్థాయి నాయకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, ఈదర వెంకట పూర్ణచంద్ చంద్రబాబు జన్మదినోత్సవ కేక్‌ను కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు రావిసూర్యకిరణ్‌తేజ, రావి చిన్ని, కేసన కోటేశ్వరరావు, డాక్టర్ శేషగిరిరావు, దేవినేని రమాదేవి, కుదరవల్లి శ్రీనివాసరావు తదితర పార్టీలోని వివిధ స్థాయి నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా కొత్తపేటలోని ప్రముఖ న్యాయవాది ఎస్.రామారావు నివాసంలో చంద్రబాబు జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



## కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు

**తెనాలి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** ప్రజల మీద పెనుభారం మోపుతున్న కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీరును ఎండగడుతూ సిపిఎం, సిపిఐ, వామపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార పర్వంలో భాగంగా గురువారం చంద్రబాబునాయుడు కాలనీలో ప్రచార యాత్రను కొనసాగించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.భావన్నారాయణ ,స్థానిక నాయకులు ములకా శివసాంబిరెడ్డి, షేక్ హుస్సేన్‌వలి, సిపిఐ నాయకులు పాశం వెంకటేష్, మద్దినేని కిరణ్‌బాబు, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుక



**నాదెండ్ల, ఎప్రిల్20, ప్రభాతవార్త:** మండల టిడిపి కార్యాలయంలో గురువారం టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. పార్టీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, సాతులూరి గ్రామ సర్పంచ్ ముసుకు శోభారాణి, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంచినీటి చలివేంద్రం ప్రారంభం



**చిలకలూరిపేట, ఎప్రిల్20, ప్రభాతవార్త:** టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజును పురస్కరించుకొని మండలంలోని తాతపూడి గ్రామంలో టిడిపి నాయకులు ఎస్‌కెఆర్ పాలడుగు ఆధ్వర్యంలో ఎసిఎఫ్ ఆర్గనైజేషన్ ఎర్పాటుచేసిన మంచినీటి చలివేంద్రాన్ని గురువారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. టిడిపి నాయకలు నెల్లూరి సదాశివరావు, నర్రా సత్యనారాయణ, మల్లిఖార్జునరావు, నర్రా సందీప్, ఇంటూరి శేషగిరిరావు, ఇంటూరి శ్రీనివాసరావు, శానం శ్రీనివాసరావు, డి జాకబ్‌రాజు,

నర్రా సింగయ్య, కొప్పాకు వెంకటేశ్వర్లు, నర్రా మోహన్‌రావు, నర్రా శ్రీనివాసరావు, ముద్దన నాగేశ్వరరావు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'వైకాపా పాలన అవినీతిమయం'



**నాదెండ్ల, ఎప్రిల్20, ప్రభాతవార్త:** వైసిపి పాలన మొత్తం అవినీతిమయంగా మారిందని నాదెండ్ల మండలం సంకురాత్రిపాడు గ్రామంలో జరిగిన రచ్చబండ సభలో మాజీమంత్రి ప్రత్తిపాటి ఆరోపించారు. బుధవారం రా త్రి టిడిపి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటికి గ్రామ పార్టీ నాయకులు, మహిళలు, యువకు లు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. జగన్ ప్రభుత్వంలో ఇప్పటికి 7సార్లు కరెంట్‌బిల్లులు పెంచారని, చెత్తపన్నులతో జగన్ చెత్తపాలన చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. యువతను జగన్ దగా చేశారని విమర్శించారు. మండల పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, పార్టీ నాయకులు తోట శ్రీరాములు, బాలినేని సీతారామయ్య, మక్కెన హనుమంతురావు, ప్రకాష్‌రావు, వెంకటప్పయ్య, రామయ్య, దాసు, పుల్లయ్య, రాష్ట్ర, జిల్లా, పార్టీ ముఖ్య నాయకులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్



**చిలకలూరిపేట, ఎప్రిల్20, ప్రభాతవార్త:** మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గురువారం సాయంత్రం ప్రత్తిపాటి గార్డెన్స్ లో పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటి కమిటి సారధ్యంలో నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఎర్పాటుచేశారు. మాజీమంత్రి నక్కా ఆనందబాబు, పలా ్నడు జిల్లా టిడిపి అధ్యక్షుడు జీవి ఆంజనేయులు, నరసరావుపేట ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, గుంటూరు తూర్పు నియోజయవర్గ ఇన్‌చార్జి నజీర్ అహ్మద్, రాష్ట్ర నాయకలు చిట్టాబత్తుని చిట్టిబాబు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర, పార్లమెంట్, జిల్లాస్థాయి, మండలస్థాయి నాయకులు పాల్గొన్నారు. నియోజకవర్గానికి చెందిన మూడు మండలాల అధ్యక్షులు, టిడిపి కౌన్సిలర్లు, మహిళా నాయకులు, పట్టణానికి చెందిన అన్ని వార్డుల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా



**చిలకలూరిపేట, ఏప్రిల్20, ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని నియోజకవర్గ పరిధిలోని ప్రతి ముస్లిం కుటుంబానికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ తరుపున రంజాన్ తోఫా అందిస్తున్నామని జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా గురువారం తెలిపారు. పట్టణంలోని 4వేల కుటుంబాలకు గురువారం ఈ రంజాన్ తోఫాను జాన్‌సైదా అందచేశారు. నాదెండ్ల ఎంపిపి కంజుల వీరారెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, వైసిపి నాయకులు చల్లా యజ్ఞేశ్వరరెడ్డి, నాయుడు వాసు, బీవి రెడ్డి, అబ్దుల్ రవూఫ్, గొంటు శ్రీనివాసరెడ్డి, బిల్లా శివయ్య, ఎంవి రత్నారెడ్డి, షేక్ కరిముల్లా, కారుచోల విజయభాస్కర్‌రెడ్డి, వైఎస్ కరిముల్లా, చిట్టిబాబు, మానుకొండ శేషిరెడ్డి, నకరికంటి శ్రీకాంత్, శ్రీకంత్‌రెడ్డి, కరీం, రఫీ, జిలాని, ఇమ్రాన్, మెజెస్, అనీల్, సుభాని పాల్గొన్నారు.

# ఈద్గా వద్ద పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని



**చిలకలూరిపేట, ఏప్రిల్20, ప్రభాతవార్త:** రంజాన్ పండుగను పురస్కరించుకొని అడ్డరోడ్డు సెంటర్ వద్దనున్న ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రార్ధనలు చేసే స్థలాన్ని గురువారం శుభ్రం చేయించే కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మున్సిపల్ సిబ్బందితో చేపట్టారు. మున్సిపల్ కమీషనర్ సిహెచ్ గోవిందరావు, టౌన్ ప్లానింగ్ అధికారి సునీత, మున్సిపల్ డిఈ రమణ, ఎఈ శ్రీనివాస్, పారిశుధ్య అధికారులు షేక్ ఇస్మాయిల్, శ్రీనివాసరావు, పట్టణ వైసిపి అధ్యక్షుడు తలహాఖాన్, 32 వ వార్డు కౌన్సిలర్ రాజేంద్ర, 29వ వార్డు వైసిపి కౌన్సిలర్ యూసప్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

# గౌతు లచ్చన్నకు ఘననివాళి



**చిలకలూరిపేటటౌన్, ఎప్రిల్20, ప్రభాతవార్త:** తుదిశ్వాస విడిచేవరకు ప్రజా జీవితాలలోనే గడిపిన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న అని గౌడ సంఘ నాయకులు తెలిపారు. గురువారం పట్టణంలోని గౌడ కళ్యాణమండపంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ గౌతు లచ్చన్న 17వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిధిగా పల్నాడుజిల్లా గౌడ సంఘం గౌరవ అధ్య క్షడు నాయుడు శివకుమార్ , గౌడ సంఘ నాయకు డు ఉప్పాల మునేశ్వరరావు, ఉప్పాల భాస్కరరావు ,దేవరకొండ గోపాలకృష్ణ, దేవరకొండ పుల్లారావు, కంచర్ల శ్రీనివాసరావు, వేములకొండ వీరాస్వామి, మేకపోతుల వెంకటేశ్వర్లు, వేములకొండ వెంకటేశ్వర్లు, మేకపోతుల రామారావు, ఉప్పాల సాంబశివరావు, గౌడ ప్రముఖులు పాల్గొని నివాళులు అర్పించారు.

# గ్యాస్ కంపెనీలో అగ్నిమాపక వారోత్సవాలు

నరసరావుపేట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : అగ్నిమాపక కేంద్రంలో గురువారం గ్యాస్ కంపెనీ సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎం.వి.సుబ్బారావు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. పరిశ్రమలలో సిబ్బంది ఏ విధంగా గ్యాస్ వలన, విద్యుత్ వలన ప్రమాదాలు జరుగుతాయో తెలియజేశారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలను ఏ విధంగా తీసుకోవాలో తెలియజేశారు. అదే విధంగా అవగాహన కల్పించే పలు అంశాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ సుబ్బారావుతో పాటు సిబ్బంది శ్రీనివాసరావు, ఎస్.సాంబశివరావు, డి.సాంబయ్య, రామారావు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# రంజాన్ తోఫా అందజేత



**నరసరావుపేట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** ముస్లిం కుటుంబాలకు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. స్థానిక వరవకట్టలో ఈ కార యక్రమం జరిగింది. పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, పార్టీ నాయకులు షేక్.ఖాజావలితో పాటు ముస్లిం పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మంత్రి వర్గంలో మైనార్టీలకు ఒక్క స్థానాన్ని సైతం చంద్రబాబు ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ముగ్గురు ఎమ్మెల్యేలను, నలుగురు ఎమ్మెల్సీలను, డిప్యూటీ సిఎంను, డిప్యూటీ స్పీకర్‌గానూ 40 మందికి పైగా రాజకీయంగా కీలకమైన పదవులను అందించారని తెలిపారు. నటుడు ఆలీని ఆహ్వానించి ప్రభుత్వ సలహాదారునిగా అవకాశం కల్పించారని తెలియజేశారు. రూ.2 కోట్లతో జామియా మసీదును నిర్మిస్తున్నామన్నారు. ఆరు మసీదులకు రూ.12 లక్షలను సొంత నిధులు అందించామని మైనార్టీలు ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు.

# మైనర్ బాలిక బలవన్మరణం



**రొంపిచర్ల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మండల ంలోని సంతగుడిపాడు గ్రామానికి చెందిన మైనర్ బాలిక డి.జగదీశ్వరి బలవన్మరణానికి పాల్పడ్డారు. పోలీసులకు గ్రామస్తులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జగదీశ్వరి సంతగుడిపాడు గ్రామంలో అమ్మమ్మ వారి ఇంట్లో ఉండి స్థానిక హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతోంది. కర్లకుంట గ్రామానికి చెందిన గుంజి రమేష్, మృతురాలు గత కొద్దికాలంగా ప్రేమించుకుంటున్నారు. రెండు రోజుల క్రితం స్కూల్ విరామ సమయంలో వారిద్దరూ ఒక ఇంట్లో కొంతసేపు సమయాన్ని గడిపారు. పాఠశాలకు చెందిన కొందరు విద్యార్థినులు ఆ ఇంటికి కాపలా ఉన్నారు. స్కూల్లోకి విద్యార్థినులు రాకపోవడంతో ఉపాధ్యాయులు విషయం తెలిసింది. దీంతో విద్యార్థులను వారు దండించారు. దీంతో మనస్థాపంతో జగదీశ్వరి ఫ్యాన్‌కు ఉరి వేసుకొని చనిపోయింది. బాలిక మృతదేహాన్ని సి.ఐ. భక్తవత్సలరెడ్డి, ఎస్.ఐ. సురేష్‌లు తమ సిబ్బందితో కలిసి పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ సంఘటనకు కారణమైన గుంజి రమేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. బాలిక కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

# టిడిపి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**నకరికల్లు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** నకరికల్లులో గురువారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య ఈ సందర్భంగా మాట్లాడారు. ముస్లిం సోదరులకు చంద్రబాబునాయుడు హయాంలో జరిగిన మేలును వివరించారు. అనేక సంక్షేమ పథకాలను ముస్లిం సోదరులకు అమలు చేశారని తెలియజేశారు. ముఖ్యంగా రంజాన్ వంటి పెద్ద పండుగలకు తోఫాను అందించి చంద్రబాబు ప్రతి పేద ముస్లిం కుటుంబం పండుగను సంతోషంగా జరుపుకోవాలని భావించారన్నారు. గత నాలుగేళ్ళుగా ఎటువంటి పండుగ కానుకలు ముస్లిం సోదరులకు లేవని తెలియజేశారు. అదే విధంగా మైనార్టీలకు సంబంధించి చదువుల విషయంలోనూ, వివాహాలకు సంబంధించి, వివాహ కానుకలలోనూ వారి వృత్తులకు సంబంధించి ఆర్థిక చేయూతను ప్రభుత్వం ద్వారా అందించడంలోనూ తెలుగుదేశం పార్టీ ముందుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. తిరిగి ముస్లింలకు మంచి జరగాలి అంటే చంద్రబాబునాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ఈ సందర్భంగా నాగోతు శౌరయ్య ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు.

# పి.జి.సెట్‌పై పిఎన్‌సి అండ్ కెఆర్‌లో అవగాహన సదస్సు

**నరసరావుపేట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** స్థానిక పిఎన్‌సి అండ్ కెఆర్ డిగ్రీ కళాశాలలో ఏపి పిజి సెట్ -2023 అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. డాక్టర్ జి.అనిత, డాక్టర్ పి.బ్రహ్మజీ, డాక్టర్ ఎం.త్రిమూర్తిరావు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. వచ్చే నెల 11వతేదీ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు పంపాలన్నారు. 2023-2024 విద్యా సంవత్సరంలో పి.జి.కి సంబంధించి డిగ్రీ ఫైనల్‌ఇయర్ విద్యార్థులు వ్యక్తం చేసిన పలు సందేహాలకు వారు సమాధానాలిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.వెంకటేశ్వరరావు, పి.జి.ప్రిన్సిపాల్ కె.పి.కౌసిక్, వైస్ ప్రిన్సిపాల్ బి.రాధాకృష్ణమూర్తి, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబునాయుడుతోనే సాధ్యం



**నకరికల్లు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు. మండల కేంద్రమైన నకరికల్లులో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. నాగోతు శౌరయ్య నాయకత్వంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రికార్డు స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌ను పరిపాలించిన ముఖ్యమంత్రిగా చంద్రబాబు చరిత్రలోకి ఎక్కారన్నారు. ఆయన తన అసమాన ప్రతిభతో రాష్ట్రానికి, తెలుగు ప్రజలకు చేస్తున్న సేవలు ఎనలేనివన్నారు. తెలుగు ప్రజల అభిమాన నాయకునిగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని దేశాల తెలుగువారి హృదయాలలో గొప్ప వ్యక్తిగా స్థానం సంపాదించారని తెలిపారు. క్రమశిక్షణ, అలుపెరుగని పోరాట యోధునిగా ఆయన రాజకీయాలలో ఉన్నత స్థానాన్ని పొందారని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అభివృద్ధి ప్రధాత నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకొని ఆయనకు వచ్చే పుట్టినరోజు కానుకగా రాష్ట్ర ప్రజలు అందించాలన్నారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు వచ్చే ఏడాది కాలంలో పార్టీ విజయానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య విజ్ఞప్తి చేశారు.

# అత్యున్నత అవార్డు గ్రహీత బిఎస్ఆర్‌కె రాజుకు సత్కారం

**నరసరావుపేట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :**

డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎన్‌సిసి అవార్డును స్వీకరించిన మేజర్ బిఎస్ఆర్‌కె రాజును సతీ సమేతంగా గురువారం ఎస్ఎస్ఎన్ కళాశాలలో పాలకవర్గం, అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఎన్‌సిసి వలన కలిగే లాభాలను వివరించి వారికి క్రమశిక్షణ, ధైర్యసాహసాలు, సామాజిక సేవ అందించే విధంగా రాజు ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. న్యూఢిల్లీ, కజికిస్తాన్ కార్యక్రమాలలో కళాశాల నుండి ఎన్‌సిసి క్యాడెట్స్‌కు ప్రాతినిధ్యం కల్పించడంలో ఆయన కృషిని అభినందించారు. అదే విధంగా మేజర్ బిఎస్ఆర్‌కె రాజును ప్రోత్సహిస్తున్న కళాశాల అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయగుప్తా, పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు బత్తుల మురళి, రామ్మోహనరావు, వెంకటేశ్వరరావు, బోయిన సుబ్బారావు, ప్రిన్సిపాల్ ఎస్.మల్లయ్య, డాక్టర్ ఎం.ఎస్.సుధీర్, ముద్దా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబును కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పిన జీ.వీ, నాయకులు



**వినుకొండ, ఏప్రిల్20, ప్రభాతవార్త:** తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టిన రోజు సందర్భంగా పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, నియోజకవర్గ తెదేపా సీనియర్ నాయకులు వంకాయలపాటి పేరయ్య తదితర నేతలు చంద్రబాబునాయుడును కలసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించి, సన్మానించారు.

# ఎమ్మెల్యే బొల్లా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి



**వినుకొండ, ఏప్రిల్20, ప్రభాతవార్త:** వైకాపా అరాచక పాలన అంతమొందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెదేపా కార్యకర్తలు పార్టీ బలోపేతానికి చురుగ్గా పని చేస్తూ ఓట్ల జాబితాపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. తెదేపా నూజెండ్ల మండల విస్తృత స్థాయి సమావేశం వినుకొండ పట్టణ శివారులో గల జీ.వీ గెస్ట్‌హౌస్ నదు గురువారం మండల తెదేపా అధ్యక్షులు మీసాల మురళీకృష్ణయాదవ్ అధ ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీ.వీ మాట్లాడుతూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేస్తున్న దోపిడి, అవినీతిని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని పేర్కొన్నారు. పార్టీ కోసం పని చేసే నాయకులు, కార్యకర్తలకు అండగా ఉండి సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. సమావేశంలో నాయకులు శివప్రసాద్, డిఎల్‌డిఏ ఛైర్మన్ వెంకట్రావు, ముంద్రు సుబ్బారావు, పేరయ్య, అంజిరెడ్డి, బ్రహ్మయ్య, రొడ్డా వీరాంజనేయరెడ్డి, మల్లేశ్వరరావు, గంగినేని చంద్రశేఖర్, గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

# నీచ రాజకీయాలకు కేరాఫ్ తెదేపా



**వినుకొండ, ఏప్రిల్20, ప్రభాతవార్త:** ప్రజల్లో ఆదరణ కోల్పోయి చంద్రబాబునాయుడు అసత్య ప్రచారాలు చేస్తున్నారని నీచ రాజకీ యాలకు తెదేపా కేరాఫ్‌గా మారిందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు విమర్శించారు. గురువారం వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెదేపాకు ఒంటరిగా పోటీ చేసే దము ్మందా అని ప్రశ్నించారు. సొంతగా పోటీ చేసే సత్తా లేక సీపీఐ, సీపీఎం, జనసేన మద్దతు కోసం చంద్రబాబు పాకులాడుతున్నారని ఇలాంటి వారికి 23 సీట్లు కూడా రావన్నారు. మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ముస ్లిం వక్ఫ్‌బోర్డు భూములపై అసత్య ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి వాటర్ గ్రిడ్ పథకం ద్వారా తాగునీరు అందించనున్నట్లు ఈ మేరకు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం జరిగినట్లు పేర్కొన్నారు. బొల్లాపల్లి, నూజెండ్ల మండలాల్లో ఎత్తైన ప్రాంతాల్లో ట్యాంకులు నిర్మించి జేజేఎం పథకం కింద ఇంటింటికి కుళాయిల ద్వారా నీరు అందించనున్నట్లు చెప్పారు. ఇటీవల సీఎం జగన్‌కు కలిసి వినుకొండ పట్టణాన్ని వాటర్ గ్రిడ్ పథకంకు అనుసంధానం చేయాలని కోరినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో వైకాపా ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా విద్యాలయ ప్రవేశ గడువు పొడిగింపు

**నూజెండ్ల, ఏప్రిల్20, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల కస్తూర్బా బాలికా విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశాలకు ఈ నెల 30వ తేది వరకు దరఖాస్తుల స్వీకరణకు గడువు పొడిగించినట్లు ప్రిన్సిపల్ యు. ఉష తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఆధార్, రేషన్, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఫోటోలు, తల్లిదండ్రుల ఆధార్ వివరాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

# ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



**వినుకొండ, ఏప్రిల్20, ప్రభాతవార్త:** తెదేపా అధ్యక్షులు, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. తెదేపా కార్యాలయంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ముఖ ్య అతిథులుగా పాల్గొన్నారు. ఐదు మండలాల తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ తరలివచ్చారు. అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మార్టిన్ కాలనీ తదితర ప్రాంతాల్లో అన్నదానం, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కనపర్తి శ్రీనివాసరావు, చిట్టిబాబు, పి.వి సురేష్‌బాబు, లగడపాటి వెంకట్రావు, సౌదాగర్‌జానీ, వి. పేరయ్య, ఎం. మురళీకృష్ణయాదవ్, జరపాల గోవిందునాయక్, ఎం. నరసింహారావు, రొడ్డా వీరాంజనేయరెడ్డి, గ్రంధం కోటేశ ్వరరావు, గంగినేని బాబు, బత్తుల గోవిందరాజులు, ఎం. ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాలోకి పలువురు చేరిక

**వినుకొండ, ఏప్రిల్20, ప్రభాతవార్త:** పట్టణంలోని ఏబీఎం కాంపౌండ్, డ్రైవర్స్‌కాలనీ, అరుంధతి కాలనీ, బ్రాహ్మణపల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన సుమారు 70 కుటుంబాలు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సమక్షంలో వైకాపాలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే బొల్లా వైకాపా కండువాలు వేసి సాధరంగా ఆహ్వానించారు. ప్రభుత ్వం అమలు చేస్తున ్న సంక్షేమ పథకాలు, వినుకొండలో ఎమ్మెల్యే బొల్లా చేపడుతున్న అభివృద్ధికి ఆకర్షితులమై వైకాపాలోకి వచ్చినట్లు చేరినవారు తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక వేత్త వజ్రాల రామిరెడ్డికి పలువురు ఘననివాళి



**చిలకలూరిపేట, ఏప్రిల్20, ప్రభాతవార్త:** సాహితీ స్పిన్నింగ్ మిల్స్ మేనేజింగ్ డైరక్టర్, పారిశ్రామిక వేత్త వజ్రాల రామిరెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణంలోని సీఆర్ కాలనీలో గురువారం రామిరెడ్డి స్వగృహంలో వారి కుటుంబసభ్యులు నిర్వహించారు. ో శాసనమండలి సభ్యుడు, కృష ్ణ, గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ పాల్గొని రామిరెడి ్డ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పట్టణంలోని సీఆర్ కాలనీలో గురువారం రామిరెడ్డి స్వగృహంలో వారి కుటుంబసభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, టిడిపి నాయకులు బండారుపల్లి సత్యనారాయణ, గంగా శ్రీనివాసరావు తదితరులు పాల్గొని రామిరెడ్ ్డ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అరి ్పంచారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

# రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక చేయూత



**నరసరావుపేట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కానిస్టేబుల్ టి.సూర్యనారాయణ కుటుంబానికి అధికారులు, సహచర సిబ్బంది ఆర్థిక చేయూతను గురువారం అందజేశారు. అదనపు ఎస్పీ రామచంద్రరాజు, సూర్యనారాయణ కుమార్తె ప్రవల్లికకు రూ.లక్షా 40 వేలను అందజేశారు. పోలీస్‌శాఖ వారి కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. అదే విధంగా శాఖాపరంగానూ వారికి రావాల్సిన అన్ని ప్రయోజనాలను సాధ్యమైనంత త్వరగా అందిస్తామన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందిని అదనపు ఎస్పీ రామచంద్రరాజు అభినందించారు. ఏఆర్ డిఎస్పీ చిన్నికృష్ణ, ఏఏఓ రామారావు, సిసి కోటేశ్వరరావు, అసోసియేషన్ అధ్యక్షులు మాణిక్యాలరావు, ఏఎస్ఐ ఆంజనేయులు, భాస్కరరావు, అంకినీడు ప్రసాద్, ప్రసాద్ పాల్గొన్నారు.

## పురుగు మందు తాగి యువకుని మృతి

**నరసరావుపేట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** పురుగుమందు తాగి రావిపాడు గ్రామానికి చెందిన యువకుడు ఆముదాల వెంకట శ్రీనివాసరావు (31) మృతిచెందారు. వల్లపుచెరువు నుండి అగ్రహారం వెళ్ళే రోడ్డు పక్కన చెట్టు కింద పురుగు మందు తాగి చనిపోయారు. మృతుని భార్య చంద్రకుమారి ఫిర్యాదు మేరకు ఎస్.ఐ. బాలనాగిరెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు తన తండ్రి ఆరోగ్య విషయంలో అప్పులపాలు కావడం, వ్యవసాయంలో నష్టం రావడంతో బలవన్మరణానికి పాల్పడ్డాడని గ్రామస్తులు తెలిపారు.

## ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

**నరసరావుపేట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** రాష్ట్రం బాగుండాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గురువారం నియోజకవర్గ కార్యాలయంలో డాక్టర్ అరవింద్‌బాబు, స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదే విధంగా పేద ముస్లింలకు రంజాన్ తోఫాను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనార్టీలకు రంజాన్ తోఫాతో పాటు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అందించిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని



రెండు కళ్ళుగా భావించి పాలన సాగించారన్నారు. మైనార్టీలకు ఉన్న పథకాలను వైకాపా ప్రభుత్వం తొలగించిందని ఆరోపించారు. అధికారపార్టీ సంక్షేమాన్ని అందించకపోగా రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందన్నారు. వైకాపా ప్రభుత్వాన్ని నమ్ముకుంటే ప్రజలకు నిరాశే ఎదురైందన్నారు. ఇంటింటికి స్టిక్కర్లను అంటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయ ఆవరణలో ఇఫ్తార్ విందును నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**దాచేపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నారాయణపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం రాష్ట్ర మాజీ ముఖ్యమ ంత్రి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా కేక్‌ను కట్ చేసి నారా చ ంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం తేదేపా



నేతలు మాట్లాడుతూ రాష్ట్ర కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి చంద్రబాబు అని కొనియాడారు. విభజన గాయాలతో ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఏర్పాటైన రాష్ట్రాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ మళ్ళీ గాడిలో పడాలంటే చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యాక్రమంలో వివిధ హోదాల్లో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలుఅభిమానులు పాల్గొన్నారు.

## యర్రబాలెంలో 3క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టివేత

**మంగళగిరి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** మంగళగిరి-తాడేపల్లి నగర పాలకసంస్థ పరిధి యర్రబాలెంలో అక్రమంగా ఆటోలో తరలిస్తున్న మూడు క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని మంగళగిరి రూరల్ పోలీసులు పట్టుకున్నారు. గురువారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం 60లింకుల రోడ్డులో కొందరు ఇంటింటా తిరిగి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారనే పక్కా సమాచారంతో పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు. ఆటోలో తరలిస్తున్న 10మూటలు (క్వింటాళ్ళ) రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని ఆటో డ్రైవర్‌తో పాటు మరోక వ్యక్తిని అదుపులోనికి తీసుకొని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎర్రబాలెం గ్రామంలో ఓ గోడౌన్ ద్వారా రేషన్ బియ్యాన్ని నిల్వచేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలుస్తుంది. కొందరు యువకులను నియమించి ఇంటింటికి తిరుగుతూ రేషన్ బియ్యాన్ని సేకరించి గోడౌన్‌లో భారీగా నిల్వచేసి గుట్టుచప్పుడు కాకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ వస్తున్నారు. గత 15రోజుల వ్యవధిలో ఎర్రబాలెం గ్రామంలోని రెండు మూడు సార్లు రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం విశేషం.

## జగనన్నే మా భవిష్యత్తు...అంటున్న ప్రజలు

**మంగళగిరి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** రా ష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నవరతా ్నలు మాకు అండగా ఉంటున్నాయని, 2024 మా పేదల జాతిరత్నం జగనన్నకు అండగా ఉంటామని జగనన్నే మా భవిష్యత్తు అని ప్రజలు అంటున్నారని ఆపో ్క చైర్మన్ గంజి చిరంజీవి తెలిపారు. మంగళగిరి టౌన్ 5వ సచివాలయ పరిధిలో గురువారం సాయంత్రం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఆప్కో చైర్మన్ వైసీపీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గంజి చిరంజీవి పాల్గొని



ప్రసంగించారు. జగనన్న మాపై నమ్మకంతో మమ్మల్ని ఇంటింటికీ పంపిస్తున్నాడు మా కర్తవ్యాన్ని తూచా పాటిస్తూ జగనన్నను మళ్ళీ గెలిపించుకుంటాం ప్రజలు కార్యకర్తలు అంటున్నారని తెలిపారు. సాయినగర్ 2వలైన్ పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని గంజి చిరంజీవి ప్రారంభించారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి వెళ్ళి గత ప్రభుత్వ పాలనకంటే మన పాలనలో సంక్షేమం కార్యక్రమాలను వివరించడం జరిగిందని తెలిపారు. సంక్షేమ ఫలాలను పొందిన ఇంటి యజమాని పర్మిషన్‌తో 82960 82960కి ఫోన్ చేయించి స్టిక్కర్ ఫోన్‌కి, ఇంటి ప్రహరీ గోడకి అంటిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు జంజనం వీరాస్వామి, దామర్ల కుబేరస్వామి, చింతక్రింది గంగాధర్, తిరువీధుల కోటేశ్వర రావు, కూరపాటి శంకరరావు, ఉప్పు మహేష్, సంగాబత్తుని సాయికుమార్, చిల్లపల్లి నాగరాజు, అబ్దుల్, కన్వీనర్‌లు, వాలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## మెల్లంపూడిలో ముస్లీం మైనార్టీలకు రంజాన్ తోఫా పంపిణీ


**తాడేపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సూ ఫ్ఫ్రర్తితో మారుతీ ఫౌండేషన్ చైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు జంగాల సాంబశివరావు సహాకారంతో గురువారం సాయంత్రం ఎంటిఎంసీ పరిధిలోని మెల్లంపూడిలోని 145మంది ముస్లీం



మైనార్టీలకు రంజాన్ తోఫా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మారుతీ ఫౌండేషన్ చైర్మన్, మాజీ పట్టణ అధ్యక్షులు జంగాల సాంబశివరావు తాడేపల్లి మండల టిడిపి అధ్యక్షులు అమరా సుబ్బారావు, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మడి సత్యనారాయణ, గుంటూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి ఖాసింఖాన్, మెల్లంపూడి గ్రామ అధ్యక్షులు షేక్ నాగుల్, షేక్ ఖాశింబాబు, శొంఠి కళ్యాణి, కాటూరి పావని, ముస్లీం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## హుండి ఆదాయం రూ.17,85,285

**దుర్గి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారి హుండి ఆదాయం రూ.17,85,285లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. గత 38 రోజులుగా అమ్మవారిని దర్శించుకున్న భక్తులు కానుకల రూపంలో సమర్పిచిన హుండిలను లెక్కించగా ఈ ఆదాయం సమకూరిందన్నారు. దేవాదాయశాఖ ఇన్‌స్పెక్షన్ అధికారి, కారంపూడి గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి కృష్ణంరాజు ఆధ్వర యంలో హుండి లెక్కింపులు



జరిగాయి. కార్యక్రమంలో కరాలపాడు సుబ్బారావు, కలవల వెంకటేశ ్వర్లు, కొత్తా నరసింహరావు, నాగరాపు ఆంజనేయులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన కెఎల్ స్టార్టప్ ఫౌండేషన్ ఐడియాథాన్

**తాడేపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** కెఎల్ విశ్వవిద్యాలయంలో అటల్ కమ్యూనిటీ ఇన్నోవేషన్ సెంటర ఆధ్వర్యంలో నిర ్వహించిన కెఎల్ స్టార్టప్ ఫౌండేషన్ కమ్యూనిటీ సెంట్రిక్ ఐడియాథాన్‌ను విజయవంతంగా ముగించినట్లు ఏసిఐసి సీఈవో అలోక్ గోవిల్ గురువారం తెలిపారు. అటల్ ఇన్నోవేషన్ మిషన్ నీతి ఆయోగ్, భారత ప్రభుత ్వం మద్దతుతో కెఎల్ విశ్వవిద్యాలయం ఏర్పాటుచేసిన కెఎల్ స్టార్టప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ సెంట్రిక్ తొలిదళ ఐడియాథాన్ నిర్వహించామన్నారు. ఎసిఐసి కెఎల్ స్టార్టప్ ్స ఫౌండేషన్



సీఈఓ ఐడియాప్రెన్యూర్స్, స్టార్టప్‌లను ఉద్దేశించి ప్రసంగించారు. ఇంక్యూబేషన్ సెంటర్‌లు అంటే ఏమిటి వారి ఆలోచనలను స్టార్టప్‌లుగా అభివృద్ధి చేయడానికి ఐడియా ప్రెన్యూర్‌లకు ఎలా మద్దతు ఇస్తుందనే అంశాలను వివరించారు. వారు ఎలా స్కేల్ అప్ చేయవచ్చనే దానిపై పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలకు చెందిన ఆవిష్కర్తలను వెలికి తీసేందుకు గాను ఈ ఐడియాథాన్ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. అంతేకాకుండా రాష్ట్ర నలుమూలల ఉన్న అట్టడుగు వర్గాలకు చెందిన ఆవిష్కర్తలను గుర్తించి వారికి తగిన అవగాహన కల్పించి నూతన స్టార్టప్‌లు ఏర్పాటు చేసే విధంగా సహాయపడడానికి తమ స్టార్టప్ ఫౌండేషన్ వివిధ రకాలుగా ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ ఐడియాథాన్ లో దాదాపు 90బృందాలు పాల్గొని నూతన ఆవిష్కర్తలకు ఎదురయ్యే ఆయా రకాల సమస్యలకు పరిష్కారాలను అందించినట్లు తెలిపారు. స్టార్టప్‌ల పర్యావరణ వ్యవస్థ నుండి చాలా మంది అతిధులు వివిధ ప్రాంతాల నుండి వచ్చి జ్యూరీగా పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక నిపుణుడు మధు వడ్లమాని, పరిశోధన మరియు వ్యాపార నిపుణుడు రమణకాంత్, స్టార్టప్ నిపుణుడు రోహన్ ఆండే, డిజైన్ నిపుణుడు శివప్రసాద్, సాంకేతిక నిపుణుడు రవి పాలేటి, వ్యాపార నిపుణురాలు మాటేటి అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## పెదవడ్లపూడి ఇఫ్తార్ విందుకు హాజరైన టిడిపి తూర్పు ఇన్‌చార్జి నజీర్ అహ్మద్

**తాడేపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** పెదవడ్లపూడిలో టిడిపి రాష్ట్ర నాయకులు కిరణ్‌చంద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్య క్రమానికి టిడిపి జాతీయ అధికార ప్రతినిధి గుంటూరు తూర్పు ఇన్‌చార్జి నజీర్ అహ్మద్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నా రు. ఈ సందర్భంగా నజీర్ అహ్మద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ముస్లింలకు ఎప్పుడు అండగా ఉంటుంద ని తెలిపారు. ముస్లింలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలుచేసిన ఘనత



చంద్రబాబు కే దక్కుతుందన్నారు. ముస్లింకు రంజాన్ తోఫాను అలాగే హిందువులకు సంక్రాంతి కానుకలను అందించే వారని గుర్తుచేశారు. టిడిపి రాష్ట్ర నాయకులు కిరణ్‌చంద్ మాట్లాడుతూ రంజాన్‌ను పురస్కరించుకొని ప్రతి ముస్లీం సోదరులు నెలరోజులపాటు కఠిన ఉపవాస దీక్ష చేస్తూ ఉంటారని వారికి ఇఫ్తార్ విందును ఏర్పాటుచేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు, నందం అబద్దయ్య, ఆరుద్ర భూలక్ష్మి, ఆకుల జయసత్య, ఎర్రగుంట్ల భాగ్యరావు పాల్గొన్నారు.

## నర్సరీ యజమానులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి

**వెల్దుర్తి, ఏప్రిల్ 20 ప్రభాతవార్తః** నర్సరీ యజమానులు తప్పనిసరిగా నర్సరీ చట్టం నిబందనలు పాటించాలని ఉద్యానవన శాఖాధికారి సురేష్ సూచించారు. మండలంలోని మండాదిలో గల షేడ్ నెట్ నర్సరీలను ఆయన పరిశీలించారు. నర్సరీ నిర్వాహకులు లైసెన్సు, రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. వీహెచ్‌ఏ చంద్రశేఖర్, నర్సరీలు నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో చంద్రబాబు పాలన అవసరం: బ్రహ్మారెడ్డి

**మాచర్ల, ఏప్రిల్ 20 ప్రభాతవార్తః** మన కోసం, మన బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం దార్శనీకుడైన చంద్రబాబు పాలన అవసరమని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. గురువారం మాచర్ల పట్టణంలో జరిగిన టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి మాట్లాడారు. రాష్ట్రం అభివృద్ధి



చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. రానున్నది టీడీపీ ప్రభుత్వమేనని అన్నారు. కుర్రి శివారెడ్డి, కొమెర దుర్గారావు, నేరేటి వీరాస్వామి, సాతులూరి కుమార్, మధు, వేణు, శివ, నాగేశ్వరారవు, అంజి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల సంక్షేమానికి కృషి: పీఆర్కే

**మాచర్ల, ఏప్రిల్ 20 ప్రభాతవార్తః** ముస్లింల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో పలుచోట్ల ఏర్పాటు చేసిన ఇఫ్తారు విందులకు ఆయన తన సోదరుడు వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డితో కలిసి హాజరయ్యారు. ఆయా చోట్ల నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో వారు పాల్గొన్నారు. అల్లా అందరికీ మంచి చేయాలని కోరుకున్నారు. ఐకమ్యంతో



రంజాన్ పండుగను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మాజీ చైర్మన్ తురకా కిషోర్ పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీల డబ్బులు దోచుకున్న వైకాపా నేతలు


**కారంపూడి, ఏప్రిల్ 20 ప్రభాతవార్తః** అవినీతి అక్రమాలు చేస్తూ ఉపాధి హామీ కూలీల డబ్బులు కూడా దోచుకునే సిగ్గు లేని వారు వైకాపా నేతలని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయ ఆవరణలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు 73వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్‌ను కట్ చేసి అధినేత చంద్రబాబుకు



శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూకబ్జాలు, మద్యం, గ్రానైట్, ఇసుక అక్రమ వ్యాపారాలకు పాల్పడుతూ ఉపాధిహామీ కూలీల డబ్బులు కూడా వైసీపీ నాయకులు సిగ్గు లేకుండా తమ ఖాతాల్లో వేసుకుంటున్నారని ఆరోపించారు. టీడీపీ మండల అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, పంగులూరి అంజయ్య, తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్, పంగులూరి పుల్లయ్య, కొంగర లక్ష్మీనారాయణ, చప్పిడి రాము, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జాని, బొల్నేడి శ్రీనివాసరావు, మల్లికార్జునరావు, కాల్వ పేరయ్య, నాగారపు రాముడు, తోట నరసింహారావు, కందుల వెంకటేశ్వర్లు, చావా వీరాంజనేయులు, దొడ్డా వెంకటనారాయణ, కోదాడి బాలయ్య, కాటంరెడ్డి నాగలక్ష్మి, సూరె రామకృష్ణ, శంకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలోకి వలసలు

**కారంపూడి, ఏప్రిల్ 20 ప్రభాతవార్తః** టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి సమక్షంలో మండలంలోని బ్రహ్మానాయుడు కాలనీకి చెందిన పది కుటుంబాల వారు గురువారం టీడీపీలోకి వలసవచ్చారు. వేల్పుల రాంబాబు, కడియం ప్రవీణ్‌కుమార్, నందిగం వెంకటేష్,



కోటేశ్వరరావు, కడియం నాని, వీరదాసు కోటేశ్వరరావు, రెడ్డిపోగు లోకేష్, కడియం యేసోబు, బన్ను, యెనుముల సాగర్‌బాబులకు బ్రహ్మారెడ్డి పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువాను కప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా నిలుస్తా: కత్తెర సురేష్‌కుమార్

**తెనాలి, ఏఫ్రియల్ 20, ప్రభాత వార్త : :** తాడికొండ మండలం ముక్కాముల గ్రామంలో తెలుగుదేశం పార్టీ వారు చేసిన దాడిలో నష్టపోయిన బాధితులకు అండగా నిలుస్తానని తాడికొండ నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్ బాధితులకు భరోసా ఇచ్చారు. గురువారం గ్రామ వైస్ ప్రెసిడెంట్ నల్లిబోయిన వెంకట సుబ్బమ్మ, నల్లిబోయిన రామారావులను కత్తెర



సురేష్ పరామర్శించారు. ఈ విషయంలో తగు న్యాయం చేయాలని బాధితులు సురేష్‌కుమార్‌ను కోరారు. భయాందోళనకు గురి కావద్దని, అండగా పార్టీ ఉంటుందని సురేష్‌కుమార్ భరోసా ఇచ్చారు.

## అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ ఆంధ్రప్రదేశ్

**తెనాలి, ఏఫ్రియల్ 20, ప్రభాత వార్త :** అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ అంధ్రప్రదేశ్ అని వైఎస్ఆర్‌సిపి తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. కంతేరు గ్రామంలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలను నిర్వహించారు.



గ్రామంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల కాలనీలో పర్యటించి గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ బెజ్జం మహేష్‌బాబు, ఎంపిటిసి కల్పన, వైసిపి నాయకులు తాళ్ళ శివనాగరాజు, సదానందరెడ్డి, మాడా శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్‌లో హ్యాఫీ హాస్పటల్స్ సేవలు

**తెనాలి ఏఫ్రియల్ 20, ప్రభాత వార్త :** మండలంలోని అంగలకుదురు గ్రామం ముక్తి ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ నందు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, హ్యాఫీ సంయుక్త ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను గురువారం చేపట్టారు. విద్యార్థులకు వేసవిని దృష్టిలో ఉంచుకుని వారికి అవసరమైన బాక్స్‌సోప్, ఫౌడర్స్,



పేస్ మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిధిగా జిల్లా రెడ్‌క్రాస్ శాఖ వైస్ ఛైర్మన్ టి.రామచంద్రరాజు, హాస్పటల్ అధినేత డాక్టర్ పావని ప్రియాంక, ఎ.రవిశ్రీనివాస్, తెనాలి రెడ్‌క్రాస్ కార్యదర్శిముమ్మనేని భానుమతి, కోశాధికారి నాళం శ్రీమన్నారాయణ, జయపాల్, షేక్ జానీ, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## లింగారావు సెంటర్‌లో చంద్రబాబు జన్మదిన వేడుకలు

**తెనాలి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** స్థానిక ఐతానగర్‌లోని లింగారావు సెంటర్‌లో తెలుగుదేశం అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 73వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈదర వెంకట పూర్ణచంద్ ఆధ్వర్యంలో నన్నపనేని సుధాకర్, ఈదర పూర్ణచంద్‌సాయి,



కన్నెగంటి మురళీ, రావూరి పసి, కాకుమాను కనక రంబాబు, ఈదర బుచ్చిబాబు, కాకుమాను సత్యం, వేమూరి గౌతమ్, ఈదర శ్రీనివాసరావు, ఆలపాటి సురేంద్ర, శ్రీహర్ష తదితరులు పాల్గొని చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు అవసరాన్ని తెలిపారు.

## అంతర్జాతీయ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక

**తెనాలి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** అంతర్జాతీయ హ్యాండ్‌బాల్ పోటీలకు ఇండియా టీమ్ తరపున గోల్ క్రీపర్‌గా ఎంపికైన ఈనెల 25నుండి 30వ తేది వరకు బల్గేరియాలో జరిగే హ్యాండ్‌బాల్ పోటీలకు తెనాలికి చెందిన జె.మదు బాబు ఎంపికైన క్రమంలో ఎమ్మెల్యే



అన్నాబత్తుని శివకుమార్ క్రీడలకు అందిస్తున్న తోడ్పాటు క్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం తరపున మధుబాబును ప్రోత్సహిస్తూ ఆర్థిక సహాయాన్ని అందజేయడం పట్ల పలువురు హర్షం వెలిబుచ్చారు. గురువారం శ్రీవాసవి మాత ఆలయ ప్రాంగణంలో సమావేశంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భాస్కరుని శ్రీనివాసరావు మాట్లాడుతూ, మధుబాబు శిక్షణ పొందుతున్న సమయంలో రూ.65వేలు, మరలా అంతర్జాతీయ హ్యాండ్ బాల్ పోటీకి ప్రయాణమవుతున్న సందర్భంగా అతని ఖర్చుల నిమిత్తం మరో రూ.30వేలు అందించే విషయంలో సహకరించిన సంఘీయులకు ధన్యవాదాలు తెలిపారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, ఆర్యవైశ్య సంఘాల కో ఆర్డినేటర్ మద్దాలి శేషాచలం , పూర్ణచంద్రరావు, సాయి, కొత్త రామారావు, మద్ది రామకోటేశ్వరరావు, బి.సునీల్, కె.నాగేశ్వరరావు, తదితర సంఘీయులు పాల్గొన్నారు.

## ప్రతి గడపకు సంక్షేమే ప్రభుత్వ లక్ష్యం

**తెనాలి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** అర్హులైన పేదలందరికి సంక్షేమ ఫలాలు అందించే విషయంలో చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్న ప్రభుత్వం తమ ప్రభుత్వమని ప్రతి గడపకు సంక్షేమాన్ని అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి లక్ష్యమని ఆ దిశగా నియోజకవర్గంలో చేపడుతున్న గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని ఎమ్మెల్యే



అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం 9వార్డులోని ఇస్కాన్ టెంపుల్ నుండి రెండవ రోజు పర్యటనను కొనసాగించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, 9వ వార్డు కౌన్సిలర్ వీరిశెట్టి శివనాగమల్లేశ్వరరావు , పార్టీ నేతలు, కార్యకర్తలున్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**కొల్లూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లూరు బస్టాండ్ సెంటర్‌లో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 73 వ జన్మదిన వేడకలను ఘనంగా నిర్వహించారు .తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార



ప్రతినిధి, కొల్లూరు మండల మాజీ ఎంపిపి డాక్టర్ కనగాల మధుసూధనప్రసాద్ , టీడీపీ నాయకులు క్రోసూరి అప్పయ్య, వెనిగళ్ళ బసవయ్య, ఎస్. రాఘవరావు, తోటా సాంబయ్య, సనక పాపారావు, రమేష్, రాంబాబు, శివరామకృష్ణప్రసాద్, భువనేశ్వరి. కుటుంబరావు, కృష్ణ, బాబూరావు, సురేష్, వెంకటేశ్వరరావు, శ్రీధర్, కాసరనేని మోహన్, పెద్ద బుజ్జీ, నాగలక్ష్మీ, కొండూరు సతీష్, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం జయప్రదం చేసారు.

**కొల్లిపరలో....** మండల కేంద్రం కొల్లిపర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 73 వ జన్మదిన వేడకలను ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి, రాష్ట్ర తెలుగురైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా



సాంబిరెడ్డి, టీడీపీ నేత గుదిబండి గోవర్ధనరెడ్డి. జిల్లా టిడిపి కార్యదర్శి కంచర్ల అమృతరాజు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అమున్నంగిలో బొంతు గోవర్ధనరెడ్డి ఆద్వర్యంలో, తూములూరులో ఎన్టీఆర్ యువసేన ఆద్వర్యంలో చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు ఆరిమండ రాధాకృష్ణారెడ్డి, ఉయ్యూరు శ్రీనివాసరెడ్డి, కొల్లి కోటిరెడ్డి, కోటా మార్కండేయులు, ఆరిమండ మల్లీశ్వరరెడ్డి, నక్కా సంసోన్, ఆరే శేఖర్, షేక్ రఫీ, ఆరిమండ వెంకటరెడ్డి, కొల్లిపర శ్రీనివాసరావు, తాతా ఆంజనేములు, షేక్ ఇర్ఫాన్, గల్లె గంగాధర్, చిమటా సూర్యప్రకాష్, తొప్పలపూడి రమేష్, అప్పారావు, తుమాటి రాజశేఖర్, వల్లభాపురపు బసవయ్య, వేమూరు మోహన్, దాసరి నర్సయ్య, వరికూటి సోమయ్య పాల్గొన్నారు.

## మతాల మధ్య చిచ్చుపెట్టిన కేంద్ర ప్రభుత్వం గద్దె దిగాలి

**కారంపూడి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** దేశంలో మతాల మధ్య చిచ్చుపెట్టి, కులాల మధ్య కీచులాట పెట్టిన కేంద్ర ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేస్తూ వామపక్షాలు ఈనెల 14 నంచి 30వ తేదీ వరకు ఇచ్చిన పిలుపు మేరకు సీపీఐ ఆధ్వర్యాన గురువారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. సూరే హనుమంతురావు, మిద్దెపోగు బాబురావు, ఏకే నాగమణి, శశిదేవి, నక్కా పార్వతి, నూనె వెంకటేశ్వర్లు, జింకల కోటేశ్వరరావు తదితరుల పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇరువురికి గాయాలు

**దుర్గి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :**
ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇరువురికి గాయాలైన సంఘటన దుర్గి వనం సమీపంలో గురువారం రాత్రి జరిగింది. దుర్గి వనమునకు చెందిన ఊదర కోటేశ్వరరావు, రాజానగర్‌కు చెందిన పామూరి మహేష్‌లు ఇరువురు ద్విచక్రవాహనాలపై దుర్గి నుంచి స్వగ్రామానికి వస్తుండగా వనం సమీపంలో రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఇరువురికి గాయాలయ్యాయి. చికిత్సకు దుర్గి ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం కోటేశ్వరరావును మెరుగైన చికిత్సకు నర్సరావుపేటకు తరలించగా మహేష్ స్థానికంగా చికిత్స పొందుతున్నాడు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

## విద్యుత్ తనిఖీలు 105 కేసులు

### రూ.3లక్షల 67వేలు అపరాధ రుసుం వసూలు

**దుర్గి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** దుర్గి మండలంలో గురువారం విద్యుత్‌శాఖాధికారులు తనిఖీలు చేపట్టారు. 84 మంది విద్యుత్ అధికారులు 42 టీమ్‌లుగా ఏర్పడి 18 గ్రామాల్లో 3,295 విద్యుత్ సర్వీసులను తనిఖీ చేశారు.



అక్రమంగా విద్యుత్‌ను వినియోగిస్తున్న 105 మందిపై కేసులు నమోదు చేసి రూ.3లక్షల 67వేల అపరాధ రుసుంను రాబట్టారు. మీటరు తిరగకుండా విద్యుత్ వాడుతున్న 15 మందిపై కేసులు నమోదు చేయగా ఎటువంటి మీటరు లేకుండా డైరెక్టుగా విద్యుత్ వాడుతున్న 43 మందిపై, మాల్ ప్రాక్టీస్ క్రింద 8 కేసులు, అదనపు లోడు క్రింద 38 కేసులు నమోదు చేశారు. మాచర్ల సబ్‌డివిజన్ ఈఈ జె.హరిబాబు, డిపిఈ ఈఈ గుంటూరు విజయకృష్ణ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ శౌర్యం చట్టరిత్యా నేరమన్నారు. తప్పనిసరిగా మీటర్లను ఏర్పాటు చేసుకొని చట్టబద్ధంగా విద్యుత్ వినియోగించుకోవాన్నారు. ఎస్సీ, ఎస్టీకాలనీకు నెలకు 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్‌ను అందించటం జరుగుతుందన్నారు. తప్పనిసరిగా మీటర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మత్తులకు రైతులు తమ శాఖ సిబ్బందికి తెలియచేసి మరమ్మత్తులు చేయించుకోవాలని తమ సొంతంగా మరమ్మత్తులు చేసుకోరాదన్నారు. ఎక్కడైనా లూజులైన్లు ఉన్నయెడల సెక్షన్ ఆఫీసర్‌గా సమాచారం ఇవ్వాలన్నారు. సకాలంలో బిల్లులు చెల్లించి విద్యుత్‌శాఖకు సహకరించాలన్నారు. ఈ తనిఖీలలో ఎపిటియస్ ఎస్పైలు పెద్దబాబు, ముక్కటి, డిఈలు రామయ్య, బాబ్జినాయక్, వీరేశ్వరరావు, డిపిఏడిఈలు రవికుమార్, రవి, పలువురు ఎఈలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

**దుర్గి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :**



మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు గురువారం దుర్గిలో తెలుగుదేశంపార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా దుర్గి బస్టాండ్ సెంటర్‌లోని యన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జన్మదిన కేక్‌ను కట్ చేశారు. చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో దుగ్గెంపూడి జానకిరామయ్య, సూరె వెంకటేశ్వర్లు, సింగు నాగేశ్వరరావు, మాగులూరి నారయ్య, మేకల దాసు, మునుగోటి రామలక్ష్మయ్య, పసుమర్తి వెంకటేశ్వర్లు, ఆకుల చెన్నయ్య, శెట్టిపల్లి నరసింహారావు, రాయపాటి సోమలు, బృంగా వెంకటేశ్వర్లు, పలు గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సముద్రంలో పడి తాళ్ళూరు గ్రామస్తుని మృతి

**క్రోసూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** పనుల నిమిత్తం తాళ్ళూరు గ్రామానికి చెందిన ఊటుకూరు రాజు కేరళ వెళ్ళి ప్రమాదవశాత్తు సముద్రంలో పడి మృతిచెందారు. గురువారం ఆయన మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వారి ఇంటికి వెళ్ళి రాజు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట వైకాపా నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## రంజాన్ తోఫా పంపిణీ

**అమరావతి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా గురువారం అందజేశారు. వట్టికుంట శేషగిరిరావు ధరణికోట గాంధీ బొమ్మ సెంటర్ దగ్గర కార్యక్రమాన్ని నిర్వహించారు. రాయపాటి శ్రీనివాస్, తోకల రాజవర్ధన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రంజాన్ తోఫా వాహనాలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు పాల్గొన్నారు. శేషగిరిరావు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు హయాంలో ప్రతి ఏడాది మైనార్టీలకు రంజాన్ తోఫా అందించడం జరిగించడం సాంప్రదాయంగా వస్తుందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా రంజాన్ తోఫా ఇవ్వడం లేదన్నారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతం కోసం సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్తామని వారు తెలియజేశారు.



## పోలేరమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం

**క్రోసూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మండలంలోని పీసపాడు గ్రామంలో పోలేరమ్మతల్లి ఆలయ 14వ వార్షికోత్సవం గురువారం వైభవంగా జరిగింది. కార్యక్రమంలో శాసనసభ్యులు నంబూరు శంకరరావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో వర్ధిల్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.



## ఘనంగా నిదానంపాటి లక్ష్మీదేవి వార్షికోత్సవం

**పెదకూరపాడు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని అబ్బరాజుపాలెం గ్రామంలో నిదానంపాటి లక్ష్మీ అమ్మవారు 14వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు పాల్గొని గణపతి పూజతో ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణాచారి మల్లీశ్వరి ఆలయ కమిటీ నిర్వాహకులు వెంకటేశ్వరరావు పాల్గొని లక్ష్మీ అమ్మవారి దేవాలయాన్ని పూలతో అలంకరణతో భక్తులు ఆకర్షించే విధంగా అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం భక్తులచే లలిత సహస్రనామం, భజన వలి నిర్వహించి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదంతో పాటు 5000 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహావిష్కరణ

**రాజుపాలెం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** రాజుపాలెం మండలంలోని ఇనిమెట్ల గ్రామంలో గురువారం మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. యువనేత డాక్టర్ కోడెల శివరామ్, మాజీమంత్రి కె.ఎస్.జవహర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ అనంతరం వారు మాట్లాడారు. పల్నాడులో అభివృద్ధికి డాక్టర్ కోడెల బాటలు వేశారన్నారు. గ్రామస్తులు మేళతాళాలతో స్వాగతం పలకడం సంతోషంగా ఉందన్నారు. డాక్టర్ కోడెలపై ఉన్న అభిమానాన్ని గ్రామస్తులు ఈ విధంగా వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఆయన పేరు వింటేనే అభివృద్ధి గుర్తుకు వస్తుందన్నారు. కోడెల అడిగిన వెంటనే నియోజకవర్గంలో ఏ అభివృద్ధి కార్యక్రమం కావాలన్నా తాము సహకారం అందజేశామని వారు తెలిపారు. డాక్టర్‌కోడెల శివరామ్ మాట్లాడుతూ తన తండ్రి కోడెల శివప్రసాదరావును వైకాపా ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు పెట్టిందన్నారు. పోలీసుల అండతోనే ఆయనను మానసికంగా వేధించారని తెలిపారు. ఆయన ఆశయసాధన కోసం పోరాటం చేస్తానని డాక్టర్ కోడెల శివరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## టిడిపి కార్యాలయంపై ఫ్లెక్సీల వివాదం

**సత్తెనపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై నాయకులు పెట్టిన ఫ్లెక్సీలను కొందరు తొలగించడంతో వివాదం నెలకొంది. పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా టిడిపి కార్యాలయంపై నాయకులు ఫ్లెక్సీలను పెట్టారు. ఫ్లెక్సీలను కొందరు చించి వేయడంతో ఘర్షణ నెలకొంది. పార్టీ నాయకులు ఎల్లినేడి వాసు కార్యాలయం ముందు బైటాయించి దీనిపై నిరసన తెలిపారు. ఆయనకు మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు, ఎల్లినేడి రామస్వామి, స్థానిక నాయకులు సద్దిచెప్పి నిరసనను విరమింపజేశారు.

## లింగ మార్పిడిపై అవగాహన

**సత్తెనపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** లింగ మార్పిడిపై అవగాహన కార్యక్రమాన్ని స్టేషన్‌రోడ్డులోని డ్రాప్ ఇన్ సెంటర్‌లో ట్రాన్స్‌జెండర్స్‌కు అవగాహన కల్పించారు. లీగల్ సర్వీస్ ఛైర్మన్ నాగ వెంకటలక్ష్మి ఆదేశాల మేరకు దివ్వెల శ్రీనివారావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. లీగల్ సర్వీస్ సభ్యులు ఎం.ఏడుకొండలు మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్స్ సర్టిఫికెట్ కలిగి ఉండాలన్నారు. అప్పుడే వారికి ప్రభుత్వ ప్రయోజనాలు అందుతాయన్నారు. పోర్టల్ ద్వారా యూనిక్ రిజిస్ట్రేషన్ నెంబర్ పొందవచ్చన్నారు. డిస్ట్రిక్ మేజిస్ట్రేట్ ద్వారా ఆన్‌లైన్‌లోనే సర్టిఫికెట్ తీసుకునే అవకాశం ఉందన్నారు. అదే విధంగా బ్యాంక్ ఎకౌంట్ కలిగి ఉండాలని త ద్వారా డ్వాక్రా గ్రూపుల ద్వారా కొంత ప్రయోజనం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది శ్రీనివాసరావు, వాలంటీర్ ఖాజా, ఉదయరాజు తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**క్రోసూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న పార్టీ నాయకుల కుటుంబాలను గురువారం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పరామర్శించారు. పీసపాడు గ్రామానికి వెళ్ళి ఎమ్మెల్యే శంకరరావు వారి క్షేమ సమాచారాలను, ఆరోగ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. పార్టీ నాయకులు, సర్పంచ్ గొర్రెపాటి రాజు తల్లిదండ్రులు ఆదెమ్మ, జోసఫ్‌లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఇంటి వద్ద వారు చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలుసుకొని శాసనసభ్యులు పార్టీ నాయకులతో కలిసి వారిని పరామర్శించారు. వారు త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## దమ్మాలపాడులో జగనన్నే మా భవిష్యత్తు

**సత్తెనపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** ముప్పాళ్ళ మండలంలోని దమ్మాలపాడు గ్రామంలో గురువారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి ఆయన ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. గత పరిపాలనతో ప్రస్తుత పాలన పోల్చి ప్రభుత్వానికి మద్దతు తెలపాలని ఆయన కోరారు. జగనన్నే మళ్ళీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని మంత్రి అంబటి తెలిపారు. ప్రతి ఇంటిలోనూ ప్రజా మద్దతు పుస్తకంలో ప్రశ్నలు అడిగి వారి సమాధానాలతో పాటు అభిప్రాయాలు తీసుకుంటున్నామన్నారు. వారి అనుమతితోనే ఇంటిపై స్టిక్కర్లను అంటించడంతో పాటు సెల్‌ఫోన్ ద్వారా మిస్డ్ కాల్ ఇస్తున్నామని మంత్రి అంబటి తెలిపారు. తొలుత ఆయనకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శిరిగిరి చంద్రకళ, ఎంపిటిసి కళ్లం కోటిరెడ్డి, యార్డు వైస్ ఛైర్మన్ కళ్ళం శివరామిరెడ్డి, మండల నాయకులు ఎం.జె.ఆర్.లింగారెడ్డి, శిరిగిరి గోపాలరావు, రెండెద్దుల వెంకటేశ్వరరావు, జగన్నాథరెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అజాతశత్రువు నారా చంద్రబాబునాయుడు

**పెదకూరపాడు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** అజాతశత్రువు నారా చంద్రబాబునాయుడు అని అర్తిమళ్ళ రమేష్ అన్నారు. మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన పెదకూరపాడులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అర్తిమళ్ళ రమేష్ ఆధ్వర్యంలో నారా చంద్రబాబునాయుడు జన్మదిన కేక్‌ను కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి పార్టీని గెలిపించుకొని చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా నిలబెట్టుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ బెల్లంకొండ రాంగోపాలరావు, మాజీ ఎంపిపి గల్లా బాబురావు, రైతు సంఘం నాయకులు భాష్యం ఆంజనేయులు, వడ్లమూడి అప్పారావు, నరసరావుపేట పార్లమెంట్ మహిళా సమైక్య కార్యదర్శి గంగినేని లీలావతి, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి షేక్.ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు.



## సమిష్టి కృషితో టిడిపి గెలుపుకు కృషి చేయాలి

### : మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు

**సత్తెనపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** సమిష్టి కృషితో టిడిపి గెలుపుకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు అన్నారు. ఎన్టీఆర్ భవన్‌లో చంద్రబాబునాయుడు 73వ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు మాట్లాడుతూ 73 సంవత్సరాల వయస్సులో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఆయన పడుతున్న శ్రమ గొప్పదని తెలిపారు. నాలుగున్నరేళ్ళ వైకాపా ప్రభుత్వ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో శాంతిభద్రతలు నెలకొంటాయని మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, నాయకులు చౌటా శ్రీనివాసరావు, ఆళ్ళ సాంబయ్య, బత్తుల చంద్రశేఖర్, అమరేశ్వరరావు, నాగేశ్వరరావు, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

**సత్తెనపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :**
స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు సయ్యద్ పెద కరిముల్లా, పూజల వెంకటకోటయ్య, షేక్.మస్తాన్‌వలి, ఆతుకూరి నాగేశ్వరరావు, గుర్రం వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో నేటి అస్తవ్యస్థ రాజకీయ పరిస్థితులలో నారా చంద్రబాబునాయుడు అవసరం ఎంతో ఉందన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యేవరకు అలుపెరగని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లు రామ మల్లేశ్వరరావు, రాంబో బుడే, బండారు నాగరాజు, షేక్.జానీబాషా, గాలి ఆంజనేయులు, పోతుగంటి నరసింహారావు, సయ్యద్ కిసోసిన్ సైదా, షేక్.టైలర్ సైదా, షేక్.ముస్తఫా, షేక్.లాలు, యం.వెంకటేష్, స్టార్ సుభాని, షేక్.చిన్న అబ్దుల్లా, దేవళ్ళ జగన్నాథం, వై.మస్తాన్‌రావు, షేక్.సుభాని, నూర్‌బాషా, గణేష్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



**రాజుపాలెంలో....** మండల కేంద్రమైన రాజుపాలెంతో పాటు పరిసర గ్రామాల్లో గురువారం మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే టిడిపితోనే సాధ్యమన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని అత్యధిక మెజార్టీతో గెలిపించి నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా నిలబెట్టుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, గుప్త వెంకట్రావు, సూరిబాబు, అల్లాభక్షు, శనగపూల నరసింహారావు, జంగం రాజా, చొక్కా శ్రీనివాసరావు, పగడాల శ్రీనివాసరావు, వాసా వెంకటేశ్వర్లు, జంగం నరసింహారావు, సకినాల ధర్మారావు, లేబాకుల బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా

**క్రోసూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మండలంలోని క్రోసూరు గ్రామంలో 1200 ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను టిడిపి నాయకులు గురువారం పంపిణీ చేశారు. మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా వట్టికుంట చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రంజాన్ పండుగ రోజున ముస్లిం కుటుంబానికి రూ.500లు ఖరీదు చేసే పండుగ సరుకులను అందజేశామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రాసెసర్‌తో విశిష్ట వీక్షణం

**గుంటూరు విద్య, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :**
ఎక్స్80ఎల్ ప్రాసెసర్ లీనమయ్యే వీక్షణ అనుభవాలను ఆబ్జెక్ట్ ఆధారిత హెచ్‌ఆర్ రీమాస్టర్‌తో అందిస్తుందని సంస్థ ప్రతినిధి వెల్లడించారు.స్క్రీన్ పై ఇండివిద్యూవల్ ఆబ్జెక్ట్స్ విశ్లేషించడంతో పాటుగా కాంట్రాస్ట్ ఎడ్జస్ట్ అవుతుందని,చాలా వరకు టివీల్లో కాంట్రాస్ట్ కేవలం బ్లాక్ టు వైట్ కాంట్రాస్టు మాత్రమే ఎడ్జస్ట్ అవుతుందని,కారణమేమిటంటే వ్యక్తిగతంగా ఆబ్జెక్ట్స్ రీ మాస్టర్డ్ చేయబడతాయని పేర్కొన్నారు.అత్యున్నత డెప్త్,టెక్చర్స్ ,మరింత వాస్తవికతతో కూడిన చిత్రాలను పునరుత్పత్తి చేస్తుంది.ఈ మోడల్స్ ఏప్రిల్ 19నుంచి అన్ని సోనీ సెంటర్లు,ప్రధాన ఎలక్ట్రానిక్ స్టోర్లు,ఈ-కామర్స్ పోర్టళ్ళలో అందుబాటులో ఉంటాయి.

## జనాభాలో అగ్రస్థానం హోదాతో పలుసవాళ్ళు


**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :**
అత్యధిక జనాభా గల దేశం హోదా అనేక అవకాశాలతో పాటు పలుసవాళ్ళను భారత్ ముందుంచుతుందని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చాగోష్టిలో పాల్గొన్న మేధావులు ఆందోళన వ్యక్తంచేశారు.అవగాహన సంస్థ కార్యాలయంలో భారత్ కి అత్యధిక జనాభాగల దేశం హోదా-అవకాశాలు-సవాళ్ళు అనే అంశంపై చర్చ జరిగింది.కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు సి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ జనాభా పెరిగినా భూభాగం పెరగదని,వనరులు అంతంతమాత్రంగానే ఉన్నాయని,జనాభా పెరుగుదల వాతావరణ మార్పులకు,పర్యావరణ విధ్వంసానికి దారి తీస్తుందన్నారు.చర్చలో విద్యావేత్త ఎస్.రవిబాబు,న్యాయవాది ఎ.హరి తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు.

## డబ్ల్యుహెచ్ - 1000 ఎక్స్‌ఎం 5కు అవార్డులు

**గుంటూరు విద్య, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :**
మొదటిసారి 2022లో విడుదల చేసిన నాటి నుంచి డబ్ల్యూహెచ్ -1000 ఎక్స్ఎం5 వైర్‌లెస్ హెడ్‌ఫోన్స్ పలు అవార్డులు అందుకోవడంతోపాటుగా విమర్శకుల ప్రశంసలను సైతం అందుకున్నాయని ఆ సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు.పరిశ్రమలో సుప్రసిద్ధమైన నాయిస్ క్యాన్సిలేషన్,మెరుగైన శబ్ద నాణ్యతను సైతం ఇవి కలిగి ఉన్నాయని వెల్లడించారు.అత్యంత ప్రాచుర్యం పొందిన డబ్ల్యూహెచ్-1000 ఎక్స్ఎం5 నుంచి సాంకేతికతను అత్యంత ఆకర్షణీయమైన సస్టేయినబిలిటిని దృష్టిలో పెట్టుకొని తీర్చిదిద్దిందని తెలిపారు.

## డోకిపర్రులో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం

**మేడికొండూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని డోకిపర్రు గ్రామంలో గురువారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం గ్రామ మాజీ సర్పంచ్ ఉడతా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమానికిముఖ్య అతిథిగా తాడికొండ నియోజకవర్గ పరిశీలకులు,ప్రభుత్వ సలహాదారులు బత్తుల బ్రహ్మానందరెడ్డి హాజరయ్యారు.గ్రామంలోని ప్రతి ఇంటికి బ్రహ్మానందరెడ్డి తిరుగుతూ ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.జగనన్న ప్రభుత్వంలో ప్రతి గడపకు లబ్ధి చేకూరిందా లేదా అనే విషయంపై జగనన్న అందిస్తున్న నవరత్నాలు అర్హులైన అందరికీ అందుతున్నాయా లేదా అనే పలు అంశాలపై బ్రహ్మనందరెడ్డి ఆరా తీశారు.తదనంతరం ఇంటింటికి మానమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అంటించారు.కార్యక్రమంలో జేసిఎస్ మండల కన్వీనర్ షేక్ నాసర్‌వలి(అబ్బాస్),మండల ముఖ్యనాయకులు ఆవుల సంజీవరెడ్డి,డోకిపర్రు మాజీ సర్పంచ్ ఉడత శ్రీనివాస్,గ్రామ సర్పంచ్ సామ్రాజ్యం,గ్రామం ఎంపిటిసీ రామకోటమ్మ,ముత్యాల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



## మన వారసత్వ సంపదను కాపాడుకోవడం పెద్దసవాలు

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** ప్రపంచ వారసత్వ కట్టడాల్లో చోటు సంపాదించుకొని భారతీయ కీర్తిని ప్రపంచం నలుదిశలా చాటుతున్న మనవారసత్వ సంపదను కాపాడుకోవడం మనముందున్న పెద్దసవాలని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సభలో వక్తలు అభిప్రాయపడ్డారు.సంస్థ కార్యాలయంలో ప్రపంచ వారసత్వ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.విద్యావేత్త చంద్రయ్య మాట్లాడుతూ ఆసేతు హిమాచల పర్యంతం అద్భుతమైన ఆలయాలు,కట్టడాలకు భారత్‌కు పెద్దపేరుందని దాన్ని పదికాలాల పాటు సంరక్షించుకోవాల్సిన గురుతర భాద్యత పాలకులు,పౌరసమాజంపై ఉందన్నారు.కార్యక్రమంలో ఆర్.వి,సింగరయ్య,అధ్యాపకులు సుబ్బారెడ్డి,ఎన్.సదాశివమ్ ప్రసంగించారు.



# మంగళగిరి నుంచే సిట్టింగ్ ఎమ్మెల్యే ఆర్కే పోటీ

## లోకేష్‌కు సరిజోడి ఆర్కేనే : రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి

**మంగళగిరి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** సీఎం జగన్మోహనరెడ్డి ఆలోచనే ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి ఆలోచన అని, మంగళగిరి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిదా ్దలన్నదే ఎమ్మెల్యే ఆర్కే ధ్యేయమని రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం నగర పర్యటనకు విచ్చేసిన ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే ఆర్కే మాముల వాడు కాదని.. సూపర్.. డూపర్ హిట్ అని, ఆయనకు డబ్బులు అవసరం లేదన్నారు. నియోజకవర్గ ప్రజలే ఆయనకు ఆయుధమని, వారే ఎమ్మెలే ్య ఆర్కేకు అండగా నిలుస్తారని చెప్పడంలో తనకు ఎటువంటి సందేహం లేదన్నారు. తన సోదరుడు, ఎమ్మెల్యే రామకృషా ్ణరెడ్డి ప్రజలకు అండగా నిలిచే మనిషి అన్నారు. నీతి, నిజాయితీ, ముక్కుసూటి తనంతో వైఎస్సార్‌సీపికి మా నాయకుడికి అండగా నిలిచిన వ్యక్తి ఆర్కే అన్నారు. 2014అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్కే పోటీ చేసినప్పుడు కొన్ని అనివార్య కారణాల వల్ల అండగా నిలబడలేకపోయామని, ఈ సారి ఎమ్మెల్యే ఆర్కే కు ఖచ్చితంగా తాను, తన కుటుంబం అండగా ఉంటుందన్నారు. ఇప్పటికే సిట్టింగ్ ఎమ్మెల్యే ఆర్కే ఎంతో కష్టపడి పని చేస్తున్నాడని, మంచిపేరు



తీసుకొను ్నాన్నడని చెప్పారు. రానున్న ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆర్కేనే మంగళగిరిలో ఖచ్చితంగా పోటీ చేస్తాడన్నారు. అయినా సీట్లు కేటాయింపు అనేది పార్టీ వ్యవస్థాగత నిర్ణయమన్నారు. పేదవారికి, కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉండాలనే ఆలోచన కమ్యూనిస్టు భావమని, అలాంటి భావన సీఎం జగన్మోహనరెడ్డికి ఎమ్మెల్యే ఆర్కేకు ఉన్నాయన్నారు. సీఎం విద్య, వైద్య రంగాలపై ఫోకస్ పెట్టారని గుర్తుచేశారు. పేదలకు కడుపు నించి సంక్షేమ కార్యక్రమాలు... కాళ్ళమీద నిలబడే సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. పేదల ఫిజికల్ ఎసర్ట్ ్స పై దృష్టి సారించారని, అందులో భాగంగా జగనన్న కాలనీలను నిర్మించారన్నారు. రానున్న 5-10ఏళ్ళల్లో జగనన్న కాలనీలు విప్లవాత్మకమైన ఆస్తులను క్రియేట్ చేయనున్నాయని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా పేదలకు 34లక్షల పట్టాలు మంజూరు చేయడంతోపాటు కొన్ని లక్షల ఇళ్ళు నిర్మిస్తే ప్రతిపక్షాలు ప్రభుత్వం రెండు మూడు లక్షల కోట్లు అప్పులు చేసిందని విమర్శించడం సరికాదన్నారు. రానున్న 5-10సంవత్సరాల కాలంలో జగనన్న కాలనీ ఆస్తులే రూ.25లక్షల కోట్ల నుంచి రూ.30లక్షల కోట్లకు చేరుకోనున్నాయని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రజలకు ఇంత పెద్ద మొత్తంలో ఆస్తులను కూడబెట్టే ప్రయత్నంతోపాటు పారదర్శక పరిపాలన చేస్తూ పేద, మధ్య, తరగతి ప్రజలకు అండగా నిలబడిన సీఎం జగన్మోహనరెడ్డి కి రానున్న ఎన్నికల్లో ప్రజలు కూడా అండగా నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# పొలంలోకి అడుగు పెట్టిన ప్రతిసారి రైతు ఆదాయం పొందాలి

## - కలెక్టర్ఎం.గౌతమి - రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలి - రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయితీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్



**అనంతపురం, ఏప్రిల్ 20 ప్రభాతవర్తా బ్యూరో:** రైతులు పొలంలోకి దిగిన ప్రతిసారీ ఆదాయం అందించే ఏటిఎం మోడల్‌ను రైతులందరూ అవలంభించేలా రోజులు రావాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆకాంక్షించారు. అతి తక్కువ పెట్టుబడితో, తక్కువ విస్తీర్ణంలో, కృత్రిమ రసాయనాలు అవసరం లేకుండానే వివిధ రకాల పంటలు ఏక కాలంలో పండిస్తూ సొమ్ము చేసుకునే విధానం రైతులకు లాభసాటిగా ఉండటంతోపాటు ఆరోగ్య కరమైన ఆహార పదార్థాలను వినియోగదారులకు అందించేందుకు దోహదపడుతున్నారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ బి.రాజశేఖర్, ఏటిఎం మోడల్ రూపకర్త, ఏపిసిఎన్ఎఫ్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయ్‌కుమార్‌లు కళ్యాణదుర్గం మండలం, మల్లాపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ప్రకృతి వ్యవసాయం ఆధారంగా రూపొందించిన ఏటిఎం మోడల్ ద్వారా రైతు ఎవరి దగ్గరా చేయి చాచాల్సిన అవసరం ఉండదని, నేలతల్లిని అడిగితే డబ్బులు చేతికి అందుతాయనా్నరు. విజయ్‌కుమార్ రూపొందించిన ఏటిఎం మోడల్ రైతే రాజు అన్న నినాదాన్ని నిజం చేస్తుందని జోష్యం చెప్పారు. పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ బి.రాజశేఖర్ మాట్లాడుతూ.. రానున్న రెండేళ్లలో మల్లాపురంగ్రామంలో రైతులంతా ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా మహిళా సంఘాలను స్తానికంగా చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేసే దిశగా ప్రభుత ్వం అడుగులు వేస్తోందన్నారు. ఏటిఎం మోడల్‌ను రైతుల్లోకి తీసుకెళ్లాలని స్వయం సేవా సంఘాల మహిళలకు ఏపిసిఎన్ఎఫ్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ నిశాంత్‌రెడ్డి, డిఆర్‌డిఏ పిడి నరసింహారెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్, డిపిఎం లక్ష్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ నోటి ఆరోగ్య అవగాహన సదస్సులు



వైద్యశిబిరం ముగింపులో పాల్గొన్న దంతవైద్యులు

**సంగారెడ్డి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త** ప్రపంచ నోటి ఆరోగ్య అవగాన నెల(మార్చి 20-ఏప్రిల్ 20) సందర్భంగా పిల్లల దంతవైద్యవిభాగం, సంగారెడ్డిలోని ఎంఎన్ఆర్ డెంటల్ కళాశాల ఆధ్వర్యంలో పలు పాఠశాలల్లో అవగాహన సదస్సు నిర్వహించఆరు. మార్చి 20న సెయింట్ ఆంథోని స్కూల్లో ప్రారంభించి ఏప్రిల్ 20న ఎంఎన్ఆర్ పాఠశాలలోవేడుకలను ముగించారు. ఈవేడుకల్లో భాగంగా సంగారెడ్డి, హైదరాబాద్, మెదక్ జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులకు నోటి ఆరోగ్యం మరియు దంతాలపై ఉన్న అపోహలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు దంతపరీక్షలు, డెంటల్ క్విజ్, డ్రాయింగ్‌పోటీలు, నోటి పరిశుభ్రతపై ఆరోగ్య చర్చలు నిర్వహించారు. గెలిచిన వారికి బహు మతులును అందించారు. కరోనా వంటివ్యాధుల బారిన పడకుండా మనం చేతులు ఎలా శుభ్రపరచుకోవాలి, మాస్కులు ఎలా ధరించాలన్న అంశాలను విద్యార్థులచేత వివరించారు. కార్యక్రమంలో 4826మంది పిల్లలకు దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా బ్రష్‌లు, పేస్టులను పంపిణీచేశారు. కార్యక్రమంలో దంత వైద్యులు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ నసీమూన్, డాక్టర్ స్రవంతి, డాక్టర్ స్నేహిక మరియు పిజి విద్యార్థులు పాల్గొన్నారు.

# బెయిల్‌పై ఉన్న జగన్ ప్రజలకు ఏ విధంగా భవిష్యత్తు అవుతారు

## - బిజెపి, వైఎస్సార్సీ ఓటమే లక్ష్యంగా కూటమి - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**తిరుపతి ప్రెస్‌క్లబ్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** బెయిల్ రద్దయితే ఏ జైలుకెళతారో ఆయనకే తెలియనప్పుడు.. ఏవిధంగా రాష్ట్ర ప్రజలకు ఆయన భవిష్యత్తు అవుతారని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రశ్నించారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ అరాచక పాలనతో రాష్ట్ర ప్రజలందరూ విసిగి పోయారని, తమపై వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి ఈ విధంగా ప్రజలకు నచ్చకపోయినా వారి ఇంటి గోడలకు 'మా భవిష్యత్తు నువ్వే జగన్' /'మా నమ్మకం నువ్వే జగన్' అన్న స్టిక్కర్లను అతికించడం సిగ్గుచేటన్నారు. జగన్ జైలుకెళితే తమ భవిష్యత్తు ఏంటనేది ఆ స్టిక్కర్లు అంటిస్తున్న ఎమ్మెల్యేలు తెలుసుకోవాలని హితవు పలికారు. రాష్ట్రంలో వ్యవసాయం, పరిశ్రమలు, ఐటి, ఇరిగేషన్ వంటి రంగాలలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని, కనీసం ఈ నాలుగేళ్లలో కొత్తగా ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాకపోవడం జగన్ అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏ అభివృద్ధి చేసిందన్న విషయంపై బహిరంగ చర్చకు జగన్ రావాలని సవాల్ విసిరారు. దేశంలో ఉద్యోగాలు రాని పట్టభద్రులు 17 శాతముంటే.. మన రాష్ట్రంలో 35 శాతమున్నారని తెలిపారు. తాము ఇస్తున్న సంక్షేమ పథకాలు తీసుకున్న 80 శాతం మంది ప్రజలు తమ వైపే ఉన్నారని చంకలు గుద్దుకునే జగన్‌రెడ్డి, ప్రతిపక్షాలు ఏకమవుతున్నాయని పదే పదే చెప్పడం చూస్తుంటే ఆయనకు ఓటమి




భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వైసిపి, కేంద్రంలో బిజెపిని ఓడించడమే లక్ష్యంగా విపక్షాలన్నీ కలిసి పనిచేస్తాయని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో దొంగే.. దొంగ అన్నట్లుంది జగన్‌రెడ్డి పాలన చూస్తుంటే అని మండిపడ్డారు. వివేకా హత్య కేసు, కోడికత్తి కేసులను పక్కదారి పట్టించడానికే పరిపాలనంతా సెప్టెంబర్ నుండి విశాఖకు వెళుతున్నట్లు జగన్ ప్రకటించారని దుయ్యబట్టారు. కోర్టులన్నా, చట్టాలన్నా ఏమాత్రం లెక్కలేని తనంతో సిఎం జగన్ వ్యవహరిస్తున్నారని, ఇది మంచి విధానం కాదన్నారు. విశాఖలో 40 వేల కోట్ల భూముల కుంభకోణంకు వైసిపి నాయకులు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి ముఖ్యమంత్రిని దేశంలో ఎక్కడా చూడలేదన్నారు.

# ముస్లింలకు అండగా నిలిచింది వైఎస్సార్సీనే

## శ్రీకాళహస్తి శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి ముస్లిం మహిళలకు ఇఫ్తార్ విందు

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త** రాష్ట్రంలో మైనారిటి ముస్లింలకు అండగా నిలిచింది, నిలిచేది వైకాపా ప్రభుత్వమేఅని శ్రీకాళహస్తి శాసనసభ్యుడుబియ్యపు మధుసూధనరెడ్డి ఆయన తనయ బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి మైనారిటి అభివృద్ధి ఒక్క శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఎంతో చొరవ తీసుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ బియ్యపుమదుసూధనరెడ్డి మాట్లాడుతూ మైనారిటీ ముస్లింలకు నాడు డాక్టర్‌వైయస్‌రాజశేఖర్‌రెడ్డి విద్యా, ఉపాధి రంగాల్లో 4శాతం రిజర్వేషన్ కల్పించి ఉన్నత విద్యకుఅవకాశం కల్పించారన్నారు. అలాగే ఉపాధి రంగంలో రిజర్వేషన్ కల్పించి ఉద్యోగవకాశాలు కల్పించారన్నారు. కాగా శ్రీకాళహస్తిలో శాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డి తోపుడు బండ్లుఅందించి వందలాదిమందికి వ్యాపారాభివృద్ధికి అవకాశంకల్పించారన్నారు. కరోనాకాలంలో మైనారిటి ముస్లింలను ఆదుకొని ఎన్నో సహాయాలు అందించామన్నారు. ప్రతి ఏడాది రంజాన్ మాసంలో మైనారిటి ముస్లిం మహిళలకు 'ఇఫ్తార్' విందు అందించటం మైనారిటీలతో సన్నిహిత్యానికి నిదర్శనం అన్నారు. కాగా శ్రీకాళహస్తి పరిధిలో నిరుపేదలైన ముస్లిం యువతులు నిరుపేదల వివాహాలకు మేనమామ సాంగ్యంగా పెళ్ళి కుమార్తెకు అందించే మంచం, బెడ్, బీరువా అత్యవసర వస్తువులు అందిస్తున్నామన్నారు.



అంతేకాక మైనారిటి ముస్లింలు ఏది కోరినా లేదనకుండావరాలు అందిస్తున్నామన్నారు. ఈకార్యక్రమాల్లో బియ్యపు పవిత్రారెడ్డి ప్రతి మహిళను పలకరిస్తూ 'ఈద్‌ముబారక్' చెబుతూ రాబోవు రంజాన్ ముస్లిం అందరికి మంచి ఫలితాలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఇక్కడ ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమాల్లో పట్టణం మరియు మండలంలోని నాయకులు పాల్గొన్నారు.



# పోలవరం ప్రాజెక్టు నేవిగేషన్ పనులను పరిశీలించిన కేంద్ర జలశక్తి బృందం

**పోలవరం ప్రభాతవార్త 20** పోలవరం ప్రాజెక్టులో గురువారం జలశక్తి శాఖ బృందం అండర్ సెక్రటరీ సతీష్ కుమార్ ,సీడబ్యూసి అధికారులు ఎడమ కాల్వ నేషనల్ పనులను పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టు లో జల రవాణా కు వీలుగా నిర్మాణం 12 మీటర్ల ఎత్తు, వెడల్పు ఉన్న టన్నల్ నేవిగేషకు సధ్యపడుతుందా అనే విషయం చూశారు. ఈ విషయంపై ప్రాజెక్టు సిఈవో సుధకార్ బాబు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పనులు 2005 లో నిబంధనలకు అనుగుణంగా నేవిగేషన్ పనులు 65, 66, 67 ప్యాకేజీ లగా పనులు చేపట్టామన్నారు. 2014లో జాతీయ ప్రాజెక్టు గా చేయడం జరిగిందన్నారు. 2016 నుండి 2019 వరుకు ఇక్కడ పనులు చేశామన్నారు. 2021 తరువాత నేవిగేషన్ వెడల్పు పనులు మొదలు పెడతామని రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్రాని లెటర్ రాశామని అన్నారు.



# గంజాయివిక్రయిస్తున్న ముఠా అరెస్టు

**నెల్లూరుక్రైమ్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీ రాములు నెల్లూరుజిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గంజాయిని విక్రయిస్తున్న, అంతర్‌రాష్ట్ర ముఠాను అరెస్టు చేశారు. ఈ సందర్బంగా గురువారం నెల్లూరులోని ఉమేష్‌చంద్ర సమావేశమందిరంలో విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్బంగా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి మాట్లాడుతూ తమిళనాడులోని చెన్నై ప్రాంతానికి చెందిన కొంతమంది పాత నేరస్తులు ముఠాగా ఏర్పడి గంజాయిని కావలి ప్రాంతానికి చెందిన వారికి అమ్ముతున్నారన్న సమాచారంతో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడం జరిగిందన్నారు. వారి వద్దనుండి 52కిలోల గంజాయి, ఒక షిఫ్ట డిజైర్ కారు, పది మొబైల్‌ఫోన్లు, 11మంది ముద్దాయిలను ఆరెస్టుచేసినట్టు తెలిపారు. వారివద్ద స్వాదీనం చేసుకున్న సొమ్ము విలువ షుమారు15లక్షల వరకు వుంటుందని తెలిపారు.

# పల్నాట ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుక


**చిలకలూరిపేట, ఏప్రిల్20, ప్రభాతవార్త:** టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు మాజీమంత్రి ప్రత్తిపాటి ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో గురువారం వైభవంగా నిర్వహించారు. ఐటిడిపి ఆధ్వర్యంలో ఎర్పాటుచేసిన భారీ కేక్‌ను ప్రత్తిపాటి కట్‌చేసి పార్టీ శ్రేణులకు తినిపించారు. అనంతరం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహనికి పూలమాలవేసి నివాళులు అరి ్పంచారు. ప్రత్తిపాటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల శ్రేయసు ్సకై నిరంతరం తపించే నిత్య కృషీవలుడు నారా చంద్రబాబు నాయుడు అని ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నానని తెలిపారు. ఈ రాష్ట్ర పురోభివృద్ధికోసం మరలా ఈ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా నడిపించేందుకు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకొని నిండు నూరేళ్ల వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నానని ప్రత్తిపాటి వివరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ పాలన చూసిన తరువాత చంద్రబాబు నాయుడు పాలన కావాలని ఇప్పటివరకు సైకిల్‌కు ఓటు వేయని వారుకూడా కోరుకుంటున్నారని ప్రత్తిపాటి అన్నారు. అదికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అయినా ఒక్క ఇటుక బిళ్ల కూడా పెట్టి కట్టడం చేతకాని ముఖ్యమంత్రి మూడు రాజధానులు కడతానంటే ప్రజలు నమ్ముతారని ప్రశ్నించారు. పరిపాలనా రాజధాని విశాఖపట్నం మారుస్తానని చెప్పినా అక్కడి ప్రజలు జగన్‌మాటలు నమ్మటంలేదన్నారు. అందుకే మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో ఆ ప్రాంతంలో టిడిపి అభ్యర్ధి చిరంజీవిని భారీ మెజారిటీతో గెలిపించడమే అందుకు నిదర్శనం అన్నారు. అయినా ఆగస్టునాటికి విశాఖపట్నాన్ని పరిపాలనా రాజధానిగా మారుస్తానంటూ జగన్ ప్రకటించి అక్కడి ప్రజలను మోసం చేస్తున్నారని ప్రత్తిపాటి విమర్శించారు. పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ముఖ్య నాయకులు, మూడు మండలాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, టిడిపి కౌన్సిలర్లు, మహిళా నాయకులు, అనుభంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.



చిలకలూరిపేట టిడిపి కార్యాలయంలో చంద్రబాబు పుట్టినరోజు సందర్బంగా కేక్ కట్‌చేస్తున్న మాజీమంత్రి ప్రత్తిపాటి

# చెత్తకుప్పల మధ్యలో మహానుభావుల విగ్రహాలు కొన్ని సంవత్సరాలుగా ఇదే వ్యవహారం!

**నందలూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త** నందలూరు మండలంలో అరవపల్లె - బస్టాండ్ మధ్య ఏర్పాటు చేసిన డివైడర్లపై దేశ నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని దాతల నుండి స్వచ్ఛంద సంస్థ కొన్ని విగ్రహాలను కొనుగోలు చేసింది. అక్కడవరకు భాగానే ఉంది. రోడ్డు పని పూర్తయ్యింది. డివైడర్లు ఏర్పాటు చేయడం జరిగింది కాని వాటిమీద విగ్రహాల ఏర్పాటు మాత్రం జరగలేకపోయింది. దీనికి ఎన్నో ఆటంకాలు, మతవాదులు ఏ విగ్రహం ముందు పెట్టాలా అనేదానిపైన కొన్ని సమస్యలు అయితే రాజకీయంగా పేరు సంపాధించాలని కొందరు వ్యక్తుల మధ్య తెచ్చిన విగ్రహాలు మరుగున పడిపోయాయి. నేటికి కొన్ని సంవత్సరాలు గడుస్తున్నా వాటికి చలనం లేక చెత్తబుట్టల మధ్య ఉండిపోయాయి. విగ్రహాలు తెచ్చిన సంస్థ ఏర్పాటు చేసే బాధ్యత మాదేనని చాటింపు వేసుకోవడం తప్ప వాటిని ఏర్పాటు చేసే పనిలో మాత్రం విజయం సాధించలేకపోయిందని ప్రజలు అంటున్నారు. డివైడర్లపైన విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు దాతలు సహకారం అందించినప్పటికి విగ్రహాల కొనుగోలు వరకు ఉన్న శ్రద్ధ వాటిని ఏర్పాటు చేసేందుకు లేకపోవడం ఏమిటో అని అర్థం కాని పరిస్థితి... విగ్రహాల కొనుగోలుకు ఏర్పాటైన కమిటి ఏర్పాటు విషయం తునాదునికలై ఎవరిపాటుకు వారు వెళ్లిపోవడంతో తెచ్చిన విగ్రహాలు మరుగునపడిపోయి అదోగతి స్థితిలో ఉన్నాయి. దీనిపైన కొంతమంది వ్యక్తులు ఏర్పాటు చేయాలని ఉద్దేశ్యంతో ముందుకు వచ్చినప్పటికి దానిని అడ్డుకునేందుకు చాలామంది సిద్ధమయ్యారు. అందులో దాగి ఉన్న ఆంతర్యమేమిటో ఎవరికి అర్థం కావడంలేదు. మండలం అభివృద్ధి విషయంలో ఆమడ దూరంలో ఉన్నప్పటికి కనీసం విగ్రహాలు ఏర్పాటు చేసి అయినా గ్రామానికి కొత్తవెలుగు తీసుకురావాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. రాజకీయాలపై ఉండే శ్రద్ధ మండల అభివృద్ధిపై ఉంటే చాలా బాగుంటుందని విమర్శిస్తున్నారు. అధికారపార్టీ నాయకులు వారి సొంత మైలేజ్ ఓట్ల కోసం చేసే ప్రయత్నాల్లో ఈ విగ్రహాలను మరుగునపడేశారని వాదన లేకపోలేదు. వారికి నచ్చితే ఏ పనైనా నిముషాల్లో చేస్తారని, అదే నచ్చకపోతే చిన్న పనిని కూడా కొన్ని సంవత్సరాలు మరుగునపడేలా చేస్తారని ప్రజలు విమర్శిస్తున్నారు. గత 10 సంవత్సరాలుగా మండలంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని, కనీసం చెత్తకుప్పలో పడిఉన్న విగ్రహాలు వెలికితీసి వారికి గౌరవం దక్కేలా చూడాల్సిన బాధ్యత నాయకులపై ఉందన్నారు.



# దరఖాస్తులు కోరుతున్న అంధుల, బధిరుల ఆశ్రమ పాఠశాలలు

## వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంచాలకులు బి.రవిప్రకాష్‌రెడ్డి

**సచివాలయం. ఏప్రిల్ 20. ప్రభాతవార్త.** ప్రభుత్వ అంధుల మరియు బధిరుల ఆశ్రమ పాఠశాలల మరియు ప్రభుత్వ బధిరుల జూనియర్ కళాశాలల యందు ప్రవేశం కొరకు 2023-24 విద్యా సంవత్సరమునకు అర్హత గల అంధ మరియు బధిరుల బాల బాలికల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంచాలకులు బి.రవిప్రకాష్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో మూడు అంధులు, మూడు బధిరుల ఆశ్రమ పాఠశాలలు, ఒక ప్రభుత్వ బధిరుల జూనియర్ కళాశాలలో 497 సీట్లు అందుబాటులోకి తెచా ్చమన్నారు. 1 నుండి 12 తరగతుల కొరకు ఆయా పాఠశాలల్లో దరఖాస్తులు స్వీకరించబడతాయన్నారు. బాలబాలికలు విద్యా సంవత్సరాని ్న సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు పాఠశాలలో చదవడానికి 5 సంవత్సరాలు వయస్సు పైబడి ఉండి ఆధార్ కార్డు, సదరం ధ్రువీకరణ పత్రంతో పాటు 3 పాస్ పోర్టు సైజు ఫోటోలు జతచేసి తమ వ్యక్తిగత దరఖాస్తులను ఆయా పాఠశాలలకు పంపవలసి ఉంటుందనా ్నరు. విద్యార్థినీ, విద్యార్థులకు విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా ఎన్నో విలువైన సేవలను ఉచితంగా అందించడం జరుగుతున్నదని, వాటని అర్హత గల విద్యార్థులందరు తప్పక వినియోగించుకోవాలని సంచాలకులు కోరారు. ఈ పాఠశాలలో ఉచిత విద్యతో పాటు పాఠ్య పుస్తకాలు, నోట్ రైటింగ్ బుక్స్, స్కూల్ డ్రెస్, ఉచిత భోజనం, వైద్యం, వసతి, కంపూ ్యటర్ ట్రైనింగ్ వంటి అంశాలతో ఉన ్నత విద్యా ప్రమాణాలతో విద్యను అందించి, అంద, బధిరుల విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడానికి విద ్యను అందిం చడం జరుగుతుందన్నారు. విజయనగరం అంధుల ఆశ్రమ పాఠశాలలో 1 నుండి 8వ తరగతి వరకూ 41 ఖాళీలు ఉండగా, వివరాల కొరకు సెల్ నెంబర్లు - 9494914959, 8317548039 విశాఖపట్నం అంధుల ఆశ్రమ పాఠశాలలో 1 నుండి 10వ తరగతి వరకూ 46 ఖాళీలు ఉండగా, వివరాల కొరకు సెల్ నెంబర్లు - 9494914959, 9014456753 హిందూపురం అంధుల ఆశ్రమ పాఠశాలలో 1 నుండి 10వ తరగతి వరకూ 93 ఖాళీలు ఉండగా, వివరాల కొరకు సెల్ నెంబర్లు - 7702227917, 7780524716 విజయనగరం బధిరుల ఆశ్రమ పాఠశాలలో 1 నుండి 8వ తరగతి వరకూ 15 ఖాళీలు ఉండగా, వివరాల కొరకు సెల్ నెంబర్లు - 9440437628, 9000013640 బాపట్ల బధిరుల ఆశ్రమ పాఠశాలలో 1 నుండి 10వ తరగతి వరకూ 150 ఖాళీలు ఉండగా, వివరాల కొరకు సెల్ నెంబర్లు - 9491795728, 9949004094 ఒంగోలు బధిరుల ఆశ్రమ పాఠశాలలో 1 నుండి 10వ తరగతి వరకూ 127 ఖాళీలు ఉండగా, వివరాల కొరకు సెల్ నెంబర్లు - 9441943071, 9985837919 బాపట్ల బధిరుల ఆశ్రమ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరలో బాలురు, బాలికలకు 25 ఖాళీలు ఉండగా, వివరాల కొరకు సెల్ నెంబర్లు - 9491795728, 9949004094 అర్హత గల విద్యార్థులందరు నిర్దేశించిన విధంగా దరఖాస్తులు చేసుకోవాలని విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంచాలకులు బి.రవిప్రకాష్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# లండన్‌లో హైదరాబాద్ యువతి మృతి

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** ఫస్ట్ టర్మ్ అయిపోయింది.. సెలవు తీసుకుని ఇంటి కొస్తానని చెప్పిన ఆ యువతి జీవితానికే శాశ్వతంగా సెలవు తీసుకుంది. నగరానికి చెందిన సాయితేజస్వీ కొమ్మారెడ్డి (24) లండన్‌లో దుర్మరణం చెందారు. ఒక్కగానొక్క బిడ్డ మృతి చెందడం, మృతదేహం రావడానికి సమయం పడుతుండటంతో నగరంలోని ఆమె కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది. యాదాద్రి జిల్లా మోటకొండూరుకు చెందిన కొమ్మారెడ్డి శశిధర్‌రెడ్డి, జ్యోతి దంపతులు ఐఎస్‌సదన్ డివిజన్ లక్ష్మీనగర్‌లో ఉంటున్నారు. వీరి కుమార్తె తేజస్వీ సైదాబాద్‌లో ఇంజనీరింగ్ (సిఎస్ఇ) పూర్తి చేశారు. లండన్‌లోని క్రాన్‌ఫీల్డ్ యూనివర్సిటీలో మాస్టర్స్ చేయడానికి గతేడాది సెప్టెంబర్‌లో వెళ్లారు. ఈనెల 11న తన స్నేహితులతో కలిసి అక్కడి బ్రైటన్ బీచ్‌లో విహారయాత్రకు వెళ్లి సముద్రంలో కొట్టుకుపోయారు. వెంట ఉన్న సహ విద్యార్థులు ఎమర్జెన్సీ రెస్పాన్స్‌కు సమాచారం ఇచ్చారు. అక్కడి బలగాలు గాలించి తేజస్వీని గుర్తించి ససెక్‌కౌంటీ హాస్పిటల్‌కు తరలించారు. ఆమె అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆమె మృతదేహాన్ని హైదరాబాద్‌కు తరలించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ విషయంపై మంత్రి కెటిఆర్‌కు ట్వీట్ చేసిన తేజస్వి బంధువులు మృతదేహం ఇక్కడకు తరలించడానికి సహకరించాలని కోరారు. బుధవారం మృతురాలి ఇంటికి వెళ్లిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడించారు. మృతదేహం శుక్రవారం నాటికి నగరానికి చేరుకుం టుందని ఆమె కుటుంబీకులకు సమాచారం అందింది. "చనిపోవడానికి ముందురోజు తేజస్వి తల్లిదండ్రులతో విడియో కాల్‌లో మాట్లాడింది.




అవార్డు అందుకుంటున్న సవేరా ఆసుపత్రి ప్రతినిధులు

# అత్యుత్తమ సేవలను అందించడమే కిమ్స్ సవేరా సంకల్పం : మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్‌రెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త బ్యూరో** రోగులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడమే లక్ష్యమని అనంతపురం కిమ్స్ సవేరా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్‌రెడ్డి పేర్కొన్నారు.

అనంతపురం కిమ్స్ సవేరా ఆసుపత్రికి ప్రతిష్టాత్మకమైన సౌత్‌జోన్ బి.కన్సార్టియం ఆఫ్ అక్రిడేషన్ హెల్త్‌కేర్ ఆర్గనైజేషన్స్ (కాహో) అవార్డు దక్కింది. కాహో 7వ అంతర్జాతీయ సదస్సును హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కిమ్స్ సవేరా ఆసుపత్రి సేవలలో నాణ్యతకు పెద్ద పీట వేస్తున్నందుకు అవార్డును డైరెక్టర్ కిషోర్‌రెడ్డి అందుకున్నారు. ఫిజికల్ ఆడిట్ కోడ్‌లలో కనీసం 80 శాతం సాధించిన ఆసుపత్రులకు ఎస్ సర్టిఫికెట్లను అందిస్తారు. అయితే కిమ్స్ సవేరా 98 శాతం స్కోర్‌ను సాధించి అన్ని విభాగాల్లో అగ్రస్థానంలో నిలిచింది. తద్వారా అవార్డును సాధించి భారతదేశంలోనే ఈ అవార్డు పొందిన ఐదు ఆసుపత్రుల్లో ఒకటిగా నిలిచింది. ఈ సందర్భంగా కిమ్స్ సవేరా ఆసుపత్రి ఎండి కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ.. రోగులకు సురక్షితమైన, ఉత్తమమైన నాణ్యమైన సేవలను అందించడమే లక్ష్యంగా కిమ్స్ సవేరా పని చేస్తోందన్నారు. నోసోకో మియల్ ఇన్‌ఫెక్షన్లు నివారించడం, సురక్షితమైన చికిత్స అందించడం అతి పెద్ద సవాలుగా మారిందన్నారు. ఆసుపత్రిలో ఇన్‌ఫెక్షన్ రేటును తగ్గించడంలో సిఎస్ఎస్‌డి పోషించే కీలక పాత్రను మరీ ఎక్కువగా చెప్పలేమని అయినా ఇది పొంద వలసినంత గుర్తింపును పొందదన్నారు.

క్వాలిటీ పేషంట్ సేఫ్టీ విభాగాదిపతి డా.రవిశంకర్ మాట్లాడుతూ.. సిఎస్ఎస్‌డి విభాగం పరిధి గతంలో ఆటోక్లేవ్ యూనిట్ నుంచి బాగా విస్తరించిందనని సెరైల్ పరికరాలను సరఫరా చేయడంలో అంకిత భావంతో కూడిన పనితీరు ఉండేలా ఈ విభాగం జాగ్రత్త వహిస్తుందని తద్వారా ఆసుపత్రిలో ఇన్ఫెక్షన్లు వ్యాపించకుండా చూడడంలో కీలక పా త్ర పోషిస్తోందని పేర్కొన్నారు.

# పవర్‌స్టార్ సూపర్ స్టైలిష్ పిక్



పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ కెరీర్‌లో మునుపెన్నడూ లేని విధంగా వరుస ఇనిమాలు చేస్తూ బిజీగాఉన్నారు. ఆయన హీరోగా యంగ్ టాలెంటెడ్ దర్శకుడు సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఓజీ చిత్రం వీటిలో ప్రత్యేకంగా చెప్పుకోవాలి.. పవన్‌కల్యాణ్ వీరాభిమానిసుజిత్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఆటోమేటిక్‌గా అంచనాలు పెరిగాయి.. ఈచిత్రానికి సంబంధించి షూటింగ్ ముంబైలో శరవేగంగా జరగుతోంది.. పవన్‌కల్యాణ్ సూపర్ స్టైలిష్‌గా సెట్స్‌లోఉన్నటువంటి పిక్ ఒకటి మేకర్స్ తాజాగా విడుదల చేశారు.. తన స్వాగ్, డైనమిక్ ఎనర్జీని తీసుకొస్తున్న ఫొటో అంటూచెప్పుకొచ్చారు మేకర్స్.. ఓజీసెట్స్ నుంచి రిలీజైన ఈ ఫొటో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. రిలీజైన కొద్ది సేపటికే వైరల్‌గా మారుతోంది.. సినిమాసెట్స్ మీదకు వెళ్లినప్పటినుంచి మేకర్స్ సరికొత్త అప్‌డేట్స్‌ను ఇస్తూనే ఉన్నారు.. ఈ వరుస అప్‌డేట్స్‌తో ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో పవన్‌కల్యాణ్ సరసన ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది. డివివి ఎంటర్‌టైన్ మెంట్స్ పతాకంపై డివివి దానయ్య నిర్మిస్తు న్నారు. సంగీత సంచలనం థమన్ సంగీతం అందిస్తున్నారు.

# 'సైంధవ్' నుంచి ఆసక్తికరమైన అప్‌డేట్




స్టార్ హీరో విక్టరీ వెంకటేష్ తాజాగా విడుదలకాబోతున్న సల్మాన్‌ఖాన్ మూవీ కిసీ కా భాయ్ కిసీ కి జాన్..లో కన్పించబోతునానరు. ఆ తర్వాత నటుడు హిట్ ప్రాంచైజీ ఫేమ్ శైలేష్‌కొలను దర్శకత్వం లోసైంధవ్ అనే యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటించను న్నారు.. సైంధవ్ చిత్రంలో శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్‌గా ఎంపికైందనే విషయంతెలిసిందే.. ఇపుడు ఈచిత్రానికి సంబంధించి మరో కీలక అప్‌డేట్‌ను శుక్రవారం ప్రకటించనున్నట్టు మేకర్స్ తెలిపారు. రేణు అనే కీలకపాత్ర పోస్టర్‌ను శుక్రవారం యూనిట్ విడుదల చేయనుంది.. సైంధవ్ మిషన్‌లో రేణు కీలక పాత్ర పోషిస్తుందని అంటున్నారు. ఈ రేణు పాత్రలో ఏ నటి నటిస్తోం ది..అనేది శుక్రవారం తెలియ నుంది.. ప్రస్తుతం ఈచిత్రం రెండు షెడ్యూల్ జరుపుకుం టోంది.. నిహారిక ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి సైంధవ్‌ను నిర్మిస్తు న్నారు.. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం ఈడిసెంబర్22న విడుదల కానుంది.




# 'బుట్టబొమ్మ' ముచ్చట్లు



స్టార్ హీరోయిన్ పూజాహెగ్డే.. తెలుగులో ఆమె కెరీర్ ఓ రేంజ్‌లోసాగుతోంది..అల్లు అర్జున్‌తోస్టార్ట్ చేసి టాలీవుడ్ స్టార్ హీరోలందిరకీతోనటించింది. ప్రస్తుతం సూపర్‌స్టార్ మహేష్‌బాబుతో కలిసి ఓచిత్రంచేస్తోంది.. మహేష్ ఒక అద్భుతమైన నటుడిని చెబుతుంది.. మహేష్28లోసినిమాలో లుక్స్ చాలా కొత్తగా ఉంటాయని పేర్కొంది... ఇక ఎన్టీఆర్ గురించి ఆమె ఇంట్రెస్టింట్ కామెంట్ చేసింది.. ఎన్టీఆర్‌కు తెలుగు బాగా వస్తుందని, బాగా మాట్లాడుతారని, ఎంత పెద్ద డైలాగ్ అయినా సరే ఇలా చూసి అలాచెప్పేస్తారని చెప్పింది.. ఎన్టీఆర్‌తో సెట్‌లోఉంటే హుషారుగా ఉంటుందని పేర్కొంది.. ఇక బనీతోసినిమా చేయటం చాలా సరదాగాఉంటుందని పేర్కొంది..

# ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్‌గా.... టూ సోల్స్..



కథలో కొత్తదనం ఉండాలే కానీ ఆసినిమా విజయాన్ని ఎవ్వరూ ఆపలేరు.. ఎలాంటి భారీ కాస్టింగ్ లేకుండానే కథనాన్ని ప్రేక్షకుడికి అర్థమయ్యేలామలిచి ఎంతో మంది కొత్త దర్శకులు సక్సెస్ అయ్యారు. అదేబాటలో ఇపుడు యువ దర్శకుడు శ్రావణ్ ఓ సరికొత్త ఫీల్‌గుడ్ లవ్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. టు సోల్స్.అనే డిఫరెంట్ టైటిల్‌తో తన దర్శకత్వంలో రూపొం దిన కొత్త సినిమాను విడుదలచేయబో తున్నారు.. పరమకృష్ణ పిక్చర్స్ అండ్ క్రియేషన్స్ బ్యానర్‌పై విజయలక్ష్మి వేలూరి నిర్మించిన ఈసినిమా పోస్ట్‌ప్రొడక్షన్‌పనులు పూర్తి చేసుకుంది.. రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఏప్రిల్ 21న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. ఈమేరకు ప్రమోషన్స్ లో భాగంగా ఇప్పటికే విడుదల చేసిన టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. వెండి తెరపై ఓ డిఫరెంట్ లవ్‌స్టోరీని చూడొచ్చని మేకర్స్ అంటున్నారు. త్రినాథ్ వర్మ, భావన సాగిహీరోహీరోయిన్లుగా నటించారు.. రవితేజ మహదాన్యం, మౌమిక రెడ్డి తదితరులు ఇతర పాత్రల్లో నటించారు.. మనకు ఎదరయ్యే ఏ పరిచయం కూడ యాధృచ్ఛికం కాదు అనే కథా నేపథ్యంలోగతంలో ఎన్నడూ చూడని ఆసక్తికర ఎలిమెంట్స్ జోడించి ఈ సినిమాను రూపొందించారని టీజర్, ట్రైలర్ స్పష్టం చేశాయి.. రెండు ఆత్మల మధ్య జరిగే ప్రయాణాన్ని సగటు ప్రేక్షకుడికి ఇంట్రెస్టింగ్ అన్పించేలా తెరకెక్కించారని తెలుస్తోంది..

# 'సామజవరగమన' ఫస్ట్ సింగిల్

శ్రీ విష్ణుహీరోగా రామ్ అబ్బరాజు దర్శకత్వంలోరూపందుతున్న ఫ్యామలీ ఎంటర్ టైనర్ సామజవరగమన... అనిల్‌సుంకర సమర్పిస్తున్న ఈచిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్‌తో కలిసి హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో శ్రీ విష్ణుకు జోడీగా రెబా మోనికా జాన్ నటిస్తోంది.. ఇప్పటికే విడుదల ైన సినిమా ఫస్ట్ గ్లింప్స్‌కు మం చి స్పందన వచ్చిది. సినిమా అవుట్ అండ అవుట్ ఫ్యామిలీ ఎంటర్ టైనరగా ఉండ బోతోందని భరోసా ఇచ్చింది.. తాజాగా ఈచిత్రం ఫస్ట్ సింగిల్ వాట్‌టు డూ.. పాటను విడుదల చేశారు..



గోపీసుందర్ సంగీతం అందించారు.. శ్రీమణి అందించిన సాహిత్యం ఆకట్టుకుంది.. జస్సీ గిఫ్ట్ ఈ పాటను ఆలపించారు.. ఈ పాటలో శ్రీవిష్ణు చేసిన మాస్ మూమెంట్స్ అలరించాయి.. దర్శకుడు అబ్బరాజుస్వయంగా ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే అందించారు.. మే 18న ఈచిత్రం వేసవి కానుకగా రాబోతోంది.

# 'ఉగ్రం' ట్రైలర్‌పై క్లారిటీ

టాలీవుడు టాలెంటెడ్ నటుడు అల్లరి నరేష్ హీరోగా చేస్తున్న తాజా చిత్రం ఉగ్రం.. మిర్నా హీరోయిన్‌గా నటిస్తోంది.. దర్శకుడు విజయ్ కనకమేడల తెరకెక్కిస్తున్నారు. సాలిడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. అల్‌రెడీ అల్లరి నరేష్, విజయ్ కాంబోలో వచ్చిన నాంది మంచి హిట్ కావటంతో ఈసినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. పైగా టీజర్, పటలు కూడ ప్రామిసింగ్‌గా ఉండేసరికి ఇపుడు ట్రైలర్‌పై ఆసక్తి నెలకొంది.. ట్రైలర్ విడుదల తేదీపై మేకర్స్ ఇంట్రెస్టింగ్ వీడియోను విడుదల చేశారు. అల్లరి నరేష్ కెరీర్‌లో ఐకానిక్‌రోల్స్‌లో ఒకటైన





గాలిశ్రీను ఉగ్రంలోపోలీసు అయిన నరేష్ పాత్రను పరిచయం అయ్యి మాట్లాడితే ఎలా ఉంటుందో అన్నట్టుగా డిజైన్ చేసిన క్లిప్ వింటేజ్ అల్లరి నరేష్ కామెడీని చూపించింది..దీంతో ఈసినిమా ట్రైలర్‌ని ఈ ఏప్రిల్21న సాయంత్రం విడుదల చేస్తున్నట్టు కన్ఫర్మ్ చేశారు..

# అల్లు అర్జున్ పుష్ప పార్ట్3 ఫిక్స్?




ఐకాన్‌స్టార్ అలు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శక త్వంలోప్రస్తుతం తెరకెక్కు తున్న పాన్‌ఇండియన్ మాస్ యాక్షన మూవీ పుష్ప 2 (ది రూల్).. ఇటీవల రిలీజ్ అయిన పుష్ప2 ఫస్ట్ లుక్ పోస్టర్, గ్లింప్స్ అందరినీ ఆకట్టుకుంది.. మూవీపై మంచి అంచనాలు పెంచేసింది.. మైత్రీ మూవీ మేకర్స్ భారీస్థాయిలో నిర్మిస్తున్న ఈ మూవీలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తుండగా, దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈమూవీ వచ్చే ఏడాది రిలీజ్ అయ్యే అవకాశం కన్పిస్తోంది... అయితే విషయం ఏంటంటే.. తాజాగా టాలీవుడ్ బజ్ ప్రకారం ఈ మూవీకి సీక్వెల్‌గా పుష్ప3 కూడ పక్కాగా రానున న్నట్టు తెలుస్తోంది. ఇటీవల ఈ విషయంపై ఇండస్ట్రీ వర్గాలతోపాటు మీడియామాధ్యమాల్లో కూడ టాక్ వచ్చినప్పటికీ లేటెస్ట్ న్యూస్ ప్రకారం పుష్ప 3 కూడ మేకర్స్ లాక్ చేసినట్టు తెలిసింది. సుకుమార్ మూడవ పార్ట్‌ను మరింత అద్భుతంగా సిద్ధం చేయనున్నట్టు చెబుతున్నారు. దీనిపై అధికారిక సమాచారం రావాల్సి ఉంది.

# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌కు రెడీ




స్టార్ భామ కాజల్ అగర్వాల్ తాజాగా కోస్టీచిత్రంతో ప్రేక్షకుల మందుకు వచ్చారు. తమిళంలో ఘోస్టీగా వచ్చిన ఈచిత్రం థియేటర్లలో విడుదలైంది... అయితే ఇపుడు ఈచిత్రం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా బుల్లితెర ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమ వుతోంది.. ఏప్రిల్ 23న జీ తెలుగులో ప్రసారం కానుం ది.. కళ్యాణ్ దర్శకత్వం వహించారు. సీడ పిక్చర్స్ నిర్మించింది.. ఈచిత్రంలో యోగిబాబు, రెడిన్ కింగ్స్లీ, రాధిక శరత్‌కుమార్, ఊర్వశీ తదితరులు ముఖ్యపాత్రలు పోషించారు. సామ్ సిఎస్ సంగీతం అందించారు.

# అన్నీ మంచి శకునములే నుంచి గలగల ఏరులా పాట విడుదల

స్వప్న సినిమా ప్రొడక్షన్ హౌస్ కథల ఎంపికలో ఎంత జాగ్రత్త తీసుకుంటుందో సంగీతం విషయంలో కూడఅంతే జాగ్రత్త తీసుకుంటుంది . స వ్వప్న సినిమా వారి గత సినిమాలన్నీ మ్యూజికల్ హిట్ స.. ఇపుడు నందిని రెడ్డి దర్శకత వ్వంలో సంతోష్ శోభన్ కథానాయకుడిగా నటించిన చిత్రం అన్నీ మంచి శకునములే.. సినిమా కూడ థియేటర్లలోకి రాకముందే మ్యూజికల్ హిట్ అవుతోంది.. సినిమాలోని మొదటి రెండు పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈరోజు



థర్డ్ సింగిల్ గల గల ఏరులా పాటని విడుదల చేశారు. ఈ డ్రీమీ నెంబర్ ప్లజంట్‌గా ప్రారంభ మైంది.. మిక్కీ జే మేయర్ తనదైన శైలిలో శ్రోతలని మెస్మరైజ్ చేసే నెంబర్‌ను కంపోజ్ చేశారు.. విభిన్న వాయిద్యాలతో పాటనుచాలా రిచ్‌గా ఆర్కెస్ట్రేషన్ చేశారు. రెహ్మాన్ లిరిక్స్ రాశారు.. నకుల్ అభ్యంకర్, రమ్య భట్ అభ్యంకర్ గానం మరింత ఆకర్షణ తీసుకొచ్చింది.. ఇటలీలోని కొన్నిఅంద మైన లోకేషన్లలో ఈ పాట చాలా ప్లజెంట్‌గా చిత్రీకరించారు.. సంతోష్ శోభన్, మాళవిక నాయకర్ ఉత్సా హంగా కన్పించారు. వారి కెమిస్ట్రీ చూడముచ్చటగా ఉంది. అన్నీ మంచి శకునములే చిత్రంలో రాజేంద్రప్రసాద్, రావు రమేష్, నరేష్, గౌతమి, సౌకార్ జానకి, వాసుకి పలువురు ప్రముఖ నటీనటులు ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ ఈచిత్రాన్ని నిర్మించారు.. దావూద్ స్క్రీన్‌ప్లే అందించగా, లక్ష్మీభూపాల డైలాగ్ రైటర్, దివ్య వాజయ్ ఎగ్జిక్యూటివ్ నిర్మాత. మే 18న ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది..

# ఓటిటి రిలీజ్ డేట్ ఫిక్స్

నాచురల్ స్టార్ నాని హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్‌గా కత్త దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన తాజా చిత్రం దసరా... భారీఅంచనాలతో రిలీజ్‌కు వచ్చిన ఈసినిమా నాని కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది.. ఇక ఈసినిమా ఇప్పటికే పలు చోట్ల థియేట్రికల్ రన్‌ను విజయవంతంగా కొనసాగిస్తుండగా, గత కొన్ని రోజుల క్రితం అయితే ఈసినిమా ఓటిటి డెబ్యూపై



ఇంట్రెస్టింగ్ బజ్ వచ్చింది. దీంతో ఈసినిమా మేలో రావచ్చని టాక్ రాగా ఇపుడు అయితేఈ సినిమా అధికారిక డేట్ అయితే వచ్చేసింది.. ఈసినిమా స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకున్న నెట్‌ఫ్లిక్స్‌తో ఈసినిమా ఈ ఏప్రిల్ 27 నుంచి స్ట్రీమింగ్‌కు రానున్నట్టు కన్ఫర్మ్ అయ్యింది.. దీంతో ఈసినిమా ఓటిటి రిలీజ్ కోసం ఎదురుచూస్తున్న వారికి ఇది నిజంగా శుభవార్తే..ఈచిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందించారు..

# మొహాలిలో చెలరేగిన ఆర్సీబీ

## 24 పరుగుల తేడాతో పంజాబ్‌కింగ్స్ ఓటమి

**మొహాలి, ఏప్రిల్ 20:** ఐపిఎల్ 2023 సీజన్‌లో 27వ మ్యాచ్‌గా జరిగిన ఆర్సీబీ వర్సెస్ పంజాబ్‌కింగ్స్ మ్యాచ్‌లో ఆర్సీబీ 24 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొహాలి వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ అదిరిపోయే ఆటతీరు చూపించింది. పంజాబ్‌కింగ్స్‌పై బౌలింగ్; ఫీల్డింగ్‌లోకూడా మెరుపులు మెరిసిన ఆర్సీబీ 24 పరుగుల తేడాతో సులువుగా విజయం సాధించింది. మ్యాచ్‌లో గెలిచే అవకాశం ఉన్నా పంజాబ్‌కింగ్స్ బ్యాటర్లు తడబడటంతో చేజార్చుకున్నారు. జట్టులో ఇద్దరు టాప్



ఆర్డర్ బ్యాటర్లు లేనిపరుగు కోసం ప్రయత్నించి రనౌట్ అయ్యారు. పేసర్ మహ్మద్‌సిరాజ్ నాలుగు వికెట్లు తీసి ఆర్సీబీ విజయంలో క్రియాశీలకంగా నిలిచాడు. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన బెంగళూరు జట్టు 174 పరుగులుచేయగా పంజాబ్‌కింగ్స్‌టీమ్ 18.2 ఓవర్లలో 150 పరుగులకే ఆలౌట్ అయింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన ఆర్సీబీ బెంగళూరు టీమ్ నాలుగు వికెట్ల నష్టానికి 174 పరుగులుచేసింది. జట్టులో ఓపెనర్ డుప్లెసిస్ 84 పరుగులుచేసాడు. 56 బంతుల్లో ఐదు ఫోర్లు, ఐదుసిక్స్‌లు బాదాడు. తాత్కాలిక కెప్టెన్ విరాట్‌కోహ్లీ 59 పరుగులుచేసాడు. 47 బంతుల్లో ఐదు ఫోర్లు ఒకసిక్స్‌సాధించాడు. ఇద్దరూ మొదటి వికెట్‌కు 137 పరుగులుచేసినా తర్వాత వచ్చిన బ్యాటర్లు మాక్స్‌వెల్ పరుగులు బోణీచేయలేదు. దినేశ్‌కార్తీక్ ఏడు, లూమర్ ఏడు పరుగులుచేసారు. షబాజ్ అహ్మద్ ఐదుపరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. బెంగలూరు 174 పరుగులతోనే సరిపెట్టుకుంది. పంజాబ్‌కింగ్‌స బౌలర్లలో హర్‌ప్రీత్ రెండు, అర్షదీప్ ఎలిస్, చెరోవికెట్‌తీసారు.



# ఐపిఎల్‌లో కోహ్లీ అరుదైన రికార్డు

మొహాలి: ఐపిఎల్ 2023 సీజన్‌లో ఆర్సీబీ స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ అరుదైన రికార్డు నమోదుచేసాడు. పంజాబ్‌కింగ్స్‌తో మొహాలి వేదికగా గురువారంజరిగిన మ్యాచ్‌లో 47 బంతులతో కోహ్లీ ఐదుఫోర్లు ఒకసిక్స్‌సాయంతో 59 పరుగులుచేసి ఔట్ అయ్యాడు. ఈ మ్యాచ్‌కి ఆర్సీబీ కెప్టెన్‌గా కూడా వ్యవహరించిన కోహ్లీ ఓపెనర్ డుప్లెసిస్84 పరుగులతోకలిసి తొలివికెట్‌కు 137 పరుగులు భాగస్వామ్యం కూడా తెచ్చాడు. దాంతో ఫస్ట్‌బ్యాటింగ్‌చేసిన బెంగళూరు టీమ్ నాలుగు వికెట్ల నష్టానికి 174 పరుగులుచేసింది. మ్యాచ్‌లో హాఫ్‌సెంచరీ నమోదుచేసిన కోహ్లీ ఐపిఎల్‌లో 100 సార్లు 30కిపైగా స్కోరుచేసిన తొలిప్లేయర్‌గా నిలిచాడు. 2008 నుంచి ఐపిఎల్ జరుగుతుంటే ఈ 16 ఏళ్లలో ఏప్లేయర్‌కి కూడా ఈరికార్డుసాధ్యంకాలేదు. సుదీర్ఘ ఐపిఎల్ కెరీర్‌లో 229 మ్యాచ్‌లు ఆడిన విరాట్‌కోహ్లీ 129.63 స్ట్రైక్‌రేట్‌తో 6903 పరుగులుచేసాడు. ఐపిఎల్‌లో అత్యధిక పరుగులుచేసిన బ్యాటర్‌గా కూడా కోహ్లీ రికార్డు సాధించాడు. 2008నుంచి ఆర్సీబీ టీమ్‌కి విరాట్‌కోహ్లీ ఆడుతున్నాడు. ఇలా ఒకే జట్టుకి 16 ఏళ్లపాటు ఆడిన ఏకైక ప్లేయర్‌గా ఇప్పటికే కోహ్లీకొనసాగుతున్నాడు. ఆర్సీబీ తరపున ఐదు సెంచరీలు బాదిన కోహ్లీ 603 ఫోర్లు, 229 సిక్సర్లు కొట్టాడు. అలాగే బౌలింగ్‌చేసి నాలుగు వికెట్లు కూడా తీయడం కొసమె రుపు.కానీ బెంగళూరు టీమ్‌కి టైటిల్‌ని మాత్రం అందించ లేక పోయాడు.



# సిఎస్కేతో అమీతుమీకి సన్‌రైజర్స్ సిద్ధం

## నేడు చేపాక్ స్టేడియంలో 29వ ఐపిఎల్ మ్యాచ్

**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ముంబయి ఇండియన్స్ చేతిలో ఓటమి పాలయిన సన్‌రైజర్స్‌జట్టు మరో ఆసక్తికరపోరుకు సిద్ధం అయింది. శుక్రవారం చెన్నైలో చేపాక్‌మైదానం వేదికగా చెన్నై సూపర్‌కింగ్స్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. రెండు వరుసోటములతో టోర్నీని ప్రారంభించిన సన్‌రైజర్స్ తర్వాత పంజాబ్‌కింగ్స్, కెకెఆర్ జట్లను ఓడించింది. సొంతగడ్డపై ముంబయి ఇండియన్స్‌తోమ్యాచ్‌ను వైఫల్యాలతో చేజార్చుకుంది. ధోనీ సారథ్యంలోని చెన్నై సూపర్‌కింగ్స్ పటిష్టంగా కనిపిస్తోంది. ఇరుజట్లమధ్య హోరాహోరీ పోరు తప్పేలాలేదు. సన్‌రైజర్స్ జట్టులో స్టార్ ఆటగాళ్లు మొత్తం ఫామ్‌లోకి రావడంకలిసొచ్చే అంశం.పేలవ బౌలింగ్,మిడిలార్డర్ వైఫల్యం కనిపిస్తోంది. ముంబయితో మ్యాచ్‌చివరిలో ధారాళంగా పరుగులిచ్చుకోడం, బ్యాటింగ్‌చివరిలో ధీటుగా ఆడలేకపోవడం సన్‌రైజర్స్ కొంపముంచింది. జమ్ము ఎక్స్‌ప్రెస్ ఉమ్రాన్‌మాలిక్ రీ ఎంట్రీ ఇస్తున్నాఉ. యార్కర్ల కింగ్ నటరాజన్‌పై వేటు పత్పదు.చెన్నై పిచ్ స్పిన్నర్లకు అనుకూలం కావడంతో లోకల్‌భాయ్ వాషింగ్టన్‌సుందర్, మాయంక్ మార్కండేలు కొనసాగుతారు.నటరాజన్‌కు కూడాఇది హోంగ్రౌండ్ అయినా పేలవమైన ఫాముండటం సమస్యగా మారింది నట్టూను కొనసాగిస్తే ఉమ్రాన్ బెంచ్‌కే పరిమితం అవుతాడు. బౌలింగ్‌లో భువీ ఒక్కడే రాణిస్తున్నాడు. మార్కోజాన్సెన్ వికెట్లు తీసినా పరుగులు ఇచ్చేస్తున్నాడు. మయాంక్ మార్కొండే గత మ్యాచ్‌లో ఒక్కవికెట్‌కూడా తీయలేదు. మయాంక్ అగర్వాల్ కూడా ఫామ్‌లోకి రావడంతో బ్యాటింగ్‌లో మార్పులు ఉండకపోవచ్చు. టాప్ ఐదు బ్యాటర్లలో ఏ ముగ్గురురాణించినా సన్‌రౌజర్స్‌కు తిరుగు ఉండదు. మయాంక్ అగర్వాల్, హ్యారీబ్రూక్, రాహుల్‌త్రిపాటి, ఎయిడెన్‌మార్‌క్రమ్, అభిషేక్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్, మార్కోజాన్సెన్, వాషింగ్టన్‌సుందర్, మయాంక్ మార్కంటే భువనేశ్వర్‌కుమార్ ఉమ్రాన్‌మాలిక్, టి టనరాజన్‌లుంటారు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా అబ్దుల్ సమద్ కొనసాగుతాడు.

# బ్యాటింగ్ వైఫల్యమే ఓటమిని శాసించింది

## పంజాబ్‌కింగ్స్ కెప్టెన్ శామ్‌కరన్



**మొహాలి:** బ్యాటింగ్‌లో వైఫల్యంతోపాటు వర్షం వస్తున్నదన్న ఆలోచనతో మ్యాచ్‌లో తమ పతనం శాసించిందని పంజాబ్‌కింగ్స్ కెప్టెన్ సామ్ కరన్ అన్నాడు. ఐపిఎల్ 2023సీజన్‌లో ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో పేలవమైన బ్యాటింగ్‌తోపంజాబ్‌కింగ్స్ 24 పరుగులతేడాతో ఓటమిపాలయింది.మ్యాచ్ తర్వాత ఓటమి గల కారణాలను సామ్‌కరణ్ వెల్లడించాడు. కోహ్లీ, ఫాఫ్‌డుప్లెసిస్‌లు అద్భుత బ్యాటింగ్‌చేసారని కొనియాడాడు.మేం అద్భుతంగానే బౌలింగ్‌చేసాం. కానీ కోహ్లీ డుప్లెసిస్‌లు అసాధారణ బ్యాటింగ్‌చేసారు. అయితే మేం వారిని తక్కువ స్కోర్‌కే పరిమితంచేసాం. కానీ పేలవ బ్యాటింగ్‌తో ఓటమి పాలయ్యాం. ఆర్సీబీ బౌలర్లు మంచి బౌలింగ్‌చేసారు. దాంతో మేం వెంటవెంటనే వికెట్లు కోల్పోయామని రెండురనౌట్లు కూడా మా విజయావకాశాలను దెబ్బతీసాయని శామ్‌కరన్ చెప్పాడు. దీనికితోడు వర్షం వస్తుందన్న భయం కూడా ఓటమిని శాసించిందని వికెట్ బాగున్నప్పటికీ ప్రనాళికలకు తగ్గట్లు బ్యాటింగ్‌చేయలేకపోయామన్నాడు. మా బ్యాటింగ్‌తీరును విశ్లేషించుకోవాలని అన్నాడు. శనివారం ముంబైతో జరిగే మ్యాచ్‌తో మా సత్తాచూపిస్తామని, అక్కడ ఆడేందుకు ఉత్సాహంగా ఉన్నామని, ముంబయి వికెట్ మా బౌలింగ్‌కు సరిపోతుందని శామ్‌కరన్ చెప్పాడు.

# రెండో ఆపిల్ స్టోర్‌ను ప్రారంభించిన టిమ్ కుక్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 20:** ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఆపిల్ భారత్‌లో రెండు అధీకృత విక్రయశాలను గురు వారం ప్రారంభించింది. సిఇఒ టిమ్ కుక్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డేడ్రే బ్రియాన్‌తో కలిసి విని యోగదార్లకు స్వాగతం తెలిపారు. కుక్‌తో సెల్ఫీలు దిగేందుకు, ఆటోగ్రాఫ్‌లు తీసుకునేందుకు కస్టమర్లు పోటీ పడ్డారు. ముంబైలోని జియో వరల్డ్ డ్రైవ్ మాల్‌లో ఆపిల్ బికెసి పేరిట తొలి స్టోర్‌ను ఏప్రిల్ 18న ప్రారంభించిన విషయం విది తమే. ఢిల్లీ స్టోర్‌ను ఆపిల్ సాకేత్‌గా వ్యవహరిస్తున్నారు. దీన్ని సెలెక్ట్ సిటీ వాక్ మాల్‌లో ఏర్పాటు చేశారు. ఆపిల్ బికెసి తో పోలిస్తే ఢిల్లీలోని స్టోర్ విస్తీర్ణంలో సగం మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. ఆపిల్ సాకేత్‌లో 70 మంది నిపుణులైన ఆపిల్ ప్రతినిధులు కస్టమర్లకు సేవలు అందించనున్నారు. వీరు 18 రాష్ట్రాలకు చెందినవారు. అందరూ కలిసి మొత్తం 15 భాషల్లో మాట్లాడ గలరు. స్టోర్ల ప్రారంభం నిమిత్తం ఏప్రిల్ 17నే భారత్ చేరుకున్న టిమ్ కుక్ మంగళవారం ఆపిల్ బికెసిని ప్రారంభించారు. బుధవారం ప్రధాని నరేంద్ర మోడీని కలిశారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ విపణి అయిన భారత్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టడానికి కట్టుబడి ఉన్నట్లు కుక్ తెలిపారు. దేశంలోని తమ కాంట్రాక్టు తయారీదార్ల వద్ద ఉద్యోగుల సంఖ్యను పెంచి 2 లక్షలకు చేర్చాలని ఆపిల్ నిర్ణయించినట్లు సమాచారం. తమ విడిభాగాల తయారీ సంస్థలను భారత్‌లో విస్తరించేందుకు ప్రభుత్వ మద్దతును టిమ్ కుక్ కోరినట్లు తెలిసింది. గత 15యేళ్లలో తమ వ్యాపారానికి చైనా ఎంత సహాయపడిందో, అదే తరహాలో భారత్ మార్కెట్ తమకు కలిసి వస్తుందని ఆపిల్ భావిస్తోంది.

# పవార్‌తో అదానీ భేటీ



**ముంబై, ఏప్రిల్ 20:** వ్యాపారి గౌతమ్ అదానీ ఎన్సీపీ చీఫ్ శరత్ పవార్‌ను కలిశారు. వీరిద్దరూ ముంబైలోని పవార్‌కు చెందిన సిల్వర్ ఓక్ రెసిడెన్సీలో కలిశారు. అయితే ఈక్రమంలో వారిద్దరి మధ్య దాదాపు చర్చలు రెండు గంటల పాటు కొనసాగాయి. అసలు ఇందులో ఏం చర్చించారనే దానిపై దేశవ్యాప్తంగా సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పవార్ అదానీ గ్రూప్‌కు అనుకూలంగీ కీలక వ్యాఖ్యలు చేశారు. అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చేసిన ఆరోపణలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ విచారణకు తాను వ్యతిరేకం కాదని అంటూనే సుప్రీంకోర్టుతో కమిటీ ఉంటే మంచిదంటూ వ్యాఖ్యా నించారు. ఈ క్రమంలో వీరిద్దరూ కలవడం అటు రాజకీయంగానూ, ఇటు వ్యాపార వర్గాల్లోనూ ఆసక్తి కొనసాగుతోంది. ఇద్దరి మధ్య సమావేశం ఎందుకు జరిగిందో ఇంకా తెలియరాలేదు. గతంలో ప్రతిపక్షాలు టాటా– బిర్లాలను టార్గెట్ చేసేవని, ప్రస్తుతం అంబానీ– అదానీలపై ప్రస్తుతం వ్యాఖ్యలు చేస్తున్నారంటూ కామెంట్ చేశారు. అయితే దేశాభివృద్ధిలో టాటా, బిర్లాలు ఎంతగా తోడ్పడ్డారనే విషయం ప్రస్తుతం ప్రజలందరికీ తెలుసునని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వాన్ని టార్గెట్ చేసేందుకు అదానీ– అంబానీ గ్రూప్ షేర్లను వాడుతున్నారని తెలిపారు. అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్ పెట్రో కెమికల్స్, ఇతర రంగాల్లో గణనీయమైన కృషి చేయగా, అదానీ గ్రూప్ పవర్, ఇతర రంగాల్లో చాలా కృషి చేసిందన్నారు. అయితే వీరు చట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తే సరైన సాక్ష్యాలతో రుజువు ప్రజాస్వామ్యంలో అవకాశం ఉండగా, ఎలాంటి ఆధారాలు చూపకుండా నిందించడం సరికాదన్నారు. అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని టార్గెట్ చేసేందుకే అదానీకి వ్యతిరేకంగా హిండెన్‌బర్గ్ ఇచ్చిన రిపోర్టును కాంగ్రెస్ పట్టుకుందన్నారు.

Azadi Ka Amrit Mahotsav
G20 భారత్ 2023 INDIA

క్వార్టర్లీ రిటర్న్ మంత్లీ పేమెంట్ (QRMP)

2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.5 కోట్లు వరకు మొత్తం వార్షిక టర్నోవర్ కలిగి వున్న
చిన్న పన్ను చెల్లింపుదారులకు సులభతర వ్యాపార దిశలో ముందడుగు

QRMP పథకాన్ని వినియోగించుకోదలచిన అర్హులైన పన్ను చెల్లింపుదారులు GST పోర్టల్ (www.gst.gov.in) పై దిగువ అడుగుల చర్యలను అనుసరించవచ్చును

ట్యాక్స్ చెల్లింపుదారులు ఇంటర్‌ఫేస్‌కు లాగ్ ఇన్ అవ్వండి → త్రైమాసిక రిటర్న్ ఆప్షన్‌కు సర్వీసెస్ > రిటర్న్ > ఆప్ట్-ఇన్ కు వెళ్లండి

(QRMP) పథకాన్ని ఇప్పటికే వినియోగించుకొంటున్న పన్ను చెల్లింపుదారులు ఈ పథకం కొరకు మళ్లీ అప్లయి చేయవలసిన అవసరం లేదు



ప్రయోజనాలు

- ☑ 3 నెలల్లో ఒకసారి మాత్రమే GSTR-1 మరియు GSTR-3B ఫారంలో GST స్టేట్‌మెంట్/రిటర్న్‌లు ఫైల్ చేయవచ్చును
- ☑ క్వార్టర్ యొక్క మొదటి రెండు నెలల్లో ఫిక్స్‌డ్ సమ్ మెథడ్ ఉపయోగిస్తూ (ముందు నింపిన చలాన్) లేదా సెల్ఫ్ అసెస్‌మెంట్ పద్ధతిన (ITC అడ్జస్ట్ చేసుకున్న తర్వాత వాస్తవ పన్ను బకాయి) సౌకర్యవంతగా నెలవారీ పన్ను చెల్లించవచ్చును
- ☑ ఈ పథకాన్ని అత్యంత సులభతరంగా ఆప్ట్‌ఇన్ మరియు ఆప్ట్ అవుట్
- ☑ ఫ్లెక్సిబుల్ ఇన్‌వాయిస్ ఫిల్లింగ్ ఫెసిలిటీ (IFF) యొక్క సౌకర్యం పొందవచ్చును
- ☑ ప్రతీ క్వార్టర్‌కు ఒకసారి ట్యాక్స్ మరియు ITC యొక్క సెల్ఫ్ అసెస్‌మెంట్‌కు అవకాశం

QRMP పథకం గురించి మరిన్ని వివరాలకు దయచేసి స్కాన్ చేయండి

ఇంకా మరిన్ని వివరాలకు 10.11.2020 తేదీ నాటి ప్రకటన నెం.81 నుండి 85/2020, సెంట్రల్ ట్యాక్స్ మరియు సర్క్యులర్ నెం.143/13/2020 GST అన్ని దయచేసి రిఫర్ చేయండి

2023-24 ఆర్థిక సంవత్సరం యొక్క Q1 నుండి QRMP పథకం ఆప్ట్ చేసుకోవడానికి చివరి తేది 30వ ఏప్రిల్, 2023
అర్హులైన నమోదిత వ్యక్తి ముందుగా వచ్చే క్వార్టర్ యొక్క రెండవ నెల యొక్క మొదటి తేదీ నుండి ఏ క్వార్టర్‌కైనా క్వార్టర్ యొక్క మొదటి నెల యొక్క చివరి తేదీకి ఆప్ట్-ఇన్ చేసుకొనే అవకాశం ఉంది

GST రిటర్న్ ఫైలింగ్ : ఇప్పుడు వేగం, సులభం మరియు సరళవంతంగా తేలిక

cbc 15502/13/0001/2324

Central Board of Indirect Taxes and Customs
@cbic_india @cbicindia @cbicindia @CBIC INDIA @cbic www.cbic.gov.in

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14